వెబ్, డిజిటల్ & ప్రింటింగ్ న్యూస్ పేపర్

THE MOST Sensational TELUGU DAILY IN TELUGU STATES

www.kakatiyadaily@gmail.com



ఎడిటర్ ఇన్ చీఫ్ బెనర్జీనాథ్ చౌదరి

POSTAL REGD.NO.AP/VJ/GTR/58/2005 RNI.REGD.No.APTEL/2003/14530

"ప్రజాపక్షం- ప్రత్యక్షర సాక్ష్యం" Estd: 2003

# కాకతీయ ®

దినపత్రిక

16-04-2026 గురువారం గుంటూరు రూ - 1-00 పేజీలు : 8 సంపుటి - 22 సంచిక - 362

Epaper: kakatiyadaily.com | facebook: Kakatiya Daily | twitter.com: kakatiya | instragram.com : Kakatiya Daily

Editor In Chief Benarji Naddh 7729995277, 9989320577

Published From : GUNTUR, KHAMMAM, ANANTAPUR & KAKINADA

కాకతీయ ఈపేపర్ కొరకు kakatiyadaily.com లాగ్ అవ్వండి. 7729995277 వాట్సాప్ కు జాయిన్ అవ్వండి.

Legal affairs All Legal Affairs About kakatiya Should be filed in Guntur Courts only

## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక



- తెలంగాణలో పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రానున్న మూడు రోజుల్లో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం
- వడగాలులు వీచే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ

ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో కూడా ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉందని

02


## ఏపీలో 38 లోక్‌సభ, 263 అసెంబ్లీ స్థానాలు.. డీలిమిటేషన్‌తో మారనున్న సమీకరణాలు

- నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లపై కేంద్రం దృష్టి
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులు
- ఏపీలో 175 నుంచి 263కు పెరగనున్న అసెంబ్లీ స్థానాలు
- 25 నుంచి 38కి చేరనున్న లోక్‌సభ సీట్లు
- 2029 ఎన్నికల నాటికి కొత్త విధానం అమలు లక్ష్యం

దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్ బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లులు ఆమోదం

02




## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్

- రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్
- జాతీయ ప్రధాన కార్యదర్శిగా రామ్మోహన్
- సామాజిక కోణంలో కొత్త కమిటీలు
- 2029 ఎన్నికలే లక్ష్యం..
- పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించిన టీడీపీ

తెలుగుదేశం పార్టీలో నూతన నాయకత్వానికి, కొత్త సమీకరణాలకు అధిష్ఠానం శ్రీకారం చుట్టింది. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించింది. ఈ పునర్వ్యవస్థీకరణలో అత్యంత ముఖ్యమైన నిర్ణయంగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను నియమించారు. ఈ మేరకు టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీనియర్ల అనుభవానికి, యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం ఇస్తూ, సామాజిక కోణంలో కమిటీలను కూర్పు చేసినట్లు ఆయన తెలిపారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సమీకరణాలను బేరీజు వేసుకుని ఈ కసరత్తు చేశారని పల్లా పేర్కొన్నారు. 29 మందితో పొలిట్‌బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీకి విధేయులుగా ఉంటూ, కష్టపడి పనిచేసిన వారికి ఈ నియామకాల్లో పెద్దపీట వేశామని స్పష్టం

02

## విద్యాశాఖ మంత్రిగా... నారా లోకేశ్ కృషికి దక్కిన ఇంటర్ 'ఫలితం'

- ప్రభుత్వ కళాశాలల్లో పెరిగిన ఉత్తీర్ణత
- 12 ఏళ్ల తరువాత మొదటి సంవత్సరం 77 శాతం ఉత్తీర్ణతతో సరికొత్త రికార్డు
- ప్రభుత్వ కాలేజీల్లో ఫస్టియర్ గతేడాది కంటే 8 శాతం పెరిగి 66 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్నభోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ
- కళాశాలల్లో సౌకర్యాల కల్పన
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రణాళిక, పర్యవేక్షణతో ఉత్తమ ఫలితాలు

02



## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎంపీ సానా సతీష్ బాబు నియామకం

అమరావతి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు గారు పార్టీ అధినేత నారా

02





## అమరావతి పేరును ఆంగ్లంలో రాసేటప్పుడు ఉన్న గందరగోళానికి తెరదించిన ప్రభుత్వం

- అమరావతి స్పెల్లింగ్ విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం
- Amaravathiకి బదులుగా Amaravati అని రాయాలని స్పష్టీకరణ
- ఈ కొత్త మార్పును తక్షణమే అమల్లోకి తీసుకురావాలని ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పేరును ఆంగ్లంలో రాసేటప్పుడు ఇప్పటివరకు ఉన్న గందరగోళానికి ప్రభుత్వం తెరదించింది. స్పెల్లింగ్ విషయంలో స్పష్టతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వు జారీ చేసింది. ప్రభుత్వ పరిపాలనలో రాజధాని పేరును ఏకరూపంగా వాడేలా అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అమరావతి ఇక నుంచి Amaravathi (Thi) కి బదులుగా Amaravati (Ti) అని మాత్రమే రాయాలని ప్రభుత్వం

02

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి... 12 మంది పరిస్థితి విషమం

- సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు
- డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన
- ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి
- 20 మందికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం

02



## చంద్రగిరిలో నారా రామ్మూర్తినాయుడు స్పోర్ట్స్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

- చంద్రగిరిలో క్రీడా సంబరం
- సీఎం చదివిన బడిలో క్రీడా వికాస కేంద్రం
- రూ.3.17 కోట్లతో క్రీడా కేంద్రం
- మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ప్రారంభం
- పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్‌తో కలిసి బ్యాడ్మింటన్ ఆడిన లోకేశ్

తిరుపతి జిల్లా చంద్రగిరిలో క్రీడా సంబరం నెలకొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, దివంగత నారా రామ్మూర్తినాయుడు స్మారకార్థం నిర్మించిన క్రీడా

02





## మళ్లీ తోక జాడిస్తున్న పాక్... భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

- భారత్‌లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు పాక్ భారీ కుట్ర
- సరిహద్దుల్లో 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల పునరుద్ధరణ
- భారత్‌లో ఎన్నికలు, మధ్యప్రాచ్య సంక్షోభమే పాక్‌కు అదును
- కొత్త వ్యూహంతో ఒకేసారి పలుచోట్ల నుంచి చొరబాట్లకు ప్లాన్

జమ్మూ కశ్మీర్‌లో మరోసారి అలజడి సృష్టించేందుకు పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపింది. సుమారు 800 మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం ప్రణాళికలు రచిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు బుధవారం హెచ్చరించాయి. దీని కోసం నియంత్రణ రేఖ (ఎల్ఓసీ), అంతర్జాతీయ

02

## నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్

# సీఎం చంద్రబాబు ఆదేశాలు



- ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచన
- జూన్ చివరి నాటికి వెలిగొండ మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు
- రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలాలు.. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు చర్యలు

రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, హోటళ్లు, షాపింగ్ ఏరియాలతో పాటు పోలవరం-పాపికొండలు-భద్రాచలం మార్గంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు

02




## చర్మ క్యాన్సర్ ముప్పును ముందే పసిగట్టనున్న ఏఐ... స్వీడన్ పరిశోధనలో వెల్లడి

- ఏఐతో చర్మ క్యాన్సర్ స్క్రీనింగ్.. మరింత కచ్చితంగా, సమర్థంగా!
- స్వీడన్‌లో 60 లక్షల మంది ఆరోగ్య డేటాను విశ్లేషించిన పరిశోధకులు
- సాధారణ పద్ధతుల కన్నా ఏఐ మోడల్ మెరుగైన ఫలితాలు ఇచ్చిందని వెల్లడి

## మత్స్యకారుల హక్కుల్ని చంద్రబాబు తాత కూడా తీసుకోలేరు: జగన్

- కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్
- కూటమి పాలనలో మత్స్యకారుల పొట్ట కొడుతున్నారని విమర్శ
- జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- తమ హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టులు, హార్బర్లు నిర్మించామని వెల్లడి



## నాపై నమ్మకంతో మరోసారి పదవి అప్పగించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: పల్లా శ్రీనివాసరావు

- టీడీపీ ఏపీ అధ్యక్షుడిగా రెండోసారి పల్లా శ్రీనివాసరావు నియామకం
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన పల్లా
- జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్ నియామకాన్ని స్వాగతించిన వైనం
- సామాన్య కార్యకర్తలకూ పెద్దపీట వేసే పార్టీ టీడీపీ అని వ్యాఖ్య
- కొత్తగా నియమితులైన జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు



కాకతీయ ప్రాంతీయమ్

## దాంగల్లా ఎత్తుకెళ్లడం దేనికి?: పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి అరెస్టుపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ నేతల కళ్లలో ఆనందం కోసం పోలీసు వ్యవస్థను ఇంతలా దిగజార్చడం శోచనీయమని మండిపడ్డారు. పూడి శ్రీహరి ఏమైనా నేరాలు చేశారా? అని ప్రశ్నించిన నాని, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలనుకుంటే బహిరంగంగా అరెస్ట్ చేయాలి కానీ, దొంగతనంగా ఎత్తుకెళ్లడం ఏంటని నిలదీశారు. విలేకరి స్థాయి నుంచి ఎదిగిన వ్యక్తిని ఉగ్రవాదిలా చిత్రీకరిస్తూ కంప్యూటర్లు, ఫోన్లు సీజ్ చేయడం దారుణమన్నారు. జగన్ చుట్టూ ఉన్నవారిని భయపెట్టాలనే కుట్రతోనే 20 నెలలుగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో, జగన్ వెంట జెండా మోసేవారిని ఆపలేరని స్పష్టం చేశారు. "శ్రీహరిని 15 రోజులు జైల్లో పెట్టగలరు, అంతకంటే ఏం చేయగలరు? జైలు నుంచి వచ్చాక ఆయన మళ్ళీ జగన్ కోసమే పనిచేస్తారు" అని అన్నారు. లోకేశ్ మాటలు విని పోలీసు వ్యవస్థను పతనావస్థకు తీసుకెళుతున్నారని, దీని పర్యవసానాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరించారు. రాజకీయ కక్షల కోసం పోలీసులను వాడుకున్న ఏ ప్రభుత్వం కూడా బతికి బట్టకట్టలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని, ప్రజలు ఇప్పటికే చంద్రబాబుకు మంగళహారతి పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడవద్దని చంద్రబాబు, లోకేశ్ లకు హితవు పలికారు. పోలీసులు కూడా అతిగా వ్యవహరించి భవిష్యత్తులో ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని సూచించారు.

## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక

మొదటిపేజి తరువాయి

వాతావరణ శాఖ పేర్కొంది. ఈరోజు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## ఏపీలో 38 లోక్‌సభ, 263 అసెంబ్లీ స్థానాలు.. డీలిమిటేషన్‌తో మారనున్న సమీకరణాలు

మొదటిపేజి తరువాయి

పొందితే 2029 సాధారణ ఎన్నికల నాటికి ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం సమూలంగా మారనుంది. ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం, ఏపీలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 175 నుంచి 263కు, లోక్‌సభ స్థానాల సంఖ్య 25 నుంచి 38కి పెరిగే అవకాశం ఉంది. 2023లో ఆమోదం పొందిన 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ చట్టం)ను 2029 ఎన్నికల నాటికి అమలు చేయడమే లక్ష్యంగా కేంద్రం ఈ సంస్కరణలను చేపట్టింది. ఈ బిల్లులు పార్లమెంటులో ఆమోదం పొందిన వెంటనే, నియోజకవర్గాల సరిహద్దులను నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, ఏపీలో 33 శాతం మహిళా రిజర్వేషన్ల ప్రకారం పెరిగిన అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 87, లోక్‌సభ స్థానాల్లో 13 మహిళలకు కేటాయించబడతాయి. సీట్ల పెంపునకు అనుగుణంగా జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాల సంఖ్య కూడా పెరగనుంది.

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్

మొదటిపేజి తరువాయి

చేశారు. గతానికి భిన్నంగా, క్షేత్రస్థాయి కార్యకర్తలకు సైతం అత్యున్నత పదవులు కట్టబెడుతూ చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌చార్జి గుత్తికొండ ధనుంజయ్‌కు నేరుగా పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించడమే ఇందుకు నిదర్శనమని వివరించారు. ఈ కమిటీల కూర్పులో సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. 185 మంది సభ్యులున్న రాష్ట్ర కమిటీలో 122 మంది బడుగు, బలహీన వర్గాల వారేనని పల్లా తెలిపారు. ఇందులో బీసీలకు 77 (40%), ఎస్సీలకు 25 (25%), ఎస్టీలకు 7 (3.8%), మైనార్టీలకు 13 (7%) చొప్పున స్థానాలు కల్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్ర కమిటీలో 50 మంది మహిళలకు అవకాశం ఇవ్వగా... పొలిట్‌బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ వారికి సముచిత స్థానం కల్పించారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, నియోజకవర్గాల పునర్విభజన, 33 శాతం మహిళా రిజర్వేషన్లు వంటి భవిష్యత్ పరిణామాలను అంచనా వేస్తూ ఈ కమిటీలను రూపొందించారని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నియామకాల ద్వారా నామినేటెడ్ పదవులు ఆశించి భంగపడిన వారికి న్యాయం చేశామని, పార్టీ బలోపేతానికి ఈ మార్పులు దోహదపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎంపీ సానా సతీష్ బాబు నియామకం

మొదటిపేజి తరువాయి

చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించగా, మొత్తం 18 మంది సభ్యులతో కూడిన జాతీయ ఉపాధ్యక్షుల బృందంలో సానా సతీష్ బాబుకు స్థానం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్యాడర్ నుంచి లీడర్‌గా ఎదగడానికి అవకాశం తెలుగుదేశం పార్టీలోనే ఉంది. కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ తప్పకుండా గుర్తింపు ఇస్తుంది" అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు మరియు పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

## అమరావతి పేరును ఆంగ్లంలో రాసేటప్పుడు ఉన్న గందరగోళానికి తెరదించిన ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

స్పష్టం చేసింది. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ఉత్తర్వులు (జీవోలు), ఫైళ్లు, నోట్ షీట్లలో రాజధాని పేరును కచ్చితంగా 'అమరావతి'గానే పేర్కొనాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, శాఖాధిపతులు, సచివాలయ విభాగాలు ఈ కొత్త మార్పును తక్షణమే అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం సూచించింది.

## ధోనీ కూతురు తాజా ఫోటోలు చూశారా?

టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన మైదానంలో ఉంటే చాలు స్టేడియం దద్దరిల్లిపోతుంది. అయితే తాజాగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో ధోనీ కంటే ఎక్కువగా ఆయన ముద్దుల కూతురు జీవా ధోనీ అందరి దృష్టిని ఆకర్షించింది. తన తల్లి సాక్షితో కలిసి గ్యాలరీలో సందడి చేసిన జీవా ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ క్యూట్ ఫోటోలు, విశేషాలు మీకోసం..

**చెపాక్ స్టేడియంలో జీవా సందడి:** నిన్న చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య హోరాహోరీ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ చూడటానికి ధోనీ భార్య సాక్షి, కూతురు జీవా వచ్చారు. పదేళ్ల వయసులో చాలా క్యూట్‌గా కనిపిస్తున్న జీవా, మ్యాచ్ జరుగుతున్నంత సేపు ఎంతో ఉత్సాహంగా తన తండ్రి టీమ్‌ను ఎంకరేజ్ చేస్తూ కనిపించింది. స్టాండ్స్‌లో కూర్చున్న జీవాను చూసిన నెటిజన్లు "జీవా పాప అప్పుడే ఇంత పెద్దది అయిపోయిందా!" అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

**నాన్న కోసం స్పెషల్ ప్రేయర్స్:** ఎంఎస్ ధోనీ ప్రస్తుతం మోకాలి గాయంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఈ కారణంగానే ఆయన గత కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉంటున్నారు. అయితే తన తండ్రి త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, మ్యాచ్‌కు ముందు జీవా తన తల్లితో కలిసి షిరిడీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించింది. ఇక అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తండ్రి పట్ల జీవాకు ఉన్న ప్రేమను చూసి ధోనీ అభిమానులు ఫిదా అయిపోతున్నారు.

**గ్యాలరీలో స్పెషల్ అట్రాక్షన్:** నిన్నటి మ్యాచ్‌లో కేవలం జీవా మాత్రమే కాదు, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ భార్య చారులత, సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ భార్య ఉత్కర్ష కూడా సందడి చేశారు. వీరందరూ కలిసి దిగిన ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్ ప్రారంభం నుంచి అంటే 2015లో పుట్టినప్పటి నుంచి జీవా గ్రౌండ్‌లో సందడి చేస్తూనే ఉంది. పసిపాపగా తండ్రితో కలిసి మైదానంలో ఆడుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఫ్యాన్స్ ఎమోషనల్ అవుతున్నారు.

**ధోనీ రీ-ఎంట్రీ ఎప్పుడు?:** ధోనీ ఫ్యాన్స్‌కు ఒక గుడ్ న్యూస్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నారని సమాచారం. ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే తదుపరి మ్యాచ్ నాటికి ధోనీ పూర్తి ఫిట్‌నెస్ సాధించి మైదానంలోకి దిగే అవకాశం ఉంది. ఆ రోజు మళ్ళీ జీవా తన తండ్రిని గ్రౌండ్‌లో కలిసి సందడి చేయాలని, ధోనీ హెలికాప్టర్ షాట్లతో హోరెత్తించాలని అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. నిన్న కేకేఆర్‌పై సీఎస్‌కే గెలవడంతో ధోనీ ఫ్యామిలీలో ఆనందం వెల్లివిరిసింది.

# విద్యాశాఖ మంత్రిగా... నారా లోకేశ్ కృషికి దక్కిన ఇంటర్ 'ఫలితం'

మొదటిపేజి తరువాయి

విద్యాశాఖ సాధించిన విజయాల కంటే వివాదాలే ఎక్కువ అని పేరుపడింది. విద్యాశాఖ ఎవరు తీసుకున్నా సవాల్ స్వీకరించినట్టే. కష్టం అంటే ఇష్టంగా భావించి, కష్టాలను నేర్పు-ఓర్పుతో అధిగమించే చాలెంజ్ కింగ్ నారా లోకేశ్ విద్యాశాఖను చేపట్టి అతిపెద్ద సవాల్‌ను స్వీకరించారు. విద్యావ్యవస్థలో వేళ్లూనుకున్న సమస్యలను పరిష్కరించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రణాళికాబద్ధంగా విద్యావ్యవస్థను గాడిలో పెట్టారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇంటర్ ఫలితాల రూపంలో కనిపించే సరికి విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ మోములో విజయదరహాసం మెరిసింది.

**మంత్రి కృషితో 12 ఏళ్ల తరువాత**

ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలు 12 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి. విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ చేపట్టిన సంస్కరణలు, అమలుచేసిన ప్రణాళికల వల్లే మెరుగైన ఫలితాలు వచ్చాయని విద్యావేత్తలు విశ్లేషిస్తున్నారు.

**ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు**

మొదటి సంవత్సరం 77% ఉత్తీర్ణత. ఇది గత 12 ఏళ్లలో అత్యధికం. రెండవ సంవత్సరం 81% ఉత్తీర్ణత. ఇది గత 12 ఏళ్లలో రెండవ అత్యుత్తమ ఫలితం.

**ప్రభుత్వ నిర్వహణలోని విద్యాసంస్థల్లో..**

మొదటి సంవత్సరం 66% ఉత్తీర్ణతతో గత 12 ఏళ్లలోనే రికార్డు సృష్టించాయి. రెండవ సంవత్సరం 76% ఉత్తీర్ణతతో గత 12 ఏళ్లలో రెండవ ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయి.

**సంక్షేమం-సంస్కరణలు**

ఇప్పటివరకూ హైస్కూలు విద్యార్థులకే అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను ఇంటర్ విద్యార్థులకూ అమలు చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, పోటీ పరీక్షల మెటీరియల్, సైన్స్ ప్రాక్టికల్ రికార్డులు/మాన్యువల్స్‌ను పంపిణీ చేశారు. ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ పోస్టులను అర్హులైన జూనియర్ లెక్చరర్లకు పదోన్నతులతో భర్తీ చేశారు. బోధనా సబ్జెక్టుల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీతో భర్తీ చేసి, బోధనకు అంతరాయం లేకుండా చూశారు.

**ప్రణాళిక- పర్యవేక్షణ**

జూనియర్ కాలేజీ విద్యార్థులకు పకడ్బందీగా యూనిట్ టెస్టులు, క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, ప్రీ-ఫైనల్ పరీక్షలను కేంద్రీకృత పద్ధతిలో నిర్వహించారు. పరీక్షా ఫలితాలను డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థుల మార్కుల ఆధారంగా టీచర్ల పనితీరును ప్రతి నెలా సమీక్షించారు.

**'సంకల్పం-2026' (50 రోజుల విజయ ప్రణాళిక)**

విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారిని ాా, దీ, జ కేటగిరీలుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టుల్లో ఇంకా మెరుగు కావాలో గుర్తించి ఆ దిశగా శిక్షణ అందించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను రూపొందించి పంపిణీ చేశారు.

**తీసుకున్న చర్యలు**

- కేర్ టేకర్ వ్యవస్థ ద్వారా ప్రతి జూనియర్ లెక్చరర్ కనీసం 10 మంది విద్యార్థులను దత్తత తీసుకుని, వారి హాజరు, ఫలితాల బాధ్యతను స్వీకరించారు.
- విద్యార్థుల సంక్షేమం చూస్తూనే ఇందులో తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంపొందించారు.
- జూనియర్ కాలేజీల్లో ఏడాదికి రెండుసార్లు మెగా పేరెంట్ టీచర్ మీటింగులు నిర్వహించి పిల్లల ప్రగతిని వివరించే ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు.
- డిజిటల్ కనెక్టివిటీతో సత్ఫలితాలు సాధించారు. సిలబస్ పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేయడానికి క్లాస్ వారీగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కొత్త ప్రశ్నపత్రం విధానం ప్రవేశపెట్టడం వల్ల, వారు అన్ని సబ్జెక్టులలో అత్యధిక స్కోరు సాధించడానికి మంచి అవకాశం ఏర్పడింది.

విద్యాశాఖా మంత్రిగా నారా లోకేశ్ పట్టుదల, కృషితో ఇంటర్ మీడియట్‌లో మెరుగైన ఫలితాలు వచ్చాయి. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా అధికారులు, నిపుణుల సూచనలు-సలహాలతో రూపొందించిన ప్రణాళిక పకడ్బందీగా అమలు చేసిన మంత్రి నారా లోకేశ్ నిరంతరం పర్యవేక్షించారు. లక్ష్యానికి చేరుకున్నారు. ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించారు.

# పెర్ఫార్మెన్స్ కి పట్టం


### టిడిపి జాతీయ అధికార ప్రతినిధిగా కలిశెట్టి



విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడిని జాతీయ అధికార ప్రతినిధిగా తెలుగుదేశం పార్టీ నియమించింది. పార్టీలో ఎంతో కీలకమైన ఈ స్థానానికి ఆయనను ఎంపిక చేసింది. విధేయత, వినమ్రత అంతకు మించి ఎంపీగా పెర్ఫార్మెన్స్ ని గుర్తించింది. పార్టీ పరంగా అందలాన్ని అందించింది. ఇప్పుడు అటు ఎంపీగా, ఇటు పార్టీ పరంగా కలిశెట్టి మరింత చొరవగా పనిచేయాల్సిన బాధ్యతను అధినేత అప్పగించినట్లు అయ్యింది. ఇప్పుడిదే ఉత్తరాంధ్రాలో చర్చనీయాంశం అయ్యింది. మొన్నమొన్నటి వరకూ ఒక నియోజకవర్గానికి, ఇంకా చెప్పాల్సి వస్తే ఒక మండలానికి నాయకుడుగా పరిచయం. అటువంటిది అకస్మాత్తుగా ఎంపీ టిక్కెట్ దక్కింది. అశోక్ గజపతి ఆశీస్సులతో విజయమూ సొంతం అయ్యింది. ఎంపీగా ప్రమాణం చేసిన నాటి నుంచి ఓ కార్యకర్తలా పనిచేస్తున్న తీరు అందరినీ ఆకర్షించింది. నిత్యం కదలికలో ఉండడమే కాదు, పార్టీ కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధపడడం పార్టీ పెద్దలను ఆకట్టుకుంది. ఎక్కడా ఎటువంటి విభేదాలకు, గ్రూపులకి తావివ్వకుండా పార్టీ కోసమే పనిచేస్తున్న తీరు కూడా ముచ్చటగొలిపింది. ఈ పని తీరుని అంతంటినీ మదించిన తరువాతనే కలిశెట్టిని పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా ప్రకటించేందుకు సావకాశం కలిగింది.

నిజానికి, కలిశెట్టి అకస్మాత్తుగా ఊడిపడలేదు. అదృష్టవశాత్తూ అందలం ఎక్కలేదు. కింద స్థాయి నుంచి ఎదిగిన వారు. బతుకు తెరువు కోసం జర్నలిస్టుగా కలం పట్టి ఉండవచ్చు. కాని, ఆయన లక్ష్యం మాత్రం రాజకీయమేనన్నది తన ప్రయాణం మనకి చెప్పకనే చెబుతుంది. అత్యంత సామాన్య కుటుంబంలో పుట్టారు. గ్రామ స్థాయిలో ఆయన చూపిస్తున్న చొరవ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి కంటపడింది. ఆమె ప్రోత్సాహం లభించింది. అలా పార్టీ ప్రత్యక్ష ప్రవేశం జరిగింది. ఆయన స్వగ్రామమైన వరహ నర్సింహాపురానికి పార్టీ కార్యదర్శి అయ్యారు. ఆ విధంగా ఇంట గెలిచారు. అలా వేసిన అడుగు వెనక్కి తిరిగి చూడలేదు. ఆర్థిక, అంగ బలం తనకి లేదని వెనకడుగు వేయలేదు. వాటిని అధిగమించేందుకు అధనంగా శ్రమించడమే సరైందని భావించారు. అందుకు అనుగుణంగానే తన కార్యాచరణను రూపొందించుకున్నారు. ఈ క్రమంలోనే రాజకీయాలను ఒంటపట్టించుకున్నారు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకున్నారు. అలా జిల్లా స్థాయిలో తెలుగు రైతు సంఘ అధ్యక్షుడిగా రాణించారు. రైతుల సమస్యల మీద క్షేత్ర స్థాయిలో పనిచేశారు. సాగునీటి ప్రాజెక్టుల అవసరాన్ని, వాటి పట్ల ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు బాహ్య ప్రపంచం ముందుకు తీసుకువస్తూ వచ్చారు. ఆ పనితీరుని మెచ్చిన జిల్లా నాయకత్వం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించారు. పార్టీ కోసం మరింత క్రియాశీలకంగా పనిచేశారు. అంతలా కష్టపడినందుకు ఎచ్చెర్ల నియోజకవర్గ సమన్వయకర్తగా ఓ స్థాయికి ఎదిగారు. అదే సమయంలో పార్టీ రాజకీయ శిక్షణా శిబిరానికి డైరక్టర్ గా విధులు నిర్వహించారు. ఆ విధంగా పార్టీ అధినాయకత్వానికి దగ్గర అయ్యారు. ఈ స్థాయికి చేరుకోవడంలో ఆయన చొరవ, ఆయన పనితీరే కీలకమయ్యాయన్నది నిర్వివాదాంశం. తొలుత ప్రతిభా భారతి, ఆ తరువాత కింజరాపు ఎర్రంనాయుడు, ఆనక పార్టీ అధినేత తన ఎదుగుదలకి తోడ్పాటుని, ప్రోత్సాహాన్ని అందించిన వారని చెప్పుకోవచ్చు. ఆ ప్రయాణ క్రమంలోనే గడిచిన ఎన్నికలలో ఊహించని విధంగా విజయనగరం ఎంపీ టిక్కెట్ లభించింది. వాళ్లు అని, వీళ్లు అని ఎవరెవరి పేర్లో ప్రస్తావన, ప్రచారం నడుస్తున్న క్రమంలో ఊహలకి అందని రీతిలో ఆయన పేరు ప్రకటితం అయ్యింది. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. జిల్లాకి అంతలా పరిచయం లేని వ్యక్తిని ఎంపిక చేయడంలో పార్టీ అధినేత ఆలోచన క్యాడర్ ని ఉలికిపాటుకి గురిచేసింది. ఆ టిక్కెట్ దక్కించుకుని అశోక్ బంగ్లాకి చేరారు. అశోక్ ఆశీస్సులు తీసుకున్నారు. ఆ విధంగా జిల్లాలో అడుగుపెట్టారు. అనతికాలంలోనే విజయనగరం మనిషిగా మారిపోయారు. ఎంపీగా గెలిపొందారు. సైకిల్ మీద పార్లమెంట్ కి వెళ్లి జాతీయ మీడియాలో చక్కర్లు కొట్టారు. ప్రధాని మోడీ దృష్టిని ఆకర్షించారు. ఢిల్లీ, అమరావతి, విజయనగరం, శ్రీకాకుళం ఏకకాలంలో చుట్టిరావచ్చునని అనేకసార్లు తన పర్యటనల ద్వారా చూపారు. స్థానిక సమస్యల మీద సంబంధిత మంత్రులను మెప్పించేందుకు కాలికి బలంకట్టుకుని తిరుగుతూ వచ్చారు. అంతేకాకుండా పార్టీ తీసుకుని నిర్ణయాలను, విధాన పరంగా చేస్తున్న మార్పులను కాలానుగుణంగా జాతీయ, ప్రాంతీయ పత్రికలకు వ్యాసాలు రాయడం ద్వారా తనకొక స్థానాన్ని స్థిరపరుచుకుంటూ వచ్చారు. ఎంపీగా ఆయన పనితీరు, పార్టీ పట్ల ఆయన చూపుతున్న విధేయత పార్టీ అధినాయకత్వాన్ని మరింతగా ఆకర్షించింది. స్థానిక రాజకీయ పరిస్థితుల రీత్యా కూడా ఎంపీ కలిశెట్టికి పార్టీ పరంగా కూడా ఒక స్థానాన్ని అందివ్వాలని యోచించింది. అతి త్వరలోనే పార్టీ మహాసభ జరగనుంది. అది కూడా కలిశెట్టి పార్లమెంట్ పరిధే కావడం గమనార్హం. ఆ మహాసభలను దృష్టిలో పెట్టుకుని పార్టీ పరంగా చేర్పులూ, మార్పులూ చేస్తూ వచ్చింది. ఆ ప్రయత్నంలో భాగంగా పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా కలిశెట్టి అప్పలనాయుడిని పార్టీ నాయకత్వం నియమించింది. విజయనగరం జిల్లాలోనే కాకుండా, పార్టీ పరంగా కొత్త నాయకత్వాన్ని పెంచిపోషించాలన్న సంకల్పంలో నాయకత్వం ఉందన్నది చెప్పకనే చెప్పింది. ఇప్పటి వరకూ ఎంపీ గా తన పనితీరు, పార్టీ ని ప్రతిపక్ష పార్టీలు విమర్శించినప్పుడు తన ప్రతివిమర్శ చేయడం ఒక లెక్క. కాని, ఇప్పుడు అధికార ప్రతినిధిగా తన పాత్ర మరింత విస్తృతి కానుంది. రాష్ట్ర మీడియాలోనే కాకుండా, జాతీయ మీడియాలో కూడా పార్టీ తరుపున ఓ గొంతుకానున్నారు. వర్తమాన రాజకీయాల మీద సునిశితమైన వ్యాక్యలు చేయాల్సిన కర్తవ్యాన్ని ఆయన స్థానం ఆయన మీద నిర్దేశిస్తుంది. అందువలనే కలిశెట్టి భవిష్యత్ ప్రయాణం మీద అందరూ మరింత ఆసక్తిగా ఎదురుచూసే అవకాశాన్ని ఈ పదవి కల్పించింది.

# టీటీడీపీ, బోర్డు ఉంది.. బాస్ లేరు! ఈ సారికి ఇంతే సంగతులు!




తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీతోపాటు ఏపీ రాష్ట్ర కమిటీని ప్రకటించిన అధిష్టానం తెలంగాణ రాష్ట్ర కమిటీని విస్మరించింది. దీంతో తెలంగాణలో పార్టీ కేడర్ తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తోంది. 2023 ఎన్నికల సమయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఈ పదవి ఖాళీగానే ఉంది. రాష్ట్ర కమిటీ భర్తీ చేయాలని తెలంగాణకు చెందిన నేతలు, కార్యకర్తలు అధిష్టానాన్ని ఎంతలా కోరుతున్నా, అధినేత చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఈ దిశగా దృష్టి పెట్టడం లేదని అంటున్నారు. దీనిపై టీటీడీపీ కార్యకర్తలు అసంతృప్తి చెందుతున్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి తెలంగాణలో ఆ పార్టీకి బలమైన కేడర్ ఉంది. రాష్ట్ర విభజన తర్వాత నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయినా కేడర్ మాత్రం పార్టీని అంటిపెట్టుకునే ఉందని గతంలో చోటుచేసుకున్న అనేక పరిణామాలు వెల్లడిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల ముందు పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన టీడీపీ అధిష్టానం ఎన్నికల తర్వాత పార్టీని పటిష్ట పరిచే కార్యక్రమాన్ని వదిలేసిందని అంటున్నారు. అయినప్పటికీ స్థానిక ఎన్నికల్లో కొన్ని జిల్లాల్లో టీడీపీ కేడర్ సొంతంగా పోరాడి అక్కడక్కడ విజయాలు నమోదు చేశారు. ఈ పరిస్థితుల్లో అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్ ను పలుమార్లు కలిసిన టీటీడీపీ నేతలు తమ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించాలని విన్నవిస్తున్నా, హైకమాండ్ మాత్రం ఎందుకనో వెనకడుగు వేస్తున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ప్రకటించిన కార్యవర్గంలో కేవలం ముగ్గురు తెలంగాణ నేతలకు మాత్రమే అవకాశం ఇచ్చారు. సీనియర్ నేతలు అరవింద్ కుమార్ గౌడ్, బక్కిన నర్సింహులును పొలిట్ బ్యూరోలోకి తీసుకోగా, నన్నూరి నర్సిరెడ్డిని జాతీయ అధికార ప్రతినిధిగా నియమించారు. తాజా కమిటీల ప్రకటన తర్వాత తెలంగాణ విషయమై అధిష్టానం ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో భవిష్యత్తులోనూ తెలంగాణ రాష్ట్ర కమిటీ నియామకం జరిగే అవకాశం లేదని అంటున్నారు. చాలా కాలం నుంచి రాష్ట్ర కమిటీ కోసం డిమాండ్ వినిపిస్తున్నా, అధిష్టానం ఆ దిశగా ఎలాంటి కసరత్తు చేయలేదని గుర్తు చేస్తున్నారు. ఈ పరిణామాలతో టీడీపీ కేడర్ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని నిట్టూరుస్తున్నారు. తెలంగాణలో పార్టీ విస్తరణకు అవకాశం ఉన్నప్పటికీ అధినాయకత్వం ఆ దిశగా ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, విపక్షమైన బీఆర్ఎస్ పార్టీలు టీటీడీపీ మద్దతు కోసం వెంపర్లాడుతున్న పరిస్థితుల్లో సొంత పార్టీ నుంచి సరైన మద్దతు లభించడం లేదని కేడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కేరళలోని దేవాలయానికి భారీ రోబోటిక్ ఏనుగు బహూకరణ

**పెటా ఇండియా-అనితా డోంగ్రే ఫౌండేషన్ సంయుక్తంగా రోబోటిక్ ఏనుగు బహూకరణ**

**త్రిసూర్‌లోని శ్రీ భద్రకాళీ విష్ణుమాయా ఆలయానికి 'పున్నక్కపరంబిల్ మహాదేవన్' ఏనుగు బహూకరణ**

**భక్తుల సమక్షంలో రోబోటిక్ ఏనుగు ఆవిష్కరణ**



కేరళలోని ఓ దేవాలయానికి పెటా ఇండియా-అనితా డోంగ్రే ఫౌండేషన్ సంయుక్తంగా భారీ రోబోటిక్ ఏనుగును బహూకరించాయి. త్రిసూర్‌లోని శ్రీ భద్రకాళీ విష్ణుమాయా ఆలయానికి 'పున్నక్కపరంబిల్ మహాదేవన్' అనే రోబోటిక్ ఏనుగును అందజేసినట్లు పెటా వెల్లడించింది. మలయాళ నూతన సంవత్సరం విషు నామ సంవత్సర వేడుకల సందర్భంగా భక్తుల సమక్షంలో ఈ ఏనుగును ఆవిష్కరించారు. ఆలయంలో నిర్వహించే వేడుకల్లో ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా, సురక్షితంగా నిర్వహించుకోవడానికి వీలుగా దీనిని ఉపయోగించనున్నారు. కేరళ వ్యాప్తంగా వివిధ ఆలయాలకు పెటా అందించిన రోబోటిక్ ఏనుగుల్లో ఇది 14వది కావడం గమనార్హం. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 25 రోబోటిక్ ఏనుగులను బహుమతిగా ఇచ్చినట్లు పెటా తెలిపింది.

## చంద్రగిరిలో నారా రామ్మూర్తినాయుడు స్పోర్ట్స్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

మొదటిపేజి తరువాయి

వికాస కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రారంభించిన లోకేశ్... ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్‌తో కలిసి కాసేపు బ్యాడ్మింటన్ ఆడి సందడి చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ కు హాకీ క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన నారా రామ్మూర్తినాయుడు మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంగణంలోని క్రీడా సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో టేబుల్ టెన్నిస్, హాకీ ఆడుతూ వారిలో ఉత్సాహం నింపారు. వారితో కలిసి ఫోటోలు దిగారు. సీఎం చంద్రబాబు విద్యాభ్యాసం చేసిన చంద్రగిరి బాలుర ఉన్నత పాఠశాలలో రూ.3.17 కోట్ల వ్యయంతో ఈ క్రీడా వికాస కేంద్రాన్ని అభివృద్ధి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకునేందుకు వీలుగా దీన్ని తీర్చిదిద్దారు. 2017లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ కేంద్రాన్ని మంజూరు చేయగా, గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. తాజాగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రత్యేక చొరవ తీసుకుని పనులు పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చింది. ఈ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చెస్, స్కిప్పింగ్, యోగా, జిమ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. అలాగే అవుట్‌డోర్‌లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు ప్రత్యేక హాకీ మైదానాన్ని కూడా సిద్ధం చేశారు. చంద్రగిరి, పరిసర ప్రాంతాల యువ క్రీడాకారుల శిక్షణ, అభివృద్ధికి ఈ కేంద్రం ఒక వేదికగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి.షణ్ముగ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ శ్రీపతి బాబు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్, దండు పూజ, భారత హాకీ క్రీడాకారిణి రజని ఇటిమరపు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ తోక జాడిస్తున్న పాక్... భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

మొదటిపేజి తరువాయి

సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లను పునరుద్ధరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉండటం, అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి పాక్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఓ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వాడుకొని భారీ ఎత్తున ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి పంపాలని ఐఎస్ఐ, పాక్ సైన్యం భావిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి, చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం. ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దీంతో పాక్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున ఉగ్రవాదుల బృందాలను పంపి, భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని చూస్తోంది. ఈ పద్ధతిలో కనీసం కొందరైనా లోపలికి ప్రవేశించగలరని వారు భావిస్తున్నారు. గతేడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో కశ్మీర్‌లో కార్యకలాపాలు నిలిచిపోవడంపై లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల నుంచి ఐఎస్ఐపై ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక నెట్‌వర్క్‌లు బలహీనపడటంతో, సరిహద్దుల నుంచి శిక్షణ పొం దిన, యుద్ధ నైపుణ్యం ఉన్న ఉగ్రవాదులను పంపి భారీ దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ యోచిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్ సీఎం చంద్రబాబు ఆదేశాలు

మొదటిపేజి తరువాయి

వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. పునరావాస పనులను వేగవంతం చేసి, నిర్వాసితుల తరలింపును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు రూ.27,089 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులకు మరో రూ.5,108 కోట్లు అవసరమని అధికారులు వివరించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు స్టేజ్-1 పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. హంద్రీనీవా ద్వారా ఇప్పటివరకు 52 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని, వంశధార నదిపై ప్రతిష్ఠాత్మకమైన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగినందున వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపుడిశెల ప్రాజెక్టు పనులనూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. పోలవరం-నల్లమల సాగర్ అనుసంధానానికి సంబంధించిన డీపీఆర్‌కు త్వరగా ఆమోదం పొందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది 0.79 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరించేందుకు త్వరగా టెండర్లు పిలవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి... 12 మంది పరిస్థితి విషమం

మొదటిపేజి తరువాయి

శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## జనగణనపై సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం

**కాకతీయ–శావల్యాపురం :** స్థానిక జడ్పీపాఠశాల్లో జనగణన 2027కు సంబంధించి స్థానిక జడ్పీపాఠశాల్లో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మూడ్రోజుల శిక్షణాతరగతులను బుధవారం ప్రారంభించారు. తహసీల్దార్ అర్జున్నాయక్ మాట్లాడుతూ మే1 నుండి 31వరకు ఇళ్ళగణన జరుగుతుందని, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జనగణన ప్రారంభమవుతుందన్నారు. జనగణన ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా సిబ్బంది అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ జనగణన ప్రక్రియకు సచివాలయ సిబ్బంది మొత్తం 80 మందిని ఎంపిక చేశామని, వారిని రెండు టీంలుగా విభజించామన్నారు. డిజిటల్ పద్దతిలో జనగణన జరుగుతుందని, ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్ళి కుటుంబసభ్యుల వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. ఉకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు, ఏఎస్వో నాగేంద్రబాబు, రిసోర్స్పర్సన్లు రవికుమార్,, రాజారమేష్ పాల్గొన్నారు.





**మార్కాపురం, కాకతీయ** బుధవారం నాడు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మార్కాపురం లోని జగదీశ్వరి థియేటర్ నందు, సిఎంఆర్ షాపింగ్ మాల్ నందు, రాయవరం గ్రామం నందు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా మార్కాపురం రైల్వే స్టేషన్, మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రజలకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్త చర్యలు పాటించాలి మరియు అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆ ప్రమాదం నుండి ఏ విధంగా తమ ప్రాణ ఆస్తి నష్టాలను కాపాడుకోవాలో వారికి వివరించడం జరిగింది. పాంప్లెట్స్ ను అందరికీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జాగ్రత్త చర్యలు గల పోస్టర్స్ ను ఆ యొక్క ప్రదేశములలో అందరికీ కనబడే విధంగా అక్కడ అతికించడం జరిగింది.

## గ్రూప్ - 2 విజేత ను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు,ఏప్రిల్ 15, కాకతీయ:** పట్టణంలోని ఆది ఆంధ్రకాలనీకి చెందిన పర్సు సురేష్ ఇటీవల జరిగిన గ్రూప్–2 పరీక్షలలో ఉత్తమ ఫలితం సాధించి సబ్ రిజిస్ట్రార్ గా ఎంపికయ్యారు.గతంలో రెవిన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ కష్టపడి ఉద్యోగం సాధించారు. ఈ నేపథ్యంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని సురేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అతనిని ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య,నాయకులు పర్సు నాగేశ్వరరావు,చదలవాడ కోటేశ్వరరావు,ఐజాక్, రామయ్య లు సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న జయంతి బాబు!



**టంగుటూరు, ఏప్రిల్ 15 కాకతీయ:** ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేషంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం అవడంతో మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు రక్తం ఇవ్వడం జరిగింది హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా అత్యంత అరుదైన గ్రూపు ఏ బి నెగిటివ్ రక్తం అవసరం అని బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ లో వచ్చిన ఒక మెసేజ్ ని చూసి వెంటనే స్పందించి రక్తదానం చేశారు. అఅదేవిదంగా చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించి వారి బంధువులకు ధైర్యం చెప్పి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గత నాలుగు రోజుల్లో నుండి అరుదైన రక్త పు గ్రూపు దొరకక ఆపరేషన్ వాయిదా పడుతూ ఉన్నదని బందువు లు ఆవేదన వ్యక్తం చేశారు. జయంతి బాబు మాట్లాడుతూ యువత అందరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకొని ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. రక్తదానానికి సహకరించిన కకందుకూరు రెడ్ క్రాస్ చైర్మన్ చెన్న వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ జయంతి బాబు గతంలో అనేకసార్లు రక్తదానం చేసి ఎంతమంది ప్రాణాలను కాపాడారని ఆయన సామాజిక బాధ్యత యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## అక్రమ గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్!




**సింగరాయకొండ, ఏప్రిల్ 15 కాకతీయ:** అక్రమ గంజాయిని తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను టంగుటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సింగ రాయకొండ సిఐ హజరత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. జరిగిన ఘటనపై సీఐ మాట్లాడుతూ... టంగుటూరు టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై సుమారు ఐదుగురు అనుమానితులను గుర్తించి వారి వద్ద 6 కేజీల గంజిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలు చెడు అలవాట్లకు బానిసలై ఇలాంటి చెత్త వ్యతిరేక కార్యకలాపాలు అలవాటు పడినట్లు సిఐ తెలిపారు. ఆది బ్లౌజ్ తీసుకున్న ఐదుగురు ముద్దాయిలను రిమాండ్ కు తరలిస్తున్నట్లు చెప్పారు. విధులలో ప్రతిభ కనబరిచిన సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ మహేంద్ర మరియు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు అభినందించినట్లు తెలిపారు.

## జనాభా గణన పై రెండవ దశ శిక్షణా కార్యక్రమం



**కందుకూరు,ఏప్రిల్ 15, కాకతీయ:** జనాభా గణన – 2027 కి సంబంధించిన విధి విధానాల పై కందుకూరు అర్బన్ మరియు రూరల్ కి చెందిన సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకి రెండవ దశ శిక్షణా కార్యక్రమాన్ని ఛార్జ్ ఆఫీసర్ మరియు కందుకూరు తహసీల్దార్ పి.మురళీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశ ఇండ్ల గణనలో ఏ ఇంటినీ వదలకుండా,రెండో సారి లెక్కించకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అదే విధంగా స్వీయ గణనకు ఏప్రిల్ 16–30 వరకు అవకాశం ఉందన్నారు. దీనిపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని సూచించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ శిక్షణా కార్యక్రమం మూడు రోజుల పాటు జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి.పి.వో కందుకూరు,ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# కందుకూరు వార్డులలో పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి





### పారిశుద్ధ్యంపై స్థానికుల ద్వారా అభిప్రాయ సేకరణ
### సిబ్బంది పనితీరు పై ఆగ్రహం
### పెండింగ్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం

**కందుకూరు,ఏప్రిల్ 15, కాకతీయ:** పట్టణంలోని మొదటి నాలుగు వార్డులలో పొద్దు పొద్దున్నే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అధికారులు, నాయకులతో కలిసి కాలి నడకన ఆయా వార్డులలో కలియదిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు.ప్రతి ఇంటికి వెళ్లి పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.1 నుంచి 4 వార్డుల పరిధిలోని ఉప్పుచెరువు,జనార్ధన కాలనీ, టి ఆర్ ఆర్ కాలేజీ పడమర వైపు,బలరామయ్య తోట, ఆర్ టి సి డిపో ఉత్తరం వైపు ప్రాంతాలలో పర్యటించారు. కొన్నిచోట్ల రోజుల తరబడి సైడ్ కాలువలు శుభ్రం చేయడం లేదని,ఫలితంగా దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాలువలలో నిలిచిన మురుగునీరు, పేరుకుపోయిన చెత్తను ఎమ్మెల్యే కి స్వయంగా చూపించారు.ప్రతి బజారులో మురుగునీటి పారుదల, శానిటేషన్ ను ప్రత్యేకంగా పరిశీలించిన ఎమ్మెల్యే మున్సిపాలిటీ సిబ్బందిపై పలు సార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, ఎన్నిసార్లు హెచ్చరించినా తీరు మారడం లేదన్నారు. ఇకనుంచి తరచుగా వార్డుల్లో ఆకస్మికంగా పర్యటిస్తానని చెప్పారు.3వ వార్డు యన్ జి ఓ కాలనీ భూములు 15 సంవత్సరాలుగా నిషేధిత 22 ఏ జాబితాలో ఉంటే, తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించిన విషయాన్ని స్థానికులకు ఎమ్మెల్యే గుర్తుచేశారు. సమస్య తీరిపోయినందున, కాలనీలో అన్ని రోడ్లు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఆర్టీసీ డిపోలో చెత్త పేరుకుపోయి ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించి డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని డిపోమేనేజర్ కు సూచించారు.అలాగే డిపో ఉత్తరంవైపు రోడ్డులో సైడ్ కాలవపై ఆక్రమణలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ అనూషను ఆదేశించారు. కొత్తగా భవనాలు నిర్మించుకునే వారికి నోటీసులు ఇచ్చి, వ్యర్థాలను సైడ్ కాలువల్లో వెయ్యకుండా చూడాలన్నారు.4 వార్డులలో ఇంకా నిర్మించాల్సిన సీసీరోడ్లు,డ్రైనేజీ కాలువలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఆర్థిక వనరులను బట్టి, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పూర్తి చేయాలన్నారు. డ్రైనేజీ నిర్మాణాల్లో లెవెల్స్ సక్రమంగా పాటించకపోతే,సదరు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు నిలిపివేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

స్థానిక నాయకులు ప్రతిరోజు వార్డుల్లో పర్యటిస్తూ, శానిటేషన్ పై దృష్టిపెట్టాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ సిబ్బందికి నిర్దేశం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ అనూష,డిఈ గణపతి,పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు,నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్యభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య,వార్డు అధ్యక్షులు చల్లా మహేంద్ర, పువ్వాడి కోటయ్య, పొడపాటి మాధవ, పార్టీ నాయకులు ముచ్చు వేణు, గడ్డం మాలకొండయ్య, పులి నాగరాజు, చుండూరి శ్రీను, యర్రా ముసలయ్య, పువ్వాడి మురళి, మచ్చా మనోహర్, నల్లూరి సూర్యనారాయణ, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, పీలా శ్రీను, మంచిరాజు మురళీమోహన్, సవిడిబోయిన వెంకటకృష్ణ, గుర్రం మధు, షేక్ కాలేషా, సుబ్బరాజు, వడ్డేళ్ళ రవిచంద్ర, నందనవనం రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





**మార్కాపురం, కాకతీయ:** బుధవారం నాడు మార్కాపురం బస్టాండ్ నందు గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ) నెల్లూరు శ్రీ బీద మస్తాన్ రావు గారి ఆర్థిక సహకారంతో, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ నెల్లూరు గౌరవనీయులైన శ్రీ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి గారి చొరవతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది... అనంతరం జరిగిన సభకి మార్కాపురం డిపో మేనేజర్ శ్రీమతి ఏ లావణ్య గారు అధ్యక్షత వహించినారు.. విశిష్ట అతిధులుగా సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి గారు పాల్గొన్నారు. వారితోపాటు పివి కృష్ణారావు గారు, శాసనాల సరోజిని గారు మొదలైన వారు పాల్గొన్నారు.. అనంతరం ముఖ్య అతిథులైన సన్నపురెడ్డి సురేష్ రెడ్డి గారు ప్రసంగిస్తూ ఏపీఎస్ఆర్టీసీ మార్కాపురం బస్ స్టేషన్ కు కావలసిన వివిధ వసతులను ఏర్పాటు చేయడానికి వారి శక్తి కి మించి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినారు.. అలాగే ఈ సభనందు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించినారు.. సభాధ్యక్షులు డిపో మేనేజర్ గారి ప్రసంగంలో ఆర్వో ప్లాంట్ని ఏర్పాటు చేయుటకు కృషిచేసిన గౌరవనీయులు మన జోనల్ చైర్మన్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇంకా ఇతర అవసరాలను కూడా వారి నుండి పొందడానికి హామీ తీసుకున్నారు... ఈ కార్యక్రమం నందు గతంలో మన చైర్మన్ గారు వివిధ తరగతుల కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందికి వారి చేతుల మీదుగా అందజేసిన ఆప్రాన్లను , బస్ స్టేషన్ కొరకు బహూకరించిన డస్ట్ బిన్లను గుర్తు చేసినారు.. వివిధ తరగతులు చెందినటువంటి ఆర్టీసీ ఉద్యోగులను చైర్మన్ గారు ఘనంగా శాలువాలు, పూలమాలల తో సత్కరించినారు.. పారిశుద్ధ కార్మికులను, ఔట్సోర్సింగ్ సిబ్బందిని, హమాలీలు మరియు కార్గో సిబ్బంది, పేరు పేరున వారి సేవలను కొనియాడి వారికి చీరలు, మెడికల్ కిట్స్,ఆప్రాన్లు ఇచ్చి పేరుపేరునా వారిని సత్కరించినారు మరియు RTC లోని సూపర్వైజర్లను, డ్రైవర్,కండక్టర్లు,మెకానికల్ సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బందిని కూడా పూల మాలలు,శాలువాలతో మరియు .మెడికల్ కిట్స్ తో సత్కరించినారు...ఈ మెడికల్ కిట్స్ ను శ్రీ రామచంద్ర రెడ్డి గారు (ఫార్మాసిస్ట్) బహుకరించారు...వారికి మార్కాపురం డిపో ఉద్యోగులందరి తరపున ధన్యవాదాలు తెలిపినారు.. అనంతరం డిపో మేనేజర్ గారి ఆధ్వర్యంలో ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది ,వివిధ కార్మిక సంఘాల నాయకులు, మరియు ఉద్యోగులు మన జోనల్ చైర్మన్ గౌరవనీయులు శ్రీ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి గారిని ఘనంగా పూలమాలలతో ,శాలువాలతో సత్కరించి వారి యొక్క సేవలను , ఆర్టీసీకి భవిష్యత్తులో మరింత అందించాలని కోరినారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రయాణికులు, ప్రజలు ,ఆర్టీసీ ఉద్యోగులు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేసినారు.

## పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...
# పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి అన్న చంద్రబాబు

- **పల్నాడు జిల్లా ధరణికోటలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**
- **రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 62 గ్రామీణ ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు**
- **పేదల ఆకలి తీరినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని వ్యాఖ్య**
- **గత ప్రభుత్వం అన్నదానాన్ని అడ్డుకుందని తీవ్ర విమర్శలు**
- **రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్ల మొత్తం సంఖ్య**



పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో ఏర్పాటు చేసిన గ్రామీణ అన్న క్యాంటీన్‌ను ఆయన కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి, అక్కడి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు, క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు, కార్మికులకు ఆయనే స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడానికే ప్రజా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. అదే స్ఫూర్తితో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం" అని అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే తొలుత పట్టణాల్లో, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 62 గ్రామీణ క్యాంటీన్లు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరిందని, త్వరలో మరో 5 సిద్ధమవుతాయని వివరించారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజూ 2.10 లక్షల మంది ఆకలి తీర్చుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వం రోజుకు రూ.54 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. కొత్తగా ప్రారంభించిన క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్లు, వాటి నిర్వహణకు ఏడాదికి అదనంగా రూ.58 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "గత పాలకులు అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టగొట్టారు. వారికి విధ్వంసం, హింస, కూల్చడం మాత్రమే తెలుసు. అందుకే ఆ పార్టీ పేరును 'గొడ్డలి పార్టీ'గా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హతను వైసీపీ కోల్పోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది: ట్రంప్

ఇకపై ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు పంపబోమని చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలకు చైనా మద్దతు తెలిపిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఇకపై హర్మూజ్ ను మూసి ఉంచడం జరగదు. హర్మూజ్ జలసంధిని నేను శాశ్వతంగా తెరుస్తుండటం చైనాకు చాలా సంతోషాన్నిచ్చింది. అమెరికాతో పాటు ప్రపంచం కోసం నేను ఈ పని చేస్తున్నాను. వారు ఇరాన్‌కు ఆయుధాలు పంపబోమని అంగీకరించారు" అని ఆయన రాసుకొచ్చారు. ప్రపంచ ఇంధన సరఫరాలో హర్మూజ్ జలసంధి చాలా కీలకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. మరోవైపు, చైనా ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందంటూ గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. "నేను చైనా వెళితే అధ్యక్షుడు షీ జిన్ పింగ్ నన్ను గట్టిగా ఆలింగనం చేసుకుంటారు. మేమిద్దరం కలిసి తెలివిగా పనిచేస్తున్నాం. ఇది యుద్ధం కన్నా మంచిది కదా?" అని వ్యాఖ్యానించారు. అయితే, అవసరమైతే యుద్ధానికి కూడా అమెరికా సిద్ధమేనని హెచ్చరించారు. కాగా, అమెరికాతో ఇరాన్ చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నెరుపుతున్నప్పటికీ, ఇరాన్ ను చర్చల వరకు తీసుకురావడం వెనుక చైనా హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**కందుకూరు,ఏప్రిల్ 15, కాకతీయ:** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్ని ప్రమాదాల పై ఆర్టీసీ డిపో గ్యారేజ్ సిబ్బంది మరియు ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాలయ అధికారి ఎం.చంద్రమౌళి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.కేసరగుంట కాలనీలో గుడిసెల ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరగ కుండా నివారణ చర్యలను తెలియజేశారు.ఎక్కడైనా సరే అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖ వారికి సమాచారం ను తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ పై తన వైఖరి వెల్లడించిన విజయ్



పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణ బిల్లుపై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ స్పందించారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో లోక్‌సభ స్థానాలను 543 నుంచి 850కి పెంచేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026ను కేంద్రం చర్చకు తీసుకురావచ్చని విజయ్ పేర్కొన్నారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును స్వాగతిస్తున్నామని, అయితే దానికంటే ముందు డీలిమిటేషన్ బిల్లుకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ తన ప్రకటనలో వివరిస్తూ.. "జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను పునర్విభజిస్తే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంటులో గణనీయంగా తగ్గిపోతుంది. దీనికి విరుద్ధంగా, అధిక జనాభా కలిగిన ఉత్తరాది రాష్ట్రాల ప్రాబల్యం పెరుగుతుంది. ఇది సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది. దీనివల్ల పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల గొంతు బలహీనపడి, భాష, సంస్కృతి, రాష్ట్రాల హక్కులకు సంబంధించిన అంశాలపై తగినంత శ్రద్ధ లభించకపోవచ్చు" అని ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రజల ఆకాంక్షలు, సమస్యలు పార్లమెంటులో సరిగ్గా వినిపించని దుస్థితి ఏర్పడుతుందని, ఇది వివక్షాపూరిత చర్యేనని ఆయన అభివర్ణించారు. ఈ సవరణ కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే కాకుండా, కేంద్ర నిధుల కేటాయింపులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని విజయ్ హెచ్చరించారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్‌లో తమ రాష్ట్రానికి సరైన ప్రాజెక్టులు, నిధులు కేటాయించడం లేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో జనాభా ఆధారంగా సీట్లను, నిధులను పంపిణీ చేస్తే దక్షిణాది రాష్ట్రాలు మరింత ఆర్థికంగా నష్టపోతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను పాటించిన రాష్ట్రాలను శిక్షించి, పాటించని రాష్ట్రాలకు బహుమతులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తన ప్రతిపాదనను పునఃపరిశీలించి, ఈ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని విజయ్ డిమాండ్ చేశారు.

## నారా లోకేశ్ పై మంత్రులు నారాయణ, అనిత ప్రశంసలు

తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియమితుడవడం పట్ల ఆ పార్టీ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. లోకేశ్ నియామకాన్ని స్వాగతిస్తూ మంత్రులు నారాయణ, అనిత ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నారా లోకేశ్ 'తండ్రికి తగ్గ తనయుడు' అని నారాయణ కొనియాడారు. పార్టీ బాధ్యతలను, మంత్రిత్వ శాఖను సమాంతరంగా సమర్థవంతంగా నిర్వహిస్తూ ఆయన అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా ఐటీ, విద్యాశాఖల్లో లోకేశ్ తీసుకొచ్చిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర యువత కోసం విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. హోం మంత్రి అనిత కూడా లోకేశ్ కు శుభాకాంక్షలు తెలుపుతూనే, పార్టీ ప్రకటించిన నూతన కమిటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కష్టపడే తత్వం, అనుభవం, సామాజిక సమీకరణలను బ్యాలెన్స్ చేస్తూ ఈ కమిటీలను రూపొందించారని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని చెప్పారు. లోకేశ్ తో పాటు ఇతర పొలిట్ బ్యూరో సభ్యులకు కూడా ఆమె తన అభినందనలు తెలియజేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై కేసీఆర్ నిర్ణయం ఇదీ

భారత ప్రభుత్వం రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయాలపై వారి మధ్య చర్చ జరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, కానీ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు విషయానికి వస్తే మాత్రం దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఈ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు పలుకుతారని తెలిపారు. అదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా బిల్లు ఉంటే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం సీట్లు ఉన్నాయని గుర్తు చేశారు. పునర్విభజన తర్వాత ఈ శాతం ఏమాత్రం తగ్గకూడదని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ తెలిపారు.

4
16 గురువారం
ఏప్రిల్
2026

కాకతీయ
గుంటూరు

## డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది: చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మూడు పేజీల బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 2011 జనాభా లెక్కల ఆధారిత పునర్విభజన ప్రక్రియ రాష్ట్ర ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రతిపాదనల వల్ల ఆంధ్రప్రదేశ్ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోవడమే కాకుండా, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా నష్టపోతుందని షర్మిల హెచ్చరించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఏపీకి అన్యాయం చేసే ఈ డీలిమిటేషన్ ప్రక్రియను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా, నిస్సంకోచంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పార్టీలకతీతంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది లోక్‌సభ సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేలా అందరినీ ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల కోరారు. డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపాలని సూచించారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, భావితరాల భవితను కాపాడే రాజ్యాంగ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కేంద్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, రాష్ట్ర హక్కుల కోసం గట్టిగా నిలబడాలని ఈ లేఖ ద్వారా ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రజల అవసరాలను గుర్తించి వాటికి పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం డా. బూర్ల రామాంజనేయులు .



**(కాకతీయ) గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** ప్రత్తిపాడు గ్రామం పెద్దగొట్టిపాడు రోడ్డు , వడ్డెరకాలనీ నందు రూ.20 లక్షల వ్యయంతో బీసీ కమ్యూనిటీ హాలు ను ప్రారంభించిన గౌరవ ప్రత్తిపాడు నియోజ కవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు . ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బిసి భవనాన్ని నిర్మించాలని సంప్రదించగా, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాజ్య సభ సభ్యులు శ్రీ ఆర్ కృష్ణయ్య సహకారంతో ఎంపి లార్డ్స్ నుంచి ఈ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది, ఈ నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి అరెస్ట్ ను ఖండిస్తున్నాం

**జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**



**(కాకతీయ) గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ సిపిఆర్ఒ మరియు సీనియర్ జర్నలిస్ట్ గా కృషి చేసిన పూడి శ్రీహరిని పోలీసులు మఫ్టీలో వచ్చి అరెస్టు చేయడాన్ని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వివాదస్పద పోస్టులు పెట్టించారనే ఆరోపణలపై పోలీసులు మఫ్టీలో వచ్చి అరెస్టు చేసి,శ్రీహరి నివాసంలో సోదాలు నిర్వహించడం అర్థరహితమన్నారు. ప్రతిపక్షాల పై ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట అన్నారు. సోషల్ మీడియాలో జాతిపిత మహాత్మా గాంధీజీ, దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ లపై వ్యక్తిగతహననం చేస్తూ వందలాది పోస్టులు పెడుతున్నారని, ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రతిపక్ష నేతలను విమర్శిస్తూ అభ్యంతకర పోస్టులు పెడుతూ ఉంటే రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఇప్పటివరకు ఏ ఒక్కరిని అరెస్టు చేయలేదని వివరించారు. పోలీస్ లు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సుప్రీంకోర్టు నిబంధనలను పాటించకుండా అధికార దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పోలీస్ యంత్రాంగం అధికార పార్టీ విభాగంగా మారిందన్నారు. సోషల్ మీడియా పోస్టుల సాకు తో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతుందని ఇది భావ ప్రకటన స్వేచ్ఛకు విరుద్ధమని తెలిపారు. ఇప్పటివరకు సోషల్ మీడియా యాక్టివిస్టులను గత 22 నెలలుగా 1500 మందిపై కేసులు నమోదు చేశారని, దాదాపు 2,800 మందిపై రాజకీయ అరెస్టులు జరిగాయని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు, సోషల్ మీడియాలో పెడుతున్న అభ్యంతరకర పోస్టులపై గత 22 నెలలుగా ఎంత మందిని అరెస్టు చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందు రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఉంచాలని కోరారు.

## ఆర్కా కళాశాల విద్యార్థులు విజయకేతనం



**(కాకతీయ) గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో గుంటూరు ఆర్కా కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఇంటర్ బైపీసీ లో బానావత్ రూపేశ్వరీ బాయి 990, ఎంపీసీ లో లింగాల సాహితి 987 మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో పఠాన్ షానజ్ బేగం, పి. లక్ష్మీనారాయణ 464 మార్కులు సాధించారు. బైపీసీ లో నల్లాని నిఖిత 451 మార్కులు, వి. తేజస్విని 450 మార్కులు సాదించారు. ఈ వివరాలను ఆర్కా కళాశాల ఛైర్మన్ బి. రాములు, డైరెక్టర్లు వాసుబాబు, అనిల్, అకడమిక్ డీన్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. కొత్త సిలబస్ అయినప్పటికీ సమిష్టి కృషితో ఈ మార్కులు సాధించడం జరిగిందని చెప్పారు. నిరంతరం ఇలాంటి ఫలితాలు సాధించి విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తామని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి నియామకం

**గుంటూరు పశ్చిమలో పండుగ వాతావరణం**

**గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద బాణా సంచా కాల్చి, స్వీట్లు తినిపించుకున్న పార్టీ నేతలు, అభిమానులు**



**(కాకతీయ) గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి నియమితులైన సందర్భంగా నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమితులవడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఎమ్మెల్యే చూపుతున్న అంకితభావం, ప్రజాసేవలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేస్తున్న కృషి కారణంగానే ఈ గౌరవం దక్కిందని నేతలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరింతగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే గళ్ళా మాధవికి శుభాకాంక్షలు తెలిపారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్

**(కాకతీయ) గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు సూచనలతో గుంటూరు పశ్చిమ అసెంబ్లీ 4 వ మండలంలో స్థానిక యోగి భవన్, ఆరండల్ పేట నందు మండల అధ్యక్షులు వక్కలగడ్డ తిరుమలరావు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు జరుగుతున్నవి. ఈ ప్రశిక్షణలో 6 వ కాలాంశమైన "కార్య విస్తరణ బూత్ మేనేజ్మెంట్" కాలాంశమునకు బిజెపి రాష్ట్ర మీడియా కో కన్వీనర్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ అధ్యక్షత వహించారు. ఈ కాలాంశమునకు ముఖ్య వక్త అయిన పాలపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ గారు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను తెలియచేస్తూ కార్యకర్త పార్టీని బలోపేతం చెయ్యాలని సంక్షేమ ఫలాలను కింద స్థాయి వరకు అందేలా చేసి దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతాన్ని సఫలీకృతం చేయడమే బిజెపి కార్యకర్త ధ్యేయంగా పని చెయ్యాలని సూచించారు. అలాగే పోలింగ్ బూత్ మేనేజ్మెంట్ ఏవిధంగా ఉంటుంది పోలింగ్ బూత్ లోని ఓటర్ లను కలిసి వారు అక్కడే ఉంటున్నారో లేదో చెక్ చేసుకుంటూ కొత్త ఓటర్ లను చేర్చుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్ళటమే దీూా 2 పని విధానం అని సూచించారు. ఈ కాలాంశానికి అధ్యక్షత వహించిన వెలగలేటి గంగాధర్ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత కార్యకర్తలదే అని ఆ విధంగా కార్యకర్తలు తమ పని తీరు మెరుగు పరచుకోవాలని ఆ విధంగా తీర్చిదిద్దటం కోసమే జాతీయ రాష్ట్ర స్థాయిలలో ఈ ప్రశిక్షణా సమావేశములు జరుగుతున్నాయి అని కార్యకర్తలను




ఉత్తేజితులను చేశారు. మండల అధ్యక్షులు వక్కలగడ్డ తిరుమలరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈశిక్షణా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భజరంగ్ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మంత్రి సుగుణ, జిల్లా ాజ మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, మండల ప్రధాన కార్యదర్శి మంచళ్ళ అశోక్, పెద్దింటి కృష్ణ చైతన్య, పెమ్మరాజు సుధాకర్, అవంతిష్ జైన్, చేగు నాగేశ్వరరావు, మనోహర్, జితేంద్ర గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందరాజుల రాజ్యలక్ష్మి, రమాదేవి, శ్రీకల్యాణి , ధనలక్ష్మి , సనత్ కుమార్, సురేష్, రమేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించటం ఎంతో ఆనందం



**(కాకతీయ) గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** భట్టిప్రోలు లోనికి కె ఎస్.కె జూనియర్ కళాశాల 2026 ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 95% ఉత్తీర్ణత సాధించిందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ సీఈవో డాక్టర్ డేవిడ్ యశ్వంత్ బుధవారం తెలిపారు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 168 మంది పరీక్షకు హాజరుకాగా 153 మూడు మంది ఒకే ఒక సాధించారని తెలిపారు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం 189 మంది పరీక్ష రాయగా 179 మంది పాసైనట్టు వివరించారు మొదటి సంవత్సరం ఎంపీసీలో జి నాగ అనూష 460 బైపిసి లో కి బిందు మాధురి 428 సీఈసీ లో ఐ సుప్రియ 428 హెచ్ ఈ సి లో కె సువర్ణ 429 మార్కులు సాధించగా ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఎంపీసీలు వి చంద్రిక ప్రియా 954 బైపిసి లో విక్టోరియా రాణి 960 సి ఈ సి లో జి కావ్య 886 హెచ్ ఈ సి లు ఎం లక్ష్మి 757 మార్కులు సాధించారని వివరించారు ఈ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదల కారణమని తెలిపారు కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం ఎల్ సునీత ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.

# ఘనంగా ప్రభుత్వ మహిళా కళాశాల 84వ వార్షికోత్సవం

- **మహిళల విద్యాభివృద్ధి ద్వారానే సమాజం, దేశం పురోగతి**
- **రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ కె కృష్ణమోహన్.**

**(కాకతీయ)గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** దేశంలో మహిళలు నూరు శాతం విద్యార్థులు సాధించిన నాడు మొత్తం సమాజం దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె కృష్ణమోహన్ పేర్కొన్నారు. స్థానిక సంస్థ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) 84వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తి కృష్ణమోహన్ కు ఎన్సీసీ విద్యార్థులు గాడ్ ఆఫ్ ఆనర్ నిర్వహించి, సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ గుంటూరు వాస్తవ్యులుగా తన సోదరి ప్రభుత్వ కళాశాల కళాశాలలో తాను హిందూ కళాశాలలో విద్యాభ్యాసం చేసినట్లు చెప్పారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించడం ద్వారానే విద్యార్థులకు వ్యక్తిగత క్రమశిక్షణ, జీవితం పట్ల లక్ష్యాలు ఏర్పడతాయని చెప్పారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా చదువుకు సంబంధించిన విషయాల పట్ల ఆసక్తి కనపరుస్తూ అనుకున్నా రంగాలలో స్థిరపడాలని కోరారు. మారుతున్న కాలానుగుణంగా మహిళల ప్రాధాన్యత గుర్తెరిగి చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యే అవకాశాలు రావటం మహిళల ప్రాధాన్యతను




తెలియజేస్తుందనారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్ జోత్స్నకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం వారు 2014లో స్వయం ప్రతిపత్తి ప్రకటించిన తరువాత నాలుగు సార్లు రిక్రిటేటెడ్ సాధించిందన్నారు. సుమారు 3000 మంది విద్యార్థినిలు 27 శాఖలతో చదువుతో పాటు ఉద్యోగాలు సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తున్నదని వివరించారు. అనంతరం అకాడమిక్ స్పోర్ట్స్ కల్చరల్ విజేతలకు జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ డాక్టర్ డి విజయశ్రీ, డాక్టర్ పి విజయలక్ష్మి, డాక్టర్ అపర్ణ సీతారాం, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు

## పేదలకు పట్టెడన్నం పెట్టడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం: డా.బూర్ల రామాంజనేయులు



**(కాకతీయ) గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** ప్రతి పేదవాడు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ప్రత్తిపాడు గ్రామంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు .**శాసనసభ్యులు వారు మాట్లాడుతూ:** 'పేదలకు పట్టెడన్నం పెట్టడమే అసలైన రాజకీయం' అని తెలిపిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అన్న పేరుతో అన్న క్యాంటీన్లను ప్రవేశపెట్టారు. నేడు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని 62 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకురాగ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లా, ధరణికోటలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించగా, ప్రత్తిపాడు లో ఈ అన్న క్యాంటీన్ ను ప్రారంభించడం జరుగుతుంది. చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రత్తిపాడు గ్రామం, గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద ఉన్న స్థలంలో రూ.61 లక్షల వ్యయం గల ఏపీసిఆర్డిఏ నిధులతో ఈ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరాలు, పట్టణాల్లో రోజు లక్షల మంది పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ల ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఇప్పటివరకు పట్టణ ప్రాంతాల్లో ఉన్న 207 అన్న క్యాంటీన్ లు పనిచేస్తుండగా, నేడు 62 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకురావటంతో వీటి సంఖ్య 269 కి చేరింది. 207 క్యాంటీన్లద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనం చేస్తుండగా, అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 8.80 కోట్ల మంది క్యాంటీన్లో భోజనం చేయగా సబ్సిడీ కింద కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.243 ఖర్చు చేసింది, ఇప్పుడు ఏర్పాటు చేసే క్యాంటీన్ లపై సబ్సిడీ కింద ఏడాదికి రూ.58 కోట్ల వ్యయం కానుంది. పేదవాడు కడుపునిండా భోజనం చేస్తే చూడలేని గత దగా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేసి పేదవారికి పొట్ట కొట్టింది జగన్ రెడ్డి ప్రభుత్వం. క్యాంటీన్ల ఏర్పాటు మరియు నిర్వహణలో అవినీతి ఉందంటూ వివిధ పత్రికల్లో తప్పుడు ప్రచారాలు చేసి, రాబడి లేని వ్యవస్థను నిర్వహించాల్సిన అవసరం ఏముందని వ్యాఖ్యానించారు గత ప్రభుత్వ పాలకులు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు ఉన్న కూడా కూల్చి వేశారు. ఈ అన్న క్యాంటీన్లకు హరే కృష్ణ ఫౌండేషన్ సంస్థ మరియు అక్షయపాత్ర ఫౌండేషన్ సంస్థలు అల్పాహారం భోజనాన్ని సరఫరా చేస్తున్నాయి, ఈ సంస్థల సేవలను మనం మరువలేం. అదేవిధంగా ఈ క్యాంటీన్ కు స్థలమిచ్చిన శ్రీ బోలె పరమేశ్వరుడు యాదవ్ గారికి మరియు ఈ ఏర్పాట్లను చేసిన ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ గింజపల్లి శివరామ్ ప్రసాద్ గారికి మరియు నాయకులకు , దాతలకు అందినందనలు తెలిపారు. ఈ క్యాంటీన్ ల వల్ల ఎంతోమంది పేద ప్రజలు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, పేద ప్రజలు మరియు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19 నుండి శ్రీవేంకటేశ్వరస్వామి నిత్య హోమ పూజ

**23 నఅష్ట దిగ్బంధన సహిత జీవద్వజస్థంభ పునః ప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేక కార్యక్రమం**

**(కాకతీయ)గుంటూరు సిటీ ఏప్రిల్ 15:** గోరంట్లలోని శ్రీ వెంకటేశ్వరస్వామి (పెద్దగుడి ) దేవాలయంలో 59 అడుగుల జీవధ్వజస్థంభ పునః ప్రతిష్టా, రజతోత్సవ, మహా కుంభాబిషేక వేడుకలు, అష్టబంధన సహిత పద్మావతి ఆండాల్ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారి విగ్ర ప్రతిష్ట జరిగి గత 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయంలో ఈ నెల 19వ తేది నుండి 23వ తేది వరకు ఐదు రోజుల పాటు ఉదయం సాయంత్రం నిత్య హోమ పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కంచర్ల ఆంజనేయులు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల 23వ తేదీ ఉదయం 7:40 నిమిషాలకు జీవద్వాజస్థంభ పునప్రతిష్టా కార్యక్రమం నిర్వహించబడును, అలాగే 9:45 నిమిషాలకు పూర్ణహతి, 10:44 నిమిషాలకు ఆలయ శిఖరాలకు పుణ్యనదీ జలాలతో మహ కుంభాభిషేకము నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సుమారు 60 వేల మంది భక్తులకు మహ గొప్ప అన్న వితరణ ఏర్పాట్లు చేయనున్నట్లు, సాయంత్రం 6:00 గంటలకు శ్రీనివాస కళ్యాణం ఘనంగా ఏర్పాటు చేయనున్నట్లు చైర్మన్ కంచర్ల



ఆంజనేయులు తెలిపారు. ఆలయ కమిటి వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని, భక్తుల సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాటులు పుర్తి చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమశీలో ఆలయ ప్రెసిడెంట్ ఎర్రంశెట్టి వేణు గోపాల్ , ట్రెజరర్ డా దేవరశెట్టి సురేష్, సెక్రెటరీ గజవల్లి శివన్నారాయణ, ఉపాధ్యాక్షులు ఆళ్ల శివారెడ్డి, ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మరో తరానికి టీడీపీ పగ్గాలు

- **లోకేష్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు వెనుక చంద్రబాబు దీర్ఘకాల వ్యూహం**
- **టీడీపీ చరిత్రలో నాయకత్వ మార్పునకు అధికారిక ఆరంభం**



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ కీలక మలుపు తిరిగింది. నారా చంద్రబాబు నాయుడు తన వారసత్వాన్ని స్పష్టంగా ప్రకటిస్తూ, నారా లోకేష్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం ద్వారా పార్టీ భవిష్యత్ దిశను నిర్ణయించే అడుగు వేశారు. ఇది కేవలం పదవి కేటాయింపు కాదు... టీడీపీ చరిత్రలో నాయకత్వ మార్పుకు అధికారిక ఆరంభంగా భావిస్తున్నారు.

**వ్యూహాత్మకంగా బాధ్యతల బదిలీ**

44 ఏళ్ల టీడీపీ చరిత్రలో తొలిసారిగా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని సృష్టించడం వెనుక స్పష్టమైన వ్యూహం కనిపిస్తోంది. పాలనపై దృష్టి కేంద్రీకరించాలనుకున్న చంద్రబాబు, పార్టీ సంస్థాగత వ్యవహారాలను లోకేష్‌కు అప్పగించడం ద్వారా "పవర్ షేరింగ్ మోడల్"ను అమలు చేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

75 ఏళ్ల వయసులోనూ రాజకీయంగా చురుకుగా ఉన్న చంద్రబాబు.. భవిష్యత్తు తరానికి మార్గం సుగమం చేయడంలో ముందడుగు వేశారు.

**పార్టీ కమిటీల్లో లోకేష్ ముద్ర**

లోకేష్ చేతుల్లోకి వచ్చిన తర్వాత పార్టీ నిర్మాణంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. యువత, క్షేత్రస్థాయి కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ కమిటీలను రూపొందించడం ఆయన శైలిని చూపిస్తోంది. "క్షేత్రస్థాయి కార్యకర్తలే నాయకులు" అనే నినాదాన్ని ఆచరణలో పెట్టే ప్రయత్నంగా, సామాన్య నాయకులకు కూడా పొలిట్‌బ్యూరో స్థాయి అవకాశాలు కల్పించడం విశేషం. నారా లోకేష్ యువగళం పాదయాత్రతో సంపాదించిన ప్రజా అనుభవం, మంత్రిగా పొందిన పరిపాలనా అనుభవం.. ఈ రెండూ ఇప్పుడు పార్టీ నాయకత్వంలో ప్రతిఫలిస్తున్నాయి.

**కొత్త తరం -- కొత్త కోర్ టీమ్**

లోకేష్‌కు సన్నిహితులైన నాయకులకు కీలక పదవులు ఇవ్వడం ద్వారా పార్టీ యంత్రాంగంపై పూర్తి పట్టును సాధించాలనే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది.

పాత తరం అనుభవాన్ని గౌరవిస్తూ, కొత్త తరం నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడం ద్వారా సమతుల్య రాజకీయ సమీకరణం ఏర్పడింది. ఈ మార్పులు అంతర్గత విభేదాలు లేకుండా జరగడం కూడా టీడీపీకి ప్లస్‌గా మారింది.

**బీసీ, మహిళలకు పెద్దపీట**

సామాజిక సమీకరణాల పరంగా కూడా ఈ నియామకాలు వ్యూహాత్మకంగా ఉన్నాయి.

రాష్ట్ర కమిటీలో 40 శాతం బీసీలకు ప్రాధాన్యం.. మొత్తం 122 మంది వెనుకబడిన వర్గాల ప్రతినిధులు..

**50 మంది మహిళలకు అవకాశం..**

ఈ కూర్పు ద్వారా టీడీపీ మళ్లీ "బీసీల పార్టీ"గా తన గుర్తింపును బలపరుచుకోవాలని చూస్తోంది.

**2029 లక్ష్యంగా యువ టీం యాక్షన్**

ఈ మొత్తం మార్పులు చూసినప్పుడు, టీడీపీ దృష్టి వచ్చే ఎన్నికలకే కాకుండా 2029పై ఉందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చంద్రబాబు మార్గదర్శకత్వంలో లోకేష్ ఇప్పుడు పార్టీకి ప్రధాన సేనానిగా మారారు. కేడర్ సంక్షేమం, డిజిటల్ నెట్‌వర్కింగ్, గ్రామ స్థాయి బలోపేతం వంటి అంశాలపై ఆయన దృష్టి కేంద్రీకరించారు.

**పుత్రోదయం... ఫలితం ఎలా?**

లోకేష్ ఎదుగుదల టీడీపీకి కొత్త శక్తినిస్తుందా? లేక ఇది కేవలం వారసత్వ రాజకీయాల ముద్రగానే మిగిలిపోతుందా? అన్నది రాబోయే రోజుల్లో ఆయన తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

ఒక విషయం మాత్రం స్పష్టం.. టీడీపీలో నాయకత్వ మార్పు ప్రారంభమైంది. ఇప్పుడు ఆ మార్పు ఎంత సక్సెస్ అవుతుందన్నదే అసలు పరీక్ష.

# ఫలితం.. కోల్పోవద్దు ఆత్మవిశ్వాసం

**పరీక్షలు జీవితాన్ని నిర్ణయించవు: నిపుణుల సూచనలు**

పరీక్షలు, ఫలితాలు కేవలం విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేసే ప్రక్రియ మాత్రమేనని, అవి వ్యక్తిత్వాన్ని, భవిష్యత్తును నిర్ణయించేవి కావని నిపుణులు సూచిస్తున్నారు. ఆశించిన ఫలితం రాకపోయినా జీవితం ముగిసిపోయినట్లు భావించకూడదని హెచ్చరిస్తున్నారు.

మార్కుల వేటలో పడి విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. 'కెరటం నాకు ఆదర్శం.. లేచి పడుతున్నందుకు కాదు, పడినా లేస్తున్నందుకు..' అనే స్వామి వివేకానంద సూక్తిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు.

తల్లిదండ్రుల పాత్ర కీలకం : ఫలితాల సమయంలో విద్యార్థుల కంటే తల్లిదండ్రులపైనే ఎక్కువ బాధ్యత ఉంటుందని నిపుణులు పేర్కొన్నారు. పిల్లలపై ఒత్తిడి పెంచే విధంగా మాట్లాడకూడదని, ఇతరులతో పోల్చడం మానుకోవాలని సూచించారు. మార్కులనే పరువు ప్రతిష్ఠగా భావించడం సరైంది కాదన్నారు.

ఓటమి ఓ పాఠం : ప్రతి ఓటమి కొత్త పాఠాన్ని నేర్పుతుందని, విజయానికి దారితీస్తుందని నిపుణులు వివరించారు. పరీక్షల్లో ఆశించిన ఫలితం రాకపోయినా మరో మార్గంలో రాణించే అవకాశాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు.

విస్తృత అవకాశాలు : ప్రస్తుతం సమాజంలో ఇంజినీరింగ్, మెడిసిన్ మాత్రమే కాకుండా అనేక కొత్త కోర్సులు, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న రంగాన్ని గుర్తించి ముందుకు సాగాలని సూచించారు.

నిరాశకు దూరంగా ఉండాలి : ఆశించిన ఫలితాలు రాకపోతే నిరాశ, నిస్పృహలకు లోనుకావాల్సిన అవసరం లేదని, విఫలమైన చోటే విజయానికి దారులు వెతుక్కోవాలని నిపుణులు సూచించారు. ఉత్తమ ఫలితాలకు ఉప్పొంగడం, తక్కువ ఫలితాలకు నిరాశ చెందడం సరికాదన్నారు.

# కాకతీయ అమరావతి

గురువారం ఏప్రిల్ 16-4-2026













## వెల్దుర్తి మండలంలో విద్యార్థుల నమోదు పెంపుకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం




గుంటూరు ఏప్రిల్ 15 (కాకతీయ) వెల్దుర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు కోసం రేపటి నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి ఎండీ ఖాసీం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ 2025 నియామకాల ద్వారా వెల్దుర్తి మండలానికి అనేక మంది ఉపాధ్యాయులు నియమించబడినట్టు తెలిపారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీల సహకారంతో తమ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఉన్న అంగన్వాడీ పిల్లలు, డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ కిడ్స్ కార్యక్రమం, ఉచిత పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించి, వారిలో చైతన్యం కల్పించాలని అన్నారు. దీంతో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్షల మార్కులు, హాజరు వివరాలను హోలిస్టిక్ కార్డులో నమోదు చేసి, తల్లిదండ్రులకు అందజేసి వారి సంతకంతో తిరిగి సేకరించాలని ఆదేశించారు. తీవ్ర ఎండల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పాఠశాలల్లో విద్యార్థులకు తగిన మంచినీటి సదుపాయాలు కల్పించాలని, ఈ విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని మండల విద్యాశాఖ అధికారి ఎండీ ఖాసీం స్పష్టం చేశారు.

## పార్టీలోని పెద్ద పదవి ఇప్పుడు లోకేష్ సొంతం

ఏపీలో అధికార కూటమికి సారథ్యం వహిస్తున్న తెలుగు దేశం పార్టీ (టీడీపీ)లో బుధవారం ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఓ కొత్త పదవిని ప్రకటించిన పార్టీ అధిష్ఠానం ఆ పదవిని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న మంత్రి నారా లోకేశ్ కు అప్పగించింది. ఈ మేరకు పార్టీ నుంచి ఓ కీలక ప్రకటన వెలువడింది. పార్టీలో కొత్తగా కార్యనిర్వాహక అధ్యక్ష (వర్కింగ్ ప్రెసిడెంట్) పదవిని ప్రకటించిన పార్టీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు... ఆ పదవిని తన కుమారుడు, తన కేబినెట్ లో కీలక మంత్రిగా కొనసాగుతున్న నారా లోకేశ్ కు అప్పగించారు. నారా లోకేశ్ ప్రస్తుతం పార్టీలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శితో పాటుగా పార్టీ సంక్షేమ నిధి సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న లోకేశ్... 2024 ఎన్నికల్లో పార్టీని విజయపథాన నడిపించారు. చంద్రబాబును జగన్ సర్కారు అరెస్టు చేసి జైలులో పెట్టినా... ధైర్యం కోల్పోని లోకేశ్... జగన్ సర్కారుపై న్యాయ పోరాటం చేశారు. జగన్ సర్కారు సాగిస్తున్న దౌర్జన్యకాండ పాలతో చెల్లాచెదురు అయిన పార్టీ కేడర్ ను ఒక్కదరికి చేర్చడంలో ఆయన సఫలీకృతులయ్యారు. మొత్తంగా పార్టీలో తిరుగులేని నేతగా ఓ స్పెషల్ ఇమేజీని ఆయన సంపాదించకున్నారు. చంద్రబాబు తర్వాత పార్టీ అధ్యక్షుడిగా నారా లోకేశేనన్న వాదనలు బలంగా వినిపించాయి. లోకేశ్ ను కాదనే నేత దాదాపుగా పార్టీలో ఏ ఒక్కరూ లేరని చెప్పాలి. ఇదేదో చంద్రబాబు కుమారుడిగా కాకుండా పార్టీ పటిష్టత కోసం, పార్టీ కార్యకర్తలకు అండాదండగా నిలిచి మరీ లోకేశ్ ఈ ఇమేజీని సంపాదించుకున్నారని చెప్పాలి.



























## బలవంతపు భూసేకరణ ఆపకపోతే ఉద్యమం ఉధృతం: వికారాబాద్‌లో కల్వకుంట్ల కవిత గర్జన

పారిశ్రామికీకరణ పేరుతో పరిగి ప్రాంత రైతుల నుంచి బలవంతంగా సాగు భూములను లాక్కుంటున్నారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యక్ష పోరాటానికి దిగారు. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం వద్ద వందలాది మంది రైతులతో కలిసి ఆమె భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, భూసేకరణ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాతల కాలం నాటి సారవంతమైన భూములను నమ్ముకుని బతుకుతున్న అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని కవిత ఈ సందర్భంగా మండిపడ్డారు. రైతుల సమ్మతి లేకుండా ఏ ఒక్క ఎకరా భూమిని తీసుకోవడానికి వీల్లేదని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పారిశ్రామికీకరణ ముసుగులో భూసేకరణకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కవిత పిలుపుతో ఈ ఆందోళనలో స్థానిక నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వికారాబాద్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. కవిత రాకతో ఈ భూపోరాటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

## ట్రంప్ ఆంక్షలు ముగియడానికి ముందు భారత్‌కు పెద్ద ఎత్తున ఇరాన్ చమురు

**దాదాపు 4 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు రాక**

**పారాదీప్, సిక్కాలలో చమురు అన్‌లోడింగ్**

**ఇరాన్‌పై ఆంక్షల ఎత్తివేత గడువు త్వరలో ముగింపు**




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ఇరాన్ నుంచి భారత్‌కు దాదాపు 4 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు వచ్చింది. సుమారు ఏడేళ్ల తర్వాత ఇరాన్ నుంచి భారత్ చమురును కొనుగోలు చేస్తోంది. యుద్ధం నేపథ్యంలో ఇరాన్ చమురుపై ఉన్న ఆంక్షలను అమెరికా ఇటీవల తాత్కాలికంగా ఎత్తివేసింది. ఈ నెల 19న గడువు ముగియనుండగా, దీనిని పొడిగించేది లేదని అమెరికా స్పష్టం చేసింది. ట్రంప్ ప్రభుత్వం ఇరాన్ చమురుపై విధించిన గడువు ఈ వారాంతంలో ముగియనున్నందున, భారత్ వ్యూహాత్మకంగా అంతకుముందే టెహ్రాన్ నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది. ఫిబ్రవరి చివరలో ప్రారంభమైన యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రపంచ ఇంధన కొరత, ధరల స్థిరీకరణ కోసం అమెరికా రష్యా, ఇరాన్ ముడి చమురు కొనుగోళ్లకు తాత్కాలికంగా అనుమతించింది. దీనితో ఇరాన్ నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్ చమురుతో నిండిన అతిపెద్ద ముడి చమురు రవాణా నౌక 'జయ' ఇప్పటికే భారత తూర్పు తీరంలోని పారాదీప్ వద్ద సరుకును దింపుతోంది. మరో చమురు నౌక 'ఫెలిసిటీ' పశ్చిమ తీరంలోని సిక్కాలో చమురును అన్‌లోడ్ చేస్తోంది. ఈ రెండు నౌకల్లో 2 మిలియన్ బ్యారెళ్ల చమురు చొప్పున వచ్చింది. భారతదేశం అవసరాల కోసం ఇరాన్ నుంచి ముడి చమురును సేకరిస్తామని ఈ నెల ప్రారంభంలో భారత్ తెలిపింది. ఇదిలా ఉండగా, ఇరాన్‌లోని ఖర్గ్‌లో ముడి చమురు నింపుకున్న 'డెర్యా' నౌక భారతదేశ పశ్చిమ తీరంలో నిలిచి ఉంది. అయితే ఏ రేవుకు వెళ్లాలన్నదానిపై ఈ నౌక తదుపరి ఆదేశాల కోసం వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది.

## డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టం చేసింది: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

డీలిమిటేషన్ బిల్లుతో తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల విమర్శలపై బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వాలే చట్టాలు తెచ్చాయని అన్నారు. 1972లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల నాడు ఆంధ్రప్రదేశ్‌లో ఒక లోక్ సభ సీటు తగ్గిందని గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు వస్తాయని, డీలిమిటేషన్ తర్వాత అయితే 270కి పైగా సీట్లు వస్తాయని తెలిపారు.

## రామాలయ నిర్మాణానికి కోటి రూపాయల విరాళాలు: ఆకివీడు ఆలయంపై రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలు

- **అన్ని రకాల అనుమతులతో ఆకివీడు రామాలయాన్ని వైభవంగా నిర్మిస్తామన్న రఘురామ**
- **ఇక్కడ పురాతన రామాలయం ఉందనే విషయం తనకు సాక్షి ద్వారానే తెలిసిందని వెల్లడి**
- **కల్వరి టెంపుల్ వంటి వారు ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని ఆరోపణ**



పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ పునర్నిర్మాణం కోసం భక్తుల నుంచి కోటి రూపాయల విరాళాలు సమకూరాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వెల్లడించారు. ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి హైకోర్టులో జరుగుతున్న విచారణపై ఆయన ఈరోజు స్పందించారు. త్వరలోనే అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో అత్యంత వైభవంగా ఆలయాన్ని నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆకివీడులో పురాతన రామాలయం ఉందనే విషయం సాక్షి మీడియా కథనాల ద్వారానే తనకు మొదట తెలిసిందని, అయితే అక్కడకు వెళ్లినప్పుడు తనపై దాడి చేయించారని రఘురామ ఆరోపించారు. అనుమతి లేకుండా ఆలయం నిర్మిస్తున్నారని న్యాయవాది జడా శ్రవణ్ మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారని, దీనిపై నేడు విచారణ జరిగిందని తెలిపారు. ఆలయం, మసీదు లేదా చర్చి.. ఏదైనా సరే జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరని, చట్టబద్ధంగానే రామాలయ నిర్మాణం చేపడతామని కోర్టుకు విన్నవించినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణానికి నిబంధనలు గుర్తు చేస్తున్నారని, కానీ కొందరు నిర్వహిస్తున్న చర్చిలకు మాత్రం ఎటువంటి అనుమతులు లేవని రఘురామ ఆరోపించారు. తాడేపల్లిగూడెంలో మీటింగ్ హాల్ పేరుతో అనుమతి తీసుకుని చర్చిగా మార్చారని, దీనిపై అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందన లేదని మండిపడ్డారు. నంబూరు వద్ద ఉన్న కల్వరి టెంపుల్‌తో సహా పలు ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని, ఇలాంటి అక్రమ నిర్మాణాలపై అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పాకిస్థాన్‌కు అప్పులోళ్ల బాధ... వెంటబడుతున్న గల్ఫ్ దేశాలు!

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌కు మిత్ర దేశాల నుంచి కూడా ఒత్తిడి పెరుగుతోంది. ముఖ్యంగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తమకు చెల్లించాల్సిన 3 బిలియన్ డాలర్ల రుణాన్ని పునరుద్ధరించేందుకు (రోలోవర్) నిరాకరించింది. గడువు ముగిసిన ఈ అప్పును వెంటనే తిరిగి చెల్లించాల్సిందేనని ఇటీవలే హెచ్చరించడం తెలిసిందే. అదేబాటలో పలు ఇతర దేశాలు కూడా పాక్ ను అప్పులు చెల్లించాలని వెంటబడుతున్నాయి. ఈ పరిణామాలతో ఇస్లామాబాద్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. అనేక సంవత్సరాలుగా గల్ఫ్ దేశాలు, చైనా వంటివి పాకిస్థాన్‌కు అండగా నిలుస్తున్నా, ఇప్పుడు వాటి సహనం నశిస్తున్నట్లు ఈ పరిణామం సూచిస్తోంది. దశాబ్దాలుగా పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ఐఎంఎఫ్ బెయిలవుట్లు, గల్ఫ్ దేశాల డిపాజిట్లు, చైనా రుణాలపైనే ఆధారపడి నడుస్తోంది. ఒక్క చైనాకే పాక్ 25 బిలియన్ డాలర్లకు పైగా బకాయిపడి ఉంది. అయితే, ఈ స్నేహపూర్వక సాయం పాకిస్థాన్‌ను స్వయం సమృద్ధి దిశగా నడిపించలేకపోయిందని 'ఖల్సా వాక్స్' న్యూస్ పోర్టల్ తన కథనంలో విశ్లేషించింది. ప్రభుత్వ రంగంలో అవినీతి, బలహీనమైన పన్నుల వ్యవస్థ, ఇంధన రంగంలో పేరుకుపోయిన అప్పులు, రాజకీయ నాయకుల స్వప్రయోజనాలే దేశాన్ని ఈ దుస్థితికి తెచ్చాయని ఆ కథనం పేర్కొంది. మరోవైపు, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి మరిన్ని నిధులు పొందేందుకు పాక్ ప్రయత్నిస్తున్నా, ఆ సంస్థ విధించిన షరతులను నెరవేర్చడంలో విఫలమవుతోంది. డీజిల్‌పై సబ్సిడీని తొలగించాలని ఐఎంఎఫ్ స్పష్టం చేయగా, పాక్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పెట్రోల్‌పై పన్ను తగ్గించి నిబంధనలను ఉల్లంఘించింది.

## ఇంటర్ ఫలితాల్లో "విజ్ఞాన్" ప్రభంజనం





ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ బుధవారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విద్యా శాఖ విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు ఎం. శ్రీవాణి (991), ఎం. హరిత (990), టీ. సాహితి (990), జీ. యశ్వంత్ (989), ఆర్. సాయి చరణ్ రెడ్డి (989), ఎస్‌డీ మహమ్మద్ అష్రఫ్ (989), ఎన్. వంశీ క్రిష్ణారెడ్డి (988), వై. విష్ణు (988), ఈ. వీరాంజనేయులు (988), టీడీఎస్ఎన్‌పీ లక్ష్మణ్ నారాయణ (988), జీ. మాధురి (988), గల్లా శిరీష (988), బీ. దివ్య సువర్చల (988), డీఆర్వీ నాగ సురేఖ (988), డీ. శ్రీ విద్య (988), పీ. పూజిత (987), ఆర్. మహేశ్వరి (987), ఎస్‌కే సమీర (986), వీ. నిక్షిత (986), ఎస్. అమూల్య (986), బీ.కోమలి (985), ఎంవీ అమృత వర్షిణి (985), పీ. వర్షిణి (985), కే. శ్రీ నిఖిల (988) మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో జీ. రాకేష్ (466), ఎం. ఫణేష్ చౌదరి (466), ఎన్‌వీఏ క్రిష్ణ అభిరామ్ (465), సీహెచ్ పూర్ణ అభయ్ కౌశిక్ (465), పీ. వీర వెంకట గణేష్ (465), ఆర్. సాయి క్రిష్ణ (465), ధూళిపాళ్ల గీత లహరి (465), ముప్పరాజు ప్రసన్న లక్ష్మి (465), నవులూరి క్రిష్ణవేణి (465), ఎస్‌కే సహిర (464), వెంగిశెట్టి రంజని (464), బీ. బిందు లక్ష్మి శారద (464), చేరెడ్డి శ్రావణి (464), జీ. ప్రియ సాత్విక (464), గోనుగుంట్ల లక్ష్మీ మహేశ్వరి (464), కందుకూరి కార్తీక (464) మార్కులు సాధించారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన విద్యాబోధన వల్లనే అన్ని పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధిస్తున్నారని వెల్లడించారు. 49 ఏళ్లకుపైగా అనుభవం, అవగాహనతో తాము విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. వడ్లమూడి, గుంటూరు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహనరావు, వై.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ ఆవరణతో పాటుగా కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఐ. ఏ.ఎస్.





**భట్టిప్రోలు కాకతీయ ఏప్రిల్ 15 :** సచివాలయ ఆవరణ తో పాటు గా కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం వేమూరు నియోజకవర్గం, స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి యల్.ప్రభాకర్ రావు, ఆర్డీఓ బి.శ్రీదేవి లతో కలసి భట్టిప్రోలు మండల కేంద్రంలోని, గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఆవరణ తో పాటు గా కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు. గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.సచివాలయము ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. సచివాలయ పరిధిలో ప్రభుత్వ భూమి ఎంత ఉందని, బర్రెల గ్రౌండ్ కు ఎంత భూమి ఉందని, దేవాలయాలకు సంబంధించి ఎంత భూమి ఉందని వంటి పూర్తి వివరాలు తెలిసే విధంగా మ్యాప్ చేయాలని వి ఆర్ ఓ ను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరును, బయోమెట్రిక్ హాజరు పట్టికను మరియు ఇతర సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్స్ ను కలెక్టర్ పరిశీలించి సిబ్బంది పలు చుచనాలు జారీచేశారు. సచివాలయంలో ఎన్ని కంప్యూటర్లు,ప్రింటర్లు, స్కానరు బయోమెట్రిక్ డివైడర్స్, పింగర్ ప్రింటర్, లామినేషన్,వెబ్ కెమెరా వంటివి ఉన్నాయిని పంచాయతీ సెక్రటరీ ని అడిగి తెలుసుకున్నారు.ఈ సచివాలయంలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడగా పంచాయతీ కార్యదర్శి,ఏ యన్ యం రెండు పోస్టులు కాలిగా ఉన్నాయని ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి కలెక్టర్ కు తెలియజేసారు. జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి తహశీల్దార్ వెంకటేశ్వర్లు,యం పిడిఓ వెంకటరమణ,ఇంచార్జి పంచాయతీ సెక్రటరీ, వి ఆర్ ఓ,సర్వేయర్ సచివాలయా సిబ్బంది రైతులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి






### డి.యం.పల్లి యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన.

**బాపట్ల కాకతీయ (ఏప్రియల్ 14):** ప్రపంచ మేధావి విజ్ఞాన గని సామాజిక సమానత్వ న్యాయ సాధకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దగ్గుమల్లి వారి పాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం డి.యం.పల్లి యూత్ గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు గుండె సంబంధిత వ్యాధులు, జనరల్ మెడిసిన్, నరాములకు సంబంధించిన వ్యాధులు ఆర్థోపెటిక్, ఊపిరితిత్తులు, కిడ్నీ, కంటి, దంతములకు, సంబంధిత వ్యాధులకు సంబంధించి ప్రముఖ స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలను సలహాలతో పాటు ఉచితంగా సుమారు 250 మందికి మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరదల మహేష్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితంలో ఎదురైన కష్టాలు అంబేద్కర్ ను వెనక్కు నెట్టలేదని పేర్కొన్నారు. చదువుపై తనకున్న శ్రద్ధతో, ఆసక్తితో, పట్టుదలతో విద్యావంతుడిగా ఎదిగారని తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సమానత్వం ఉంది అంటే అది అంబేద్కర్ కృషి ఫలితమేనని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు అని చెప్పిన ఆయన మాటలను గుర్తుంచుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని కోరారు. ముఖ్యంగా ఆయన చెప్పిన పే బ్యాక్ టు ది సొసైటీ నినాదాన్ని ప్రతి మారుమూల గ్రామంలోని ప్రతి యువతలో స్ఫూర్తి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో సామాజిక శ్రేయస్సును కాంక్షిస్తూ సమాజానికి మేలు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కిమ్స్ శికర హాస్పిటల్, వాసన్ ఐ కేర్, వారాహి డెంటల్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్ మరియు డి.ఎం.పల్లి యూత్ పాల్గొన్నారు.

## కల్తీ నూనె వాడితే క్యాన్సర్ ముప్పు!

### పాత గుంటూరు రైతు బజార్లో వినియోగదారుల అవగాహన సదస్సు

**గుంటూరు (సిటీ), ఏప్రిల్ 15:** తినే నూనెల్లో జరుగుతున్న కల్తీల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యత లేని నూనెలు వాడటం వల్ల ప్రాణాంతక క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుంటూరు జిల్లా ఫుడ్ విజిలెన్స్ కమిటీ హెచ్చరించింది. బుధవారం పాత గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్ సమీపంలోని రైతు బజార్లో తినే నూనెల్లో కల్తీ - నూనెలో దాగిన విషయం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఫుడ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ చదలవాడ హరిబాబు మాట్లాడుతూ, వ్యాపారులు అక్రమ లాభాల కోసం తక్కువ నాణ్యత గల రసాయనాలను, మినరల్ ఆయిల్స్‌ను వంట నూనెల్లో కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార నియంత్రణ శాఖ వద్ద ఉండే TPC (Total Polar Compounds) మీటర్ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. బాండీలోని నూనెను పరీక్షించినప్పుడు మీటర్ రీడింగ్ 25 వరకు ఉంటే సురక్షితమని, అదే 28 దాటితే ఆ నూనె విషతుల్యంగా మారి క్యాన్సర్‌కు దారితీస్తుందని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు బీరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇంట్లోనే చేసుకునే ప్రాథమిక పరీక్షల ద్వారా కల్తీని గుర్తించవచ్చన్నారు. నూనెను ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు అసాధారణంగా గట్టిపడినా లేదా వింత వాసన వచ్చినా అటువంటి నూనెలను వాడకూడదని సూచించారు. మరో సభ్యురాలు గాయకోటి బేబీ సరోజినీ మాట్లాడుతూ, నూనె రంగును చూసి ప్రాథమికంగా గుర్తించవచ్చని, అయితే ఖచ్చితమైన నిర్ధారణ కోసం ప్రభుత్వ ల్యాబ్ పరీక్షలే మేలని తెలిపారు. మునిపల్లి కవిత మాట్లాడుతూ, వినియోగదారులు ఎల్లప్పుడూ FSSAI గుర్తింపు ఉన్న సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే కొనాలని,




కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని కోరారు. ఏదైనా అనుమానం వస్తే FSSAI టోల్ ఫ్రీ నంబర్ 1800-112-100 కు ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బజారు ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న, పలువురు వినియోగదారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## భారతీయ అత్తింటి వారిపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రశంసలు

**తన మామగారు అమెరికా ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారన్న వాన్స్**

**ఆయనను చూసి తాను గర్విస్తున్నానని వ్యాఖ్య**

**అమెరికా పౌరసత్వం అంటే దేశ ప్రయోజనాలకు కట్టుబడి ఉండటమేనని ఉద్ఘాటన**



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భారతీయ అత్తింటి కుటుంబంపై ప్రశంసల వర్షం కురిపించారు. జార్జియా యూనివర్సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... అమెరికాను సుసంపన్నం చేయడంలో వలసదారులు పోషిస్తున్న పాత్రను కొనియాడారు. ముఖ్యంగా భారత్ నుండి వచ్చి ఇక్కడి పౌరసత్వం పొందిన తన మామగారు, అమెరికా ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యతనిచ్చారని, ఆయనను చూసి తాను గర్విస్తున్నానని పేర్కొన్నారు. వలసదారులు ఈ దేశానికి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూనే, ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠినమైన నియంత్రణ ఉండాలనే అభిప్రాయాన్ని ఆయన సమర్థించారు. ఈ సందర్భంగా హెచ్-1బీ వీసా వ్యవస్థలో జరుగుతున్న మోసాల గురించి వాన్స్ ప్రస్తావించారు. గ్రీన్‌కార్డుల కోసం భారత సంతతి వ్యక్తులు ఎదురుచూస్తున్న సుదీర్ఘ నిరీక్షణపై స్పందిస్తూ... అమెరికా పౌరసత్వం అంటే దేశ ప్రయోజనాలకు కట్టుబడి ఉండటమేనని స్పష్టం చేశారు. జేడీ వాన్స్ భార్య ఉషా చిలుకూరి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాకు చెందిన తెలుగు కుటుంబానికి చెందినవారన్న సంగతి తెలిసిందే. ఆమె తల్లిదండ్రులు 1980ల్లోనే అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. మరోవైపు, ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల పరిష్కారంపై కూడా వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న అపనమ్మకం రాత్రికి రాత్రే తొలగిపోదని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఇరాన్ ప్రతినిధులు ఒప్పందం కోసం ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా మరోసారి శాంతి చర్చలు జరగనున్నాయని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో, ఈ నెల 21న ముగియనున్న కాల్పుల విరమణ గడువులోపు ఒక శాశ్వత పరిష్కారం లభిస్తుందని అమెరికా ప్రభుత్వం భావిస్తోంది.

## డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు: ఎమ్మెల్సీ అనంతబాబు భార్యకు కోర్టులో చుక్కెదురు

**తన పేరును నిందితుల జాబితా నుంచి తొలగించాలంటూ లక్ష్మీదుర్గ పిటిషన్**

**సిట్ ఆధారాలను పరిశీలించిన కోర్టు**

**కేసు నుంచి ఆమెను తప్పించడం సాధ్యం కాదని స్పష్టీకరణ**



ఏపీ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తన పేరును నిందితుల జాబితా నుంచి తొలగించాలంటూ ఆమె దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను రాజమండ్రిలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో లక్ష్మీదుర్గ ప్రమేయంపై సిట్ సేకరించిన ప్రాథమిక ఆధారాలను న్యాయస్థానం క్షుణ్ణంగా పరిశీలించింది. హత్య జరిగిన అనంతరం సాక్ష్యాధారాలను మాయం చేయడంలోనూ, మృతదేహాన్ని తరలించిన వాహనంలో ఆమె స్వయంగా ఉన్నట్లు ప్రాసిక్యూషన్ బలమైన ఆధారాలను కోర్టు ముందు ఉంచింది. ఈ క్రమంలో ఆమెను ఏ2 నిందితురాలిగా చేర్చడం సరైనదేనని అభిప్రాయపడిన కోర్టు, దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ప్రస్తుతం ఆమెను కేసు నుంచి తప్పించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. మరోవైపు, తన భార్య అమాయకురాలని, రాజకీయ కక్షతోనే ఆమెను ఈ కేసులో ఇరికించారని అనంతబాబు వాదించినప్పటికీ న్యాయస్థానం దానికి అంగీకరించలేదు. నిందితుల తరపు వాదనలను తోసిపుచ్చుతూ, కేసు పూర్వాపరాలను బట్టి విచారణ కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పింది. తాజా తీర్పుతో ఈ కేసులో అనంతబాబు కుటుంబానికి ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు తగ్గుముఖం... భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ఇరాన్‌తో వివాదం ముగింపు దశకు వస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడంతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. దీంతో మార్కెట్లో కొనుగోళ్ల జోరు కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,264 పాయింట్లు లాభపడి 78,111.24 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.65 పాయింట్లు పెరిగి 24,231.30 వద్ద ముగిసింది. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో ఇన్వెస్టర్ల సంపద రూ.10 లక్షల కోట్ల మేర పెరిగింది. ఈ ర్యాలీ కేవలం హెవీవెయిట్ షేర్లకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ప్రధాన సూచీలను మించి రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 2.20 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 2.35 శాతం మేర లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, నిర్మాణ రంగ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీ, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీ మాత్రం వెనుకబడింది. సాంకేతిక విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 24,300-24,400 స్థాయిలు కీలక నిరోధక జోన్‌గా ఉన్నాయి. ఈ స్థాయిని నిఫ్టీ బలంగా దాటితే 24,800-25,000 వైపు ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిందకు వస్తే, 24,000 వద్ద తక్షణ మద్దతు ఉండగా, 23,900-23,800 మధ్య బలమైన మద్దతు లభించవచ్చని తెలిపారు. మరోవైపు, అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో రూపాయి కూడా బలపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.36 వద్ద ట్రేడ్ అయింది. గత రెండు రోజులుగా ముడిచమురు ధరలు తగ్గడం రూపాయికి కలిసివచ్చింది. బ్యారెల్ ధర 94-95 డాలర్ల శ్రేణికి దిగిరావడంతో భారత్ దిగుమతుల బిల్లుపై ఒత్తిడి తగ్గింది.

# కాకతీయ
## పల్నాడు

7

16 గురువారం ఏప్రిల్ 2026


# పేదల ఆకలి తీర్చడమే కూటమి ధ్యేయం!



### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా...

**సింగరాయకొండ, ఏప్రిల్ 15 కాకతీయ:** పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం సింగరాయకొండ ప్రభుత్వ వైద్యశాల ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ భవనాన్ని మంత్రి స్వామి చేతుల మీదుగా ప్రారంభించి కార్మికులకు, యాజకులకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్ పై విషం చిమ్మిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మండల తెలుగుదేశం పార్టీ నాయకు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాచకులు, కార్మికులు ఐదు రూపాయల భోజనాన్ని స్వీకరించి ఆనంధం వ్యక్తం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణవేణి విద్యాసంస్థల మార్కుల ప్రభంజనం...




**మాచర్ల కాకతీయ ఏప్రిల్ 15:** ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థిని కాకర్ల.దేవి నాగలక్ష్మి దుర్గ 470 కి 467 మార్కులు సాధించి పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానాన్ని 470 కి 461 మార్కులతో తాటిపత్రి శ్రీవల్లి కైవసం చేసుకుంది... అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థి పఠాన్ జహీర్ ఖాన్ 1000 మార్కులకు 988 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అలాగే 1000 కి 981 మార్కులతో షేక్. షాజియా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది... అలాగే సీఈసీ గ్రూప్ నందు ప్రథమ సంవత్సరం షేక్ షబీనా 500 కి 484 మరియు ద్వితీయ సంవత్సరం నందు జంగా లక్ష్మీ ప్రసన్న 1000 కి 912 సాధించి పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అన్ని గ్రూప్స్ నందు ప్రథమ సంవత్సరం నందు 400 కి పైగా సాధించి విద్యార్థులు 82. రెండవ సంవత్సరం నందు 900 పైన సాధించిన విద్యార్థులు 42 మంది.ఈ అద్భుతమైన మార్కులు సాధించి విద్యార్థులను అభినదించిన కళాశాల ప్రిన్సిపాల్ యనమదల. వెంకట్రామయ్య, డైరెక్టర్స్ గుమ్మడి సుబ్బారావు, చిక్కాల శ్రీనివాసరావు అధ్యాపక బృందం ఈ మార్కులు సాధించడానికి ఎంతో కృషి చేశారు ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి స్థానంలో నిలిచిన కృష్ణవేణి జూనియర్ కాలేజీని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు

## చెన్నకేశవుని సేవలో శోభారాణి..!



**మాచర్ల కాకతీయ ఏప్రిల్ 15** మాచర్ల పట్టణంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి జూలకంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం ఆలయంలో జరిగిన 16 రోజుల పండుగ ఉత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన శోభారాణికి ఆలయ కమిటీ చైర్మన్ కొమెర అనంతరాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, యనముల కేశవరెడ్డి, కొమర దుర్గారావు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో గీతమ్స్ మహిళా జూనియర్ కళాశాల విజయభేరి



**కాకతీయ వినుకొండ :** ఇంటర్మీడియట్ ఫలితాలలో గీతమ్స్ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత విజయాన్ని సాధించారు. పట్టణంలోని కాలువ కట్ట రోడ్డులో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్ ప్రసూన కీర్తన 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించింది. ఎస్ జితేంద్ర ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 458 మార్కులు సాధించగా, డి జ్యోతి బైపిసి విభాగంలో 450 మార్కులకు గాను 431 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వై అంజన మహాలక్ష్మి ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించగా బైపీసీ విభాగంలో ఎం యమునా 1000 మార్కులకు గాను 969 మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో 450 కి పైగా మార్కులు సాధించిన వారు 15 మంది కాగా ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 900 కు పైగా సాధించిన వారు 12 మంది విజయం సాధించటం జరిగిందన్నారు. 92% శాతం ఉత్తీర్ణత సాధించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించడం జరిగింది.

## అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు.



**అమరావతి ఏప్రిల్ 15** అఖండ సూర్య పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో కార్మికులతో కలిసి అన్నక్యాంటీన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ప్రారంభించారు.అన్న క్యాంటీన్ ప్రారంభం అనంతరం పేదలకు స్వయంగా భోజనం వడ్డించారు.లబ్ధిదారులతో మాట్లాడుతూ అన్న క్యాంటీన్‌లోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.2024లో కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 207 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని సి.ఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మరో 62 అన్న కాంటీన్లను ప్రారంభిస్తామని, దింతోరాష్ట్రంలో 269 పెరిగిన అన్న క్యాంటీన్ల సంఖ్య పెరిగాయి. త్వరలో మరో 5 అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని నిర్ణయించామని, గడచిన 21 నెలల్లో 8.80 కోట్ల భోజనాలను పేదలకు అందించిన అన్న క్యాంటీలో ప్రతీ రోజూ ఒక్కో అన్న క్యాంటీన్ లో సగటున 1013 మందికి భోజన సదుపాయం కలుగుతుందని,రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో పేదలకు భోజన వసతి కోసం రూ.243 కోట్లు వెచ్చించిన ప్రభుత్వం పరాయిస్తుందని సీఎం అన్నారు.

## నారా లోకేష్ నాయకత్వం.. పార్టీ ఉజ్వల భవిష్యత్తుకు సంకేతం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**కాకతీయ వినుకొండ:** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టడం పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు అని, ఇది సరికొత్త చరిత్రకు నాంది అని లోకేష్ కు వినుకొండ నియోజకవర్గ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తల తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నందమూరి తారకరామారావు వారసత్వం, చంద్రబాబు నాయుడు రాజకీయ పాఠశాలలో పెరిగిన లోకేష్, తన స్వయంకృషితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. 'యువగళం' పాదయాత్ర ద్వారా కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు 3200 కిలోమీటర్లు నడిచి, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని గుర్తుచేశారు. గతంలో ఓడిపోయిన మళ్లీ మంగళగిరి నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో 91,413 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించాడన్నారు. పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించడం చంద్రబాబు నాయుడు ఆదర్శవంత పాలనకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి ఎక్కువ పెట్టుబడులను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చాలనే స్పష్టమైన 2047 విజన్‌తో ఆయన ముందుకు సాగుతున్నారని చెప్పారు. పార్టీని డిజిటల్‌గా బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అటు ప్రభుత్వం, ఇటు పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం ఆయనకు ఉందన్నారు. కార్యకర్తల మనోభావాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, వినుకొండ కొండకు ఘాట్ రోడ్డు నిర్మాణం, కొండపై వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం, మరియు గిరి ప్రదక్షణ రోడ్డు 20 రోజుల్లో తారు రోడ్డు నిర్మిస్తామని అన్నారు రానున్న రెండు సంవత్సరాలు 240 కోట్లతో. పట్టణంలోని శాశ్వత మంచినీటి పథకం ద్వారా ప్రతిరోజు మంచినీళ్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు పట్టణంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా హనుమాన్ నగర్లో రెండు 17వ వార్డులో ఒకటి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామని, 'జలధార' కార్యక్రమం ద్వారా నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## కూటమి రాజ్యసభ అభ్యర్థులుగా తెరపైకి కొత్త పేర్లు .. !

వచ్చేనెలలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై కూటమి పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. మొత్తం నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, ఆ నాలుగు కూటమికే దక్కనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎంపికపై తీవ్రమైన కసరత్తు జరుగుతోందని అంటున్నారు. కూటమిలోని మూడు పార్టీలు ఈ నాలుగు స్థానాలను పంచుకోవాలని భావిస్తుండగా, సంఖ్యాబలం ప్రకారం టీడీపీకి రెండు, బీజేపీ, జనసేనకు చెరో రాజ్యసభ స్థానం కేటాయించాలని చర్చలు సాగుతున్నాయని అంటున్నారు. అయితే ఇప్పటికే బీజేపీకి రెండు సార్లు అవకాశం వచ్చినందున తమకు ఈ సారి మూడు స్థానాలు ఇవ్వాలని టీడీపీ ప్రతిపాదిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఈ చర్చలు ఇలా కొనసాగుతున్న సమయంలోనే అభ్యర్థుల ఎంపికపై కొత్త పేర్లు తెరపైకి వచ్చాయనే ప్రచారం ఊపందుకుంది. కూటమి కోటాలో రాజ్యసభ స్థానాలను చాలా మంది నేతలు ఆశిస్తున్నారు. ప్రధానంగా టీడీపీ, బీజేపీలో ఈ సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. జనసేనలో కూడా చాలాకాలంగా ఒకరిద్దరి పేర్లపై చర్చ జరిగినా తాజాగా మరో కొత్తపేరు ప్రచారంలోకి వచ్చింది. దీంతో అభ్యర్థుల ఎంపికపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగనుందని అంటున్నారు. నాలుగు స్థానాలను ఎలా సర్దుబాటు చేసుకున్నా, నేతల మధ్య పోటీ మాత్రం తీవ్రంగానే కనిపిస్తోందని చెబుతున్నారు. టీడీపీలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. గత ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన వారికి రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వాలని ముందుగా అనుకున్నా, తాజాగా తెరపైకి వస్తున్న పేర్లతో త్యాగ రాజులకు చాన్స్ దక్కే పరిస్థితి అనుమానమే అంటున్నారు. ప్రస్తుతం టీడీపీ కోటా రాజ్యసభకు పరిశీలనలో పలువురు పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఇందులో ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్, భారత్ బయోటెక్ ఎండీ కృష్ణ ఎల్లా, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, మంత్రి నారా లోకేశ్ సన్నిహితుడు కిలారు రాజేశ్ పేర్లు తో పాటు శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, టీడీపీ అసెంబ్లీ కార్యదర్శిగా కోనేరు సురేష్ విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. సిట్టింగ్ ఎంపీ సానా సతీశ్ ఎన్నికై కేవలం ఏడాదిన్నర మాత్రమే కావడంతో ఆయనకు రెండోసారి కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. లేదా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి గా ఢిల్లీ లోఇచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇక మిగిలిన ఒకటి లేదా రెండు స్థానాలకు పోటీ రోజురోజుకు ఎక్కువవుతోందని అంటున్నారు. భాష్యం రామకృష్ణ పేర్లు తొలి నుంచి ప్రచారంలో ఉన్నప్పటికీ వారికి కృష్ణ ఎల్లా, కిలారు రాజేశ్ రూపంలో పోటీ ఎదురుకావడమే ఇప్పుడు ఆసక్తికరంగా మారిందని అంటున్నారు. కృష్ణ ఎల్లా, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో నిష్ణాతులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాకుండా ఓ మీడియా గ్రూప్ తో ఆయనకు ఉన్న బంధుత్వం వల్ల కూడా ఆయన పేరు తేలిగ్గా తీసుకోలేకపోతున్నారని అంటున్నారు. కృష్ణ ఎల్లా పేరు తెరపైకి రావడంతో మాజీ ఎంపీ గల్లా జయదేవ్ అవకాశాలను దెబ్బ తీస్తున్నాయని విశ్లేషిస్తున్నారు. ఇద్దరూ ఒకేసామాజిక వర్గం కావడం, పారిశ్రామిక రంగానికి చెందిన వారు అవడంతోపాటు ఆ ఇద్దరు స్వస్థలాలు చిత్తూరు జిల్లా కావడం వల్ల ఇద్దరిలో ఒకరికే చాన్స్ దక్కే పరిస్థితి ఉందని అంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల పేరుతో వికేంద్రీకరణ బిల్లును తీసుకొచ్చారు.. అసెంబ్లీలో ఆమోదం తర్వాత శాసనమండలి ఆమోదానికి పంపారు. అయితే శాసనమండలిలో హైడ్రామా నడిచింది. అప్పటి శాసనమండలి ఛైర్మన్ షరీఫ్ తనకున్న విచక్షణాధికారంతో ఈ బిల్లులను సెలెక్ట్ కమిటీకి పంపారు. ఆ తర్వాత నాటకీయ పరిణామాలు జరిగాయి.. గత ప్రభుత్వం శాసనమండలిని రద్దు చేస్తూ తీర్మానం చేసి ఆ తర్వాత వెనక్కు తీసుకుంది. బెదిరించి, ప్రలోభ పెట్టేప్రయత్నలు చేశారన్నారు. శాసనమండలినే రద్దు చేస్తామన్నా సరే.. తాను నిబంధనలకు లోబడి ఆ రోజు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ధర్మంవైపు నిలబడ్డారు షరీఫ్. లాల్ జాన్ పాషాతరువాత ముస్లింలకు ఇంతవరకు రాజ్యసభ సీటు ఇవ్వలేదు. ఒకే పదవిలో 17 సంవత్సరాలు కొనసాగడం అనేది సాధారణ విషయం కాదు. కొనేరు సురేష్ టీడీపీ అసెంబ్లీ కార్యదర్శిగా 17 సంవత్సరాల పాటు,మరే ఇతర పదవి లేకుండా,అదే బాధ్యతను అంతే నిబద్ధతతో నిర్వహించడం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పని చేయడం ఒక విషయం కానీ పార్టీ అధికారంలో లేకపోయినా అదే ఉత్సాహం, అదే క్రమశిక్షణ,అదే కమిట్‌మెంట్‌తో పని చేయడం మాత్రం గొప్ప లక్షణం. 2024 ఎలక్షన్ లో 20 లక్షలు దొంగ ఓట్లు లను తొలగించడం లో కిలక పాత్ర వహించారు కోనేరు సురేష్. శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, టీడీపీ అసెంబ్లీ కార్యదర్శిగా కోనేరు సురేష్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ఇక బీజేపీ మాత్రం తన కోటా కింద తమిళనాడుకు చెందిన మాజీ అధికారి అన్నామలైను, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎంపిక చేయాలని చూస్తోందని చెబుతున్నారు. దీంతో మూడో స్థానంపై పీటముడి పడే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

మరోవైపు జనసేన తరఫున తొలి నుంచి పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అయితే అనూహ్యంగా తాజాగా టి. జి. విశ్వప్రసాద్వేరు తెరపైకి వచ్చింది. దీంతో జనసేనలోనూ రాజ్యసభ అభ్యర్థి ఎంపిక ఉత్కంఠకు గురిచేస్తోందని అంటున్నారు. జనసేన కోటాలో లింగమేని రమేశ్ ను రాజ్యసభకు పంపడంపై తొలి నుంచి ఏకాభిప్రాయం ఉండేది. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనూ ఆయనకు సత్సంబంధాలు ఉండటం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తోనూ అంతే అనుబంధం ఉన్న కారణంగా లింగమనేని రమేష్ పేరు ఫైనల్ అయినట్లేనని అంతా భావించారు. కానీ, అనూహ్యంగా టి. జి. విశ్వప్రసాద్ పేరు వినిపిస్తుండటంతో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయని అంటున్నారు. మొత్తానికి కూటమిలో నాలుగు స్థానాలకు ముగ్గురి ఎంపికపై ఏమైనా జరగొచ్చని ఆఖరి క్షణం వరకు ఎవరికి రాజ్యసభ యోగం దక్కుతుందో అంతుచిక్కడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి జూనియర్ కళాశాల చారిత్రాత్మక విజయం

**కాకతీయ వినుకొండ-** వినుకొండలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు అఖండ విజయాన్ని సాధించారు. పట్టణంలోని కొత్తపేట రోడ్డులో ఉన్న విద్యాసంస్థ, మార్కుల ప్రభంజనం సృష్టిస్తూ స్టేట్ మరియు టౌన్ ర్యాంకులను కైవసం చేసుకుంది. పట్టణ చరిత్రలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోనూ అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఏకైక అగ్రగామి విద్యాసంస్థగా కృష్ణవేణి మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.

**ఇంటర్ మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ విజేతలు:**

- కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరంలోనే అద్భుతమైన పునాది వేశారు.
- ఎంపీసీ విభాగంలో: వి. ప్రణీత 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచింది.
- బైపిసి విభాగంలో: కే. మయూరి (సిరిమయూరి) 455 మార్కులకు గాను 448 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.
- సి ఈ సి విభాగంలో: బి. నాగ దేవాన్ష్ 500 మార్కులకు గాను 466 మార్కులు సాధించి వినుకొండ టౌన్ ఫస్ట్ గా నిలిచాడు.

**ఇంటర్ రెండవ సంవత్సరం సీనియర్ ఇంటర్ విజేతలు**

- రెండవ సంవత్సరం విద్యార్థులు రికార్డు స్థాయి మార్కులతో కళాశాల కీర్తిని దశదిశలా చాటారు.
- ఎంపీసీ విభాగంలో: జి.వి. యామిని 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి వినుకొండ టౌన్ ఫస్ట్ గా నిలిచింది. ఇది స్టేట్ లెవెల్ లోనే అత్యుత్తమ స్కోర్లలో ఒకటి.



- బైపిసి విభాగంలో: శిఖ అమృత 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.
- సీఈసీ విభాగంలో: ఎస్. జయరాం 1000 మార్కులకు గాను 961 మార్కులు సాధించి వినుకొండ పట్టణంలోనే మొదటి స్థానంలో నిలిచాడు.

ఈ అసాధారణ విజయాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారిని అహర్నిశలు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు, మరియు ప్రతిభను ప్రోత్సహించిన యాజమాన్యానికి పట్టణ ప్రముఖులు, తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కృష్ణవేణి జూనియర్ కళాశాల మరోసారి విద్యారంగంలో తన ఆధిపత్యాన్ని నిరూపించుకుందని వారు కొనియాడారు.

## పేద దంపతులకు నాగండ్ల వెంకట్రావు ఆర్థిక సాయం



**చిలకలూరిపేట/కాకతీయ ఏప్రిల్ 15:** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చాటిచెబుతూ నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులకు బైండ్ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగండ్ల వెంకట్రావు తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణపవరం గ్రామంలోని బొడ్రాయి సమీపంలో నివసించే షేక్ సుభాని సాహెబ్, ఖాశింబి దంపతులు తీవ్ర పేదరికంతో పాటు అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఖాసీంబీ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా ఆమె భర్త సుభాని సాహెబ్ రక్తహీనత, ఆయాసం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ దీన స్థితిని మిత్రుల ద్వారా తెలుసుకొని మా బైండ్ల సంఘం తరుపున రూ.10 వేలు అందజేశామన్నారు. అనారోగ్యంతో ఉన్న నిరుపేదలను ఆదుకోవడానికి దాతలు, అధికారులు, ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. తోటి వారికి సాయం చేయడం వల్ల సమాజాభివృద్ధి చెందడమే కాకుండా భగవంతుడి ఆశీస్సులు లభిస్తాయన్నారు. ఎంతో మంది దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఉన్నాయని వారంతా ఈ వృద్ధ దంపతులకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తనవంతుగా బాధితులకు భరోసా కల్పించమన్నారు. మానవత్వాన్ని చాటుకున్న వెంకట్రావును స్థానికులు అభినందిస్తున్నారు. నిరుపేద కుటుంబంలో నెలకొన్న విషాద ఛాయలను చూసి చలించిపోయిన నాగండ్ల వెంకట్రావు చేసిన ఈ సాయం ఆ కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చింది. మందుల ఖర్చులకు డబ్బులేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆయన అందించిన ఆర్థిక తోడ్పాటు వారిలో కొత్త ఆశలు చిగురింపజేసింది. సమాజంలో ఆపదలో ఉన్నవారిని గుర్తించి సాయం చేసే గుణం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్యం అందక ఇబ్బంది పడే వృద్ధులకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. నాగండ్ల వెంకట్రావు చూపిన చొరవ వల్ల ఈ సమస్య వెలుగులోకి రావడంతో మరికొందరు దాతలు సాయం చేయడానికి ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చిలకలూరిపేట పరిసర ప్రాంతాల ప్రజలు వెంకట్రావు చేసిన ఈ గొప్ప పనిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కొనియాడుతున్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆపదలో ఉన్న వారిని చేరదీయడమే నిజమైన భక్తి అని ఆయన నిరూపించారు. సామాజిక బాధ్యతతో ఆయన చేసిన ఈ కృషి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.. దాతృత్వం అనేది మనిషిలోని గొప్ప గుణమని అది సమాజంలో మార్పునకు నాంది పలుకుతుందని వెంకట్రావు స్పష్టం చేశారు.

## చట్టసభల్లో మహిళా గళం పెరిగితే దేశానికే బలం: యాగంటి



**మాచర్ల కాకతీయ ఏప్రిల్ 15:** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం

ఎన్డీఏ ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం

మహిళల ఆర్థిక స్వాలంభనే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

మూడు రోజులు జరగనున్న పార్లమెంటు సమావేశాలలో మహిళ రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పెంపు కు ఆమోదం తెలపాలి.. అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట. మహిళలకు రాజ్యాధికారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తెలుగుదేశం పార్టీలో మహిళలకు మొదటి నుంచి అగ్ర తాంబూలమే ఆపరేషన్ సింధూర్ తో మహిళల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే.. నారీ శక్తితో ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు మరోసారి పెద్దపీట వేసింది. అన్ని రాజకీయ పార్టీలు వ్యక్తిగత విషయాలు పక్కన పెట్టి చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. ఏ ప్రభుత్వం కూడా మహిళలకు ఇవ్వని 33 శాతం రిజర్వేషన్ ను ఎన్డీఏ ప్రభుత్వం కల్పించడం హర్షణీయం. తమ నాయకుడు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తుంది. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మహిళలకు పెద్దపీట వేసి వారి అభివృద్ధికి బాటలు వేసింది. అలాగే విద్య, వైద్య, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, క్రీడా, యుద్ధ రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తూ తమ సత్తాను ఇప్పటికే చాటుకున్నారు. ఇప్పటికే మహిళా తల్లులు తమ సత్తాను చాటి ప్రపంచానికి సగర్వంగా నిలవడం అభినందనీయం. అలాంటి మహిళ తల్లులకు చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని కల్పించి నారీ గళాన్ని దశ దిశల వ్యాప్తి చెందేలా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాం. తమ నాయకుడు సీఎం చంద్రబాబు నేతృత్వంలో నియోజకవర్గాల పెంపు వంటి బృహత్తర నిర్ణయం తీసుకోవడం ఎంతో గర్వకారణం. తద్వారా రాష్ట్రంలో పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. కావున పార్లమెంటు సమావేశాలలో నియోజకవర్గాల పెంపునకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. కావున 16, 17, 18 తేదీలలో జరగనున్న పార్లమెంటు సమావేశాలలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి మద్దతు తెలపాలని కోరుతున్నాం. మహిళల రాజ్యాధికారమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలియజేసుకుంటున్నాం.

## డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో 92.64 శాతం ఉత్తీర్ణత



**విజయపురిసౌత్: కాకతీయ న్యూస్, ఏప్రిల్ 15:** స్థానిక డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 92.64 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వాణి రాణి తెలిపారు.మొత్తం 68 మంది విద్యార్థినులు పరీక్ష కు హాజరవగా 63 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో బైపీసీ విద్యార్థినిలు విక్టోరియా రాణి,శ్రావణ సంధ్య లు 959 మార్కులు చొప్పున సాధించినట్లు పేర్కొన్నారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.అలాగే స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో 93.90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సరోజిని బుధవారం తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొత్తం 164 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరవగా 154 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో బైపీసీ విద్యార్థి కె.జస్వంత్ రాజ్ 985 మార్కులు సాధించినట్లు చెప్పారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి పెట్లూరు శివ సుజిత్ 983 మార్కులు సాధించినట్లు తెలిపారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సరోజిని అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో శావల్యాపురం విద్యార్థి ప్రతిభ



**కాకతీయ–శావల్యాపురం :** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మండలం లోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. శావల్యా పురం గ్రామానికి చెందిన ఈనాడు దినప త్రిక రిపోర్టర్ చింతా అచ్చయ్య కుమారుడు చింతా లక్ష్మీ సాయి సాత్విక్ 1000 మార్కులకు 982 మార్కులు సాధించి తన ప్రతిభనుచాటాడు. లక్ష్మీ సాయి సాత్విక్ ప్రస్తుతం విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో చదువుతున్నాడు. చిన్న వయస్సు నుండి క్రమ శిక్షణతో చదువుకుని ఈ అరుదైన విజయాన్ని అందుకోవడం విశేషం. అతని కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు.

## రేపు కారంపూడిలో ప్రజా దర్బార్..!

**(కారంపూడి కాకతీయ న్యూస్ :- 15):** కారంపూడి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం లో గురువారం ఉదయం 10.30 నిమిషాలకు ప్రజాదర్బార్ నిర్వహించబడుతుందని శాసన సభ్యులు వారి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. స్వయంగా శాసనసభ్యులు తమ అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. కారంపూడి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాదర్బార్ లో సమస్యలను అర్జీలు సమర్పించే వారు తప్పనిసరిగా ఆధార్ జిరాక్స్ ను జత చేయాలని కోరింది. మండలంలో ఎవరికైనా సమస్యలు ఉంటే శాసనసభ్యుల వారి దృష్టికి అర్జీల ద్వారా తెలియజేయాలని కోరారు. అనంతరం కారంపూడిలో జలజీవన్ మిషన్ కార్యక్రమానికి శంకుస్థాపన చేపట్టనున్నారని తెలిపారు.

## ముఖ్యమంత్రిపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు అహంకారపూరితం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిని ఉద్దేశించి 'నోరు మూసుకుని కూర్చో' అనడం కిషన్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ముఖ్యమంత్రి పట్ల కేంద్ర మంత్రికి కనీస గౌరవం లేదా? అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లతో పాటు బీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న రేవంత్ రెడ్డి సూచనలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాకతీయ తెలంగాణమ్

3

16 గురువారం ఏప్రిల్ 2026

## తెలంగాణలో కాంగ్రెస్ నేతలకు శుభవార్త

తెలంగాణలో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ త్వరలోనే మొదలు కానుంది. దీంతో గంపెడు ఆశలతో ఉన్న కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు.. ఇప్పుడు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. బుధవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయి.. నామినేటెడ్ పోస్టుల భర్తీ, అభ్యర్థుల ఎంపిక వంటి పలు విషయాలపై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే నామినేటెడ్ పోస్టులను వీలైనంత తొందరగా భర్తీ చేసేందుకు.. ఈ కసరత్తు ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం.. పార్టీ అభివృద్ధి కోసం నిత్యం శ్రమించిన నాయకులను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇక ఈ నామినేటెడ్ పదవులను కేటాయించడంలో సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఎవరికీ అన్యాయం జరగకుండా.. అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకుని.. సమన్యాయం జరిగేలా ఆశావహుల జాబితాను తయారు చేసినట్లు తెలుస్తోంది.

# సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### - ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు నియోజకవర్గానికి డివిజనల్ కార్యాలయం మంజూరు





**దమ్మపేట(కాకతీయ)ఏప్రిల్ 15:**
అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో గల దమ్మపేట మండలంలో జగ్గారం, మల్లారం గ్రామాల్లో నిర్మించబడే రెండు సబ్ స్టేషన్లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం అని, గండుగులపల్లి మోడల్ సోలార్ విలేజ్ కి 23 కోట్ల రూపాయలు మరియు శంకుస్థాపన చేస్తున్న ఈ రెండు సబ్ స్టేషన్లకు 5 కోట్ల రూపాయలను డిప్యూటీ సీఎం శాంక్షన్ చేశారు అని, దమ్మపేట మండలంలో పామ్ ఆయిల్ తోటలు ఎక్కువగా ఉండి లోడ్ ఎక్కువ పడి వ్యవసాయ రైతులకు అంతరాయంని గుర్తించి సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు.ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన కరెంట్ ఇచ్చేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నాము అన్నారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలతో పాటు అమలు చేయబోయే పథకాలను తెలియజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి నూతన డివిజనల్ ఆఫీసు, నూతన కరెంట్ స్థంబాలు మరియు ఇండ్ల పై గల కరెంట్ లైన్ల తొలగింపు కూడా ఉత్తర్వులు జారీ చేశాం అని చెప్పి, నెల వ్యవధిలో మరోమారు అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో గల పలు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలకు వచ్చే పని ఉంది అని ముగించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగామయి,జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్.పి రోహిత్ రాజు, ఎన్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి, అధికారులు, జూపల్లి రమేష్, వీరభద్రరావు, వాసం శ్రీను, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రమాదేవి రాంబాబు, కే.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, బొల్లికొండ ప్రభాకర్, కాకా రమేష్, పసుమర్తి పెద్దబాబు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వనమాల శ్రీనివాసరావు, అన్నవరపు నాగేంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2024 నుండి పెండింగ్ లో ఉన్న బిఎల్ఓ డ్యూటీ ల డబ్బులు ఇవ్వాలి

### - అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి. పద్మ




చర్ల (కాకతీయ ): 2024 నుండి పెండింగ్ లో ఉన్న దీూా డ్యూటీలు చేసిన బ్బులు ఇవ్వాలని దీూా డ్యూటీల అంగన్వాడీ టీచర్స్ నీ మినహాయించాలని అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీ ఐ టీ యు ఆధ్వర్యంలో చర్ల తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ (బీ ఎల్ ఓ )బూతు లెవల్ డ్యూటీ ల చేస్తున్న అంగన్వాడి టీచర్స్ ను అధికారులు ఎప్పుడు పడితే అప్పుడు ఫోన్ చేసి ఓటు చేర్పింపులు మార్పులు డిలీటెడ్ ఆధార్ కార్డులు పాస్ పోటోలు 6ఫ్ర పామ్ 7ఫ్ర పామ్ 8ఫ్ర ప్రతీ రోజు ఒక ఇంటి చుట్టూ రెండు మూడు సార్లు తిరగాల్సి వస్తుందని చెప్పే పని ఒకేసారి చెప్పకుండా ఒకే పనిని రెండు మూడు సార్లు గుర్తొచ్చినప్పుడల్లా చెబుతూ ప్రతిరోజు రెండుసార్లు ఎమ్మార్వో ఆఫీస్ లో చుట్టూ తిప్పించుకుంటున్నారని ఇలా తిరగడం వల్ల అంగన్వాడీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆటో కిరాయి లు ఎక్కువ సంఖ్యలో ఖర్చవుతున్నా యని అధికారులు మాత్రం ఎన్నిసార్లైనా వినతి పత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం సరైన కాదని అన్నారు. ఒకపక్క ఐసిడిఎస్ పనులు మరోపక్క బిఎల్ఓ డ్యూటీలు చేస్తున్నారని ఇన్ని పనులు చేసినా అంగన్వాడీలకు 2024 నుండి చేసిన డబ్బులు చెల్లించకపోవడం సరైనది కాదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 2024 నుండి పెండింగ్లో ఉన్న బిఎల్ఓ డబ్బులు ఇవ్వాలని బి ఎల్ వో డ్యూటీలు ఇతర డిపార్ట్మెంట్ కు మినహాయించాలని, అధికారుల బెదిరింపులు ఆపాలని ఏదైనా సమాచారం కావాలంటే అధికారులే మా దగ్గరికి వచ్చి తీసుకొని వెళ్లా లని డిమాండ్ చేశారు లేని పక్షంలో పోరాటాలు ఉధ్రుతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మచ్చ రామారావు, అంగన్వాడి సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి అంగన్వాడి రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం విజయశీల కమలా మనోహరి అనసూయ నాగమణి పుష్ప సుగుణ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోతే ప్రయాణం లేదు

### - ట్రాఫిక్ నియమాలే ప్రాణ రక్షణ!

### - ఎస్ పి రోహిత్ రాజ్ ,ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వరావుపేట(కాకతీయ) ఏప్రిల్ 15:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో రోడ్డు ప్రమాదాల నివారణకు కీలకంగా భావిస్తున్న "అరైవ్ అలైవ్ (సురక్షితంగా చేరుకుందాం)" కార్యక్రమాన్ని పోలీసులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం తప్పనిసరి అని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ముప్పు అని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే



కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని స్పష్టం చేశారు.జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు మాట్లాడుతూ, "సురక్షితంగా చేరుకుందాం" కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల చైతన్యం పెంచడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు పాఠశాల స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమం ముగింపులో అధికారులు, ప్రజలు కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సై యాయాతి రాజు, అదనపు ఎస్సై అఖిల, ఎంపీడీవో అప్పారావు, మున్సిపల్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, అంగన్వాడీ కార్యకర్తలు, వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ మురికి నీరు ఎటు వెళ్తుంది ?

### - బాలికల ఆరోగ్యం ప్రమాదంలో!

### - అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో నిర్లక్ష్యం

### - దుర్వాసన, దోమల బెడదతో విద్యార్థినులు,గ్రామస్తులు ఆగ్రహం



దమ్మపేట(కాకతీయ)ఏప్రిల్ 15 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తీవ్ర నిర్లక్ష్యం వెలుగుచూసింది. పాఠశాల హాస్టల్లో బాలికలు ఉపయోగిస్తున్న వ్యర్థపు నీరు, మరుగుదొడ్ల నుంచి వచ్చే మురుగునీరు సరైన పారుదల వ్యవస్థ లేకపోవడంతో బయటకు పొంగిపొర్లుతోంది.ఈ మురుగునీరు పాఠశాల ప్రాంగణం నుంచి బయటకు వచ్చి పక్కనే ఉన్న పామాయిల్ తోట మీదుగా ప్రవహిస్తూ గ్రామ రహదారి మొత్తం వ్యాపిస్తోంది. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోగా, స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా,నిల్వ ఉండే ఈ మురికి నీటి కారణంగా దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ దోమల బెడదతో హాస్టల్లో నివసిస్తున్న బాలికలు అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జ్వరం, చర్మ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వారు చెబుతున్నారు.అయితే,ఈ సమస్య గురించి పలుమార్లు పాఠశాల సిబ్బందికి, వార్డెన్కు సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్నా బాధ్యత గల అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీటి పారుదల కోసం తగిన చర్యలు తీసుకోవాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రపరచాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# జిల్లా న్యాయమూర్తి ఘన వీడ్కోలు

దమ్మపేట(కాకతీయ)ఏప్రిల్ 15: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కోర్టు న్యాయమూర్తి పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు. న్యాయవ్యవస్థలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీ మోహన్, కార్యదర్శి లక్కినేని నరేంద్ర, ఈసీ సభ్యులు గోళ్ల భవాని కృష్ణ యాదవ్, నల్లపు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. వారు న్యాయమూర్తిని శాలువాతో సత్కరించి, ఆయన సేవలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.దమ్మపేట కోర్టు స్థాపనలో న్యాయమూర్తి గారి పాత్ర విశేషమని గుర్తుచేసిన న్యాయవాదులు, జిల్లా ప్రజలకు



సమర్థవంతమైన న్యాయం అందించడంలో ఆయన చేసిన కృషిని అభినందించారు. తన పదవీకాలంలో న్యాయ పరిపాలనలో పారదర్శకత, వేగవంతమైన తీర్పులు, ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో ఆయన చూపిన నిబద్ధతను కొనియాడారు.
ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, తనకు లభించిన సహకారానికి బార్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది సమన్వయంతోనే ప్రజలకు న్యాయం వేగంగా అందించగలిగామని పేర్కొన్నారు.చివరిగా, ఆయన భవిష్యత్తు కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరుతూ బార్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రహదారుల భద్రత మన అందరి బాధ్యత

### - టూ టౌన్ సిఐ ప్రతాప్



కొత్తగూడెం(కాకతీయ)ఏప్రిల్ 16 : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ -- అలైవ్ కార్యక్రమం కింద బుధవారం టూ టౌన్ పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.రహదారుల భద్రత మన అందరి బాధ్యత అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ డి ప్రతాప్ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.ద్విచక్ర




వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారులో ప్రయాణించే వారు సీట్బెల్ట్ వినియోగించాలనే విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారి నియమాలను గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు.. సత్తా చాటిన ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యార్థినులు..

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు రెండ్రోజుల క్రితం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో ఇంటర్ ఫస్టియర్లో 66.20 శాతం మంది విద్యార్థులు పాస్ అవగా.. సెకండియర్లో 70.58 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో అమ్మాయిలే పైచేయి సాధించి ఔరా అనిపించారు. ఇక ఈ ఫలితాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ అమ్మాయిలు సత్తా చాటారు. సీనియర్ ఎంపీసీ నుంచి రాష్ట్ర స్థాయిలో 2, 3 ర్యాంకులు సాధించారు. జూనియర్ బైపీసీలో 11 మంది విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు తెచ్చుకున్నారు. ఈ విజయం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ విద్యార్థులకు అభినందలు తెలుపుతూ ట్వీట్ చేశారు.
'తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ విద్యార్థులకు నా అభినందనలు. అన్ని విభాగాల నుంచి పదుల సంఖ్యలో విద్యార్థులు అత్యధిక మార్కులు, టాప్ ర్యాంకులతో ప్రతిభ కనబరచటం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. సీనియర్ ఎంపీసీ నుంచి 2, 3 రాష్ట్ర ర్యాంకులతో పాటు జూనియర్ ఎంపీసీలో 10 మంది విద్యార్థులు, జూనియర్ బైపీసీలో 11 మంది విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు వచ్చాయి. అలాగే జూనియర్ ఎంఈసీలో 3, 4 ర్యాంకులు, జూనియర్ సీఈసీలో 5వ ర్యాంకు ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ విద్యార్థులకు రావడం గర్వకారణం. ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తున్న అత్యున్నత సేవలకు దక్కిన ఫలితం ఇది. దీనికి కారణమైన ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వాహకులకు, కళాశాల బోధనా సిబ్బందికి, ఉద్యోగులకు మనస్ఫూర్తిగా అభినందనలు... ఇదే ఉత్సాహం, ఇదే సేవా స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నాను.' అని చంద్రబాబు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.
పేద విద్యార్థులకు వరం.. గండిపేటలోని 10 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఎన్టీఆర్ మెమోరియల్ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాల నడుపుతున్నారు. ఈ కళాశాల ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన, ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. ప్రస్తుతం ఈ కళాశాల ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థినులకు ఆశ్రయం కల్పిస్తూ.. వారి ఉన్నత చదువులకు తోడ్పాటునందిస్తోంది. ఈ కళాశాలలో ప్రవేశం పొందాలంటే ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించే ఎంట్రన్స్ పరీక్ష రాయాల్సి ఉంటుంది. మెరిట్ ఆధారంగా గ్రామీణ, పేద నేపథ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. నోటిఫికేషన్ విడుదలైనప్పుడు ఎన్టీఆర్ ట్రస్ట్ అధికారిక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.

# సత్తుపల్లిలో ఆరోగ్యానికి శ్రీకారం

### - డిప్యూటీ సీఎం చేతుల మీదుగా రూ.34 కోట్ల ఆసుపత్రి ప్రారంభం!

సత్తుపల్లి(కాకతీయ)ఏప్రిల్ 15: సత్తుపల్లి పట్టణంలో ఆరోగ్య రంగంలో కీలక మైలురాయిగా నిలిచేలా రూ.34 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సత్తుపల్లిలో 100 పడకల ఆధునిక ఆసుపత్రి ప్రారంభం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.
అదే రోజున సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఊతమిచ్చేలా మరిన్ని కీలక కార్యక్రమాలు చేపట్టారు. ఒక 50 పడకల ఆసుపత్రి, మరో 30 పడకల ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు విద్యుత్ శాఖకు చెందిన పలు ఉపకేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదనంగా ఎకో టూరిజం అభివృద్ధి అవకాశాలను పరిశీలిస్తూ సంబంధిత ప్రాంతాలను సందర్శించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నగర స్థాయి వైద్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, ఈ ఆసుపత్రులు అందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. స్థానిక



ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కూడా నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు.మొత్తం మీద సత్తుపల్లి నియోజకవర్గంలో ఒకే రోజులో పలు అభివృద్ధి కార్యక్రమాలు

## ఇంటర్ ఫలితాలలో కేజీబీవీ విద్యార్థినీల ప్రతిభ

వెలిగండ్ల (కాకతీయ)ఏప్రిల్ 15:-
బుధవారం నాడు వెలువడిన ఎపి ఇంటర్మీడియట్ ఫలితాలలో వెలిగండ్ల మండలంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినీలు ప్రతిభ కనపరిచారు.ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీరామ సుశీల మాట్లాడుతూ ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం లో 23 మంది విద్యార్థినిలు పరీక్షలు వ్రాయగా అందులో 20 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.అదేవిదంగా రెండవ సంవత్సరంలో 4 మంది పరీక్షలు వ్రాయగా అందులో 3 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. మొదటి సంవత్సరము ఎంపీసీ గ్రూపులో జె.లక్ష్మి 447/ 470 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో, సెకండ్ ఇయర్ ఎంపీసీ గ్రూపులో జి. హేమలత 802/1000 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఎస్.ఓ శ్రీరామ సుశీల తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థినిలకు స్పెషల్ ఆఫీసర్,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.




## అద్దంకి మనోహర్ ను పరామర్శించిన మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని

కనిగిరి ( కాకతీయ) ఏప్రిల్ 15 :



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన అద్దంకి మల్లికార్జున కుమారుడు అద్దంకి మనోహర్ ను బుధవారం పరామర్శించారు. ఇటీవల మార్కాపురం దగ్గర జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో గాయపడి, మెరుగైన చికిత్స కోసం ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి వచ్చిన అద్దంకి మనోహర్ ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మనోహర్ ధైర్యసాహసాలతో అద్దాలను పగలగొట్టి బస్సు నుండి క్రిందకు దూకటం వలన పెను ప్రమాదం తప్పిందని మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని పేర్కొన్నారు. తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, అద్దంకి మాల్యాద్రి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహానికి విరాళం అందజేత

వెలిగండ్ల (కాకతీయ)ఏప్రిల్15 :-
కనిగిరి లోని అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లు కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా పనులు సాగుతున్నాయి.ఈ క్రమంలో బుధవారం నాడు వెలిగండ్ల మండలం గుమ్మలకర్ర గ్రామానికి చెందిన శెట్టి రామచంద్ర వారి సహోదరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు నిమిత్తము తమవంతుగా ం రూ.1,02,222 లు ట్రస్ట్ కు జమ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి విరాళం అందించడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా కనిగిరి అంబేద్కర్ అభివృద్ధి కమిటీ తరుపున రామచంద్ర వారి సోదరులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



## సమాచార గోప్యత ప్రాముఖ్యం

### - తహసీల్దార్ వాసు

వెలిగండ్ల (కాకతీయ )ఏప్రిల్ 15:



వ్యక్తిగత సమాచార గోప్యత కాపాడటం ప్రాముఖ్యమని స్థానిక తహసీల్దార్ వాసు అన్నారు.వెలిగండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం రెండవ బ్యాచ్ కు జనగణన సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వాసు మాట్లాడుతూ జనాభా గణన విధానంలో కీలకపాత్ర పోషించే సూపర్వైజర్లు ఎన్యుయేటర్లు కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జనగణన ప్రాముఖ్యత గృహాల వివరాల సేకరణ డిజిటల్ పద్ధతుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల వద్ద నుండి ఏ విధంగా సమాచారం సేకరించాలి వారి సందేహాలకు ఏ విధంగా తీర్చాలని అంశాలపై వివరించినట్లు తహసిల్దార్ వాసు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు రాంప్రసాద్, జనార్ధన్, ట్రైనింగ్ టీచర్స్ వెంకటరెడ్డి, సందాని భాష వ్యవసాయ అధికారిణి శిల్పా,ఖాదర్ వలీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన సీఐ ను సన్మానించిన టీడీపీ నాయకులు

వెలిగండ్ల (కాకతీయ)ఏప్రిల్ 15:-



పామూరు సీఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టి బుధవారం నాడు వెలిగండ్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ ను వెలిగండ్ల పోలీస్ స్టేషన్ లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సీఐ ను శాలువ తో సన్మానించడం జరిగింది. అనంతరం సీఐ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అసంగీక కార్యక్రమాలకు తవివ్వరాదని, అందుకు ప్రజాప్రతినిధులు సహాయ సహకారం ఎంతో అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వర్లు రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కారేంపూడి వెంకటేశ్వర్లు,మండల తెలుగు రైతు అధ్యక్షులు కీసరి రమణా రెడ్డి,పార్టీ నాయకులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, నాగూర్ యాదవ్, వెలిగండ్ల మాజీ సర్పంచ్ సోము సౌడారెడ్డి,చెంచీరెడ్డి, గోకులం పార్టీ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు రెడ్డి, ఐటీడీపి పాపబత్తిన నాగరాజు, మాల్యాద్రి, కసిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ సన్నిధిలో విద్యుత్ ప్రభకోసం ముగ్గుపోసిన టీడీపీ నాయకులు



పీ సీ పల్లి (కాకతీయ )ఏప్రిల్ 15: పీ సీ పల్లి మండలం వెంగళాపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ పాలేటి గంగా భవాని తిరునాళ్ళ పురస్కరించుకొని కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే విద్యుత్ ప్రభ కోసం పెద్ద ఆలవాలపాడు పంచాయతీ వెంగళాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయుకులు మరియు వారి కుటుంబ సభ్యులు గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద ముగ్గు పోయడం జరిగింది. ఈకార్యక్రమంలో చెరుకూరి సతీష్ పువ్వాడి నాగరాజు పువ్వాడి మల్లికార్జున టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## పనబాక భూలక్ష్మి అంకితభావానికి దక్కిన గౌరవం

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకం!
- నెల్లూరు రాజకీయాల్లో పనబాక భూలక్ష్మి హవా.. రాష్ట్రస్థాయి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానం!
- ఎంపీటీసీ నుండి రాష్ట్రస్థాయి నేతగా.. పనబాక భూలక్ష్మి రాజకీయ ప్రస్థానంలో మరో మైలురాయి!

నెల్లూరు, ఏప్రిల్ 15 (కాకతీయ ప్రతినిధి)



ఉమ్మడి నెల్లూరు జిల్లా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న సీనియర్ నాయకురాలు పనబాక భూలక్ష్మి గారిని పార్టీ అధిష్ఠానం మరింత కీలక బాధ్యతలతో గౌరవించింది. ఆమెను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ (రాష్ట్ర సంఘటనా కార్యదర్శి)గా నియమిస్తూ పార్టీ అగ్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం - పదవులకు వన్నె
పనబాక భూలక్ష్మి రాజకీయాల్లో అట్టడుగు స్థాయి నుండి ఎదిగి, తనదైన ముద్ర వేశారు. గతంలో ఆమె ఎంపీటీసీగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రజల మన్ననలు పొందారు. నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఏకంగా 7 సంవత్సరాల పాటు నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షురాలిగా కొనసాగి, తన సమర్థతను నిరూపించుకున్నారు. ప్రస్తుతం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ పాలక మండలి సభ్యురాలిగా ఆధ్యాత్మిక సేవల్లోనూ పాలుపంచుకుంటున్నారు.

కార్యకర్తల్లో నూతనోత్సాహం: ఆమె సుదీర్ఘ అనుభవాన్ని, పార్టీ పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించిన అధిష్ఠానం, రాష్ట్రస్థాయిలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించడం పట్ల నెల్లూరు జిల్లా మరియు పార్లమెంట్ పరిధిలోని నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకం పట్ల ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## నాయుడుపేట లో రౌడీ రాజ్యం..

## సామాన్యుల భూములపై 'భూబకాసురుల' పంజా.. బాధితులకు దిక్కెవరు?

- అధికారుల నిమ్మకు నీరెత్తిన తీరు..
- అక్రమార్కుల అరాచకానికి బలవుతున్న నిరుపేదలు..
- రక్షణ కరువైన రెవెన్యూ భూమి!
- బలవంతుడిదే భూమి
- బలహీనుడికి ప్రాణహాని..
- పట్టా పక్కాగా ఉన్నా లారీలతో గుద్దుతామని బెదిరింపులా?

నాయుడుపేట, ఏప్రిల్ 15 కాకతీయ ప్రతినిధి




నాయుడుపేట పట్టణంలో అరాచకం హద్దులు దాటుతోంది. రౌడీలు, భూ కబ్జాదారులు పేదల భూములపై కన్నేసి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పట్టణంలోని శ్రీకాళహస్తి జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఎల్ ఏ సాగరం వద్ద దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించేందుకు కొందరు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు తెగబడ్డారు.

**అర్ధరాత్రి అరాచకం - లారీలతో బెదిరింపులు**
గత 20 ఏళ్లకు పైగా 1.90 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్న బాధితులపై కొందరు రాడ్లు, రాళ్లతో దాడులకు దిగుతున్నారు పట్టా భూమి ఉన్నా, అధికారులు ఇది మీదే అని ధృవీకరించినా అర్ధరాత్రి వేళ లారీలతో గ్రావెల్ తరలిస్తూ కబ్జాకు యత్నిస్తున్నారు. భూమిని కాపాడుకోవడానికి వెళ్తే "టిప్పర్లతో గుద్ది చంపేస్తాం" అంటూ బెదిరింపులకు దిగడం చూస్తుంటే ఇక్కడ చట్టం ఉందా? లేక రౌడీ రాజ్యం నడుస్తోందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**న్యాయం కోసం బాధితుల రోదన**
భూ కబ్జాదారుల వేధింపుల వల్ల కుటుంబ యజమానికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి ఆస్పత్రి పాలయ్యారు ప్రాణహాని ఉందని పోలీసులకు, కలెక్టర్‌కు మొరపెట్టుకున్నా ఇప్పటివరకు సరైన రక్షణ లభించలేదని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. అధికారుల అండదండలతోనే ఈ అరాచకం జరుగుతోందా? అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చే నాయకులు, చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు ఇంత జరుగుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నారు? నిరుపేదల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఇవ్వలేని ఈ వ్యవస్థ ఎవరి కోసం? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయకపోతే పరిస్థితి మరింత చేయి దాటే ప్రమాదం ఉంది.

## సూళ్లూరుపేట నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శైలకుమారి

**- రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం.. పెరగనున్న ప్రభుత్వ భూముల రక్షణపై నిఘా**

సూళ్లూరుపేట(కాకతీయ ప్రతినిధి)

ఏప్రిల్ 15




సూళ్లూరుపేట మండల నూతన తహశీల్దార్‌గా శైలకుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో దొరవారిసత్రం తహశీల్దార్‌గా పనిచేసిన ఆమెకు ఈ ప్రాంత పరిపాలనపై పూర్తిస్థాయి అవగాహన, అనుభవం ఉండడం గమనార్హం. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ముందున్న ప్రధాన సవాళ్లు
ప్రస్తుతం సూళ్లూరుపేట మండలంలో పెరుగుతున్న రెవెన్యూ సమస్యలు ఆమె ముందున్న ప్రధాన సవాల్‌గా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ భూముల రక్షణ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలు పెరగడంపై రెవెన్యూ శాఖపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటిని అరికట్టడం ఇప్పుడు కీలకంగా మారింది.రోజువారీ వచ్చే ప్రజా సమస్యలు, అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడటంపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, నూతన తహశీల్దార్ ఆక్రమణలపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారు? ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంత వేగంగా స్పందిస్తారు? అనే అంశాలపై సర్వత్రా చర్చ జరుగుతోంది.


## విచారణ పేరుతో చెరుకుపల్లి ఎస్సై అనిల్ కుమార్ దాష్టీకం

**- జాతీయ మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు.**

**- కొంతమంది పోలీస్ లు వల్ల పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో భయం పెరుగుతోంది.**



చెరుకుపల్లి (కాకతీయ) ఏప్రిల్ 15: పోలీసు వ్యవస్థలో వృత్తిని దైవంగా భావించే పోలీసులు ఉన్నారు, పోలీస్ వృత్తిని అడ్డుపెట్టుకుని రాక్షస ఆనందం పొందే వారు ఉన్నారు. దానికి ఉదాహరణ చెరుకుపల్లి ఎస్సై అనిల్ కుమార్ వ్యవహార శైలి అని రేపల్లె ప్రాంత ప్రజలు ఆరోపణలు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలో వ్యవసాయ కూలీ అక్కల కృష్ణార్జున రెడ్డిపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించిన ఘటన పై బాధితుడు జాతీయ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించారు. చెరుకుపల్లి ఎస్సై టి. అనిల్ కుమార్ మరియు ముగ్గురు పోలీసులు కృష్ణారెడ్డిని ఇంటి నుంచి బలవంతంగా తీసుకెళ్లడం, స్టేషన్‌లో తీవ్రంగా కొట్టడం, బూట్లతో తొక్కడం, వీడియో తీసి బెదిరించడం, మొబైల్ ఫోన్ పగలగొట్టడం, కుటుంబ సభ్యులపై దుర్భాషలు, ప్రశ్నించిన భార్యను సైతం అవమానకరంగా దూషించినట్లు కృష్ణార్జున రెడ్డి ఫిర్యాదులో ఆరోపించారు. పోలీసుల దాడిలో గాయపడిన బాధితుడు గుంటూరు జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ ఘటనపై మంగళవారం జాతీయ మానవ హక్కుల కమిషన్ కు బాధితుడి స్వతంత్ర విచారణ, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజి లు భద్రపరచడం బాధ్యులపై క్రిమినల్ కేసులు, కుటుంబానికి రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశారు.



## నీటి వనరులను సంరక్షించుకోవాలి

**- డిప్యూటీ ఎంపీడీవో మాల్యాద్రి**

నందలూరు కాకతీయ ఏప్రిల్ 15 : మండలంలోని నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో మాల్యాద్రి పేర్కొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవ పల్లె లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జల ధార - జల భద్రత పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కాలువలను ఈ కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసుకొని భూగర్భ జలాలను పెంపొందింపజేసి రైతులకు ప్రజలకు మేలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మురళి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాగలక్ష్మి, కృష్ణ తేజ, మనోజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠ, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, ఉపాధి హామీ మెట్లు శ్రామికులు పాల్గొన్నారు.



## ఇంటర్లో ప్రతిభ చాటిన నందలూరు ప్రభుత్వ విద్యార్థులు

**నందలూరు(కాకతీయ )ఏప్రిల్ 15:**





నందలూరుమండలంలోని నందలూరు జిల్లా పరిషత్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరం బైపిసి లో అబిదా బేగం 455/435, లక్ష్మీ ప్రసన్న ఎంపీసీలో470/435, మర్రి వినయ్ సీఈసీ లో 500/356, వెంకట ఇందు హెచ్ ఇ సి లో 500/406, ద్వితీయ సంవత్సరంలో బంగారం బైపీసీలో 1000/874, వెంకట శృతి ఎంపీసీలో 1000/802, మల్లేశ్వరి సీఈసీ లో 1000/858, మణికంఠ హెచ్ఈసిలో 1000/518 మార్కులు సాధించారని అన్నారు. ప్రథమ సంవత్సరంలో 62 మంది విద్యార్థులకు గాను 45 మంది తో 75 శాతం, ద్వితీయ సంవత్సరంలో 41 మంది విద్యార్థులకు 34 మంది తో 80 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు.

## గత వారం రోజులుగా త్రాగునీరు రాక ఇబ్బందులకు గురవుతున్న విద్యానగర్ వాసులు

నందలూరు కాకతీయ ఏప్రిల్ 15: నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల విద్యానగర్ నందు గత వారం రోజులుగా త్రాగునీరు సరిగా రావడం లేదని విద్యానగర్






వాసులు తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యం అని అంతేకాక ఇష్టానుసారం సిమెంట్ రోడ్డుపై డ్రైనేజీ పైపుల లీకేజీ వలన పాదచారులు పరిసర ప్రాంత వాసులు దుర్వాసన తో ఇబ్బందికరంగా మారిందని మేము ఇంటి పన్ను చెల్లించలేదా?. నీటి పన్నులు చెల్లించడం లేదా.?ఎందుకు మా వీధిని పట్టించుకోరు అని విమర్శిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు విద్యానగర్ పరిసర ప్రాంతాల్లో పంచాయతీ పరంగా ఉన్న సమస్యల పై దృష్టి సారించాలనివారు కోరుతున్నారు.

## రాజంపేట టౌన్ పరిధిలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన టౌన్ సి.ఐ నాగార్జున




రాజంపేట కాకతీయ ఏప్రిల్ 15:: కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు రాజంపేట టౌన్ పరిధిలోని ముకుందరాగడ్డ లో రాజంపేట టౌన్ సి.ఐ నాగార్జున ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డును ఆక్రమించిన దుకాణదారులు, తోపుడు బండ్ల వారికి పలు సూచనలు చేసి ప్రజలకు ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని షాపుల నిర్వాహకులను హెచ్చరించారు. నిర్ణీత ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకునేలా వినియోగదారులకు తెలియచేయాలని షాపుల నిర్వాహకులకు రాజంపేట టౌన్ సి.ఐ నాగార్జున సూచించారు.

మీడియం మీడియా రంగంలో అక్షర విప్లవం

నాలుగు దశాబ్దాలుగా తన సంచలన రాతలతో
సత్య శోధన చేస్తున్న
సీనియర్ జర్నలిస్ట్ బెనర్జీనాథ్ నిర్దేశకత్వంలో అక్షర అడుగులు ..

కాకతీయ
తెలుగు దిన పత్రిక


KAKATIYA
ఆంగ్ల దిన పత్రిక

కాకతీయ
డిజిటల్ ఛానల్

KAKATIYA News
తెలుగు డిజిటల్ యాప్

## రెండో విడత అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం

**- డీఎంఎసి చైర్మన్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



రాజంపేట (కాకతీయ) ఏప్రిల్ 15: జిల్లాలోని అర్హులైన 189 మంది జర్నలిస్టులకు రెండవ విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపిందనీ డిఎంఎసి చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డీఎంఎస్సీ చైర్మన్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.మొదటి విడతలో 538 మంజూరు కాగా రెండో విడతలో 189 మందికి కమిటీ ఆమోదం తెలిపిందనన్నారు.ఇంకా అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి మరియు



వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి సమావేశం లో అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో ఇంచార్జ్ డీఆర్వో వెంకటపతి, డిఎంఎసి కన్వీనర్ నెంబర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిని పద్మజ,డివిజనల్ పీఆర్వో సునీల్ సాగర్, ఆర్టీసీ ఆర్ఎం గోపాల్ రెడ్డి , అసిస్టెంట్ లేబర్ కమిషనర్, రైల్వే పీఆర్వో జనార్ధన్,బ్యూరో చీఫ్ విశాలాంధ్ర పి.రామసుబ్బా రెడ్డి, స్టాఫ్ రిపోర్టర్ ప్రజాశక్తి నూర్ బాషా,స్టాఫ్ రిపోర్టర్ ఈ టివి జి.మురళి మోహన్ గౌడ్, స్టాఫ్ రిపోర్టర్ హెచ్ యంటివి వి.యం.చంద్ర మోహన్ రాజు,రిపోర్టర్ ఆంధ్రప్రభ ఐ.సి.సుబ్బారెడ్డి,ఎడిటర్ రాయలసీమ సమయం ఏ.సందీప్ కుమార్ రెడ్డి,ఎడిటర్ కొత్త తరంగం కె.రమేష్,స్టాఫ్ రిపోర్టర్ మహా న్యూస్ యు శ్రీకాంత్, కరస్పాండెంట్ ప్రసార భారతి బి.శ్రీనాథ్ రెడ్డి, ఫోటోగ్రాఫర్ ఆంధ్ర జ్యోతి టి.రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నందలూరులో ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రదర్శన

**- ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు**

నందలూరు కాకతీయ ఏప్రిల్ 15: వైఎస్సార్ కడప జిల్లా నందలూరులోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల (గర్ల్స్) 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చింది. జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ విభాగాల్లో విద్యార్థినులుఅత్యుత్తమ ఫలితాలు సాధించారు.

జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలు:

కళాశాలలో మొత్తం 140 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 139 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒక విద్యార్థిని మాత్రమే అనుతీర్ణురాలైంది. మొత్తం ఉత్తీర్ణత శాతం 99.29గా నమోదైంది.

MPC, BiPC, MEC గ్రూపుల్లో 100% ఉత్తీర్ణత నమోదైంది. జజుజ గ్రూపులో 97.14% ఉత్తీర్ణత సాధించారు.

గ్రూప్ వారీగా ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు: MPC: ఆర్. మనీషా -- 463/470 దీఖూజ: బి. హర్షిత -- 448/455 CEC: ఎస్. అమూల్య -- 494/500 MEC: మధురిమ -- 471/500

సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలు:

సీనియర్ ఇంటర్లో మొత్తం 138 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరై, అందరూ ఉత్తీర్ణత సాధించారు. 100% ఫలితంతో కళాశాల మరోసారి ప్రతిష్టను నిలబెట్టుకుంది.లి పీుజ, దీఖూజ, జజుజ అన్ని గ్రూపుల్లో 100% ఉత్తీర్ణత నమోదైంది.

గ్రూప్ వారీగా టాపర్స్:MPC: చంద్రకళ -- 981/1000 BiPC: ఎ. హారిత, పి. పూజితశ్రీ -- 971/100లి CEC: లక్ష్మీదేవి--970/1000

ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం కారణంగా ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు మరియు స్థానికులు కూడా విద్యార్థినులను అభినందించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు



బెల్లంకొండ:(కాకతీయ) పల్నాడు జిల్లా బెల్లంకొండ మండల కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి అమరావతిలో జరుగుతున్న అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న కార్యక్రమానికి పెద్ద ఎత్తున బస్సులలో బుధవారం అమరావతి వెళ్లడం జరిగింది. మండలంలోని నాగిరెడ్డిపాలెం, నంది రాజుపాలెం, బెల్లంకొండ, చంద్రాజుపాలెం, కందిపాడు, వన్నాయపాలెం, పాపాయిపాలెం, మన్నేసుల్తాన్ పాలెం, వెంకటాయపాలెం, గంగిరెడ్డిపాలెం, న్యూ చిట్యాల గ్రామాల నుంచి బస్సుల్లో టిడిపి నాయకులు అక్కల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వెన్న సీతారాం రెడ్డి, పి ఎస్ కే మస్తాన్ షరీఫ్, బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం, మాచాయపాలెం నాయకులు గుడిసె కొండయ్య, చంద్రాజుపాలెం నాయకులు గుంజ గంగారావు, మేకల లక్ష్మీనారాయణ, మండలంలోని టిడిపి కార్యకర్తలు ఆశ వర్కర్లు డ్వాక్రా మహిళలు సీసీలు బ్రహ్మ సైదా తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్ నియామకంపై హర్షం వ్యక్తం చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్




నందలూరు (కాకతీయ) ఏప్రిల్ 15: తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్గా నారా లోకేష్ నియామకంపై టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నందలూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లోకేష్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామమని అన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, యువతలో ఉత్సాహం పెరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి దిశగా ఈ నిర్ణయం కీలక మలుపు అవుతుందని పేర్కొన్నారు.ఇకపై పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేస్తూ, ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసం.పెంపొందించేందుకు లోకేష్ నాయకత్వం ఉపయోగపడుతుందని రేవూరి వేణుగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు జ్యోతి శివ టిడిపి నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి



రాజంపేట (కాకతీయ) ఏప్రిల్ 15: రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ప్రతి ఇంటిలో కంటి వెలుగులు నింపాలని ఏప్రిల్ 16 2026, గురువారం. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ూదీ చంద్రారెడ్డి గార్డెన్లో, రేడియంట్ వరల్డ్ ఫౌండేషన్, ద్వారా ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారనీ ఈ అవకాశాన్ని రాజంపేట మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలని కొల్లవారిపల్లి పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ ఎం మహేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కంటి శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత భోజనం, ఉచిత రవాణా, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు, కళ్లద్దాలు, ఐ డ్రాప్స్,ఉచితంగా జగన్మోహన్ రాజు అందించడం జరుగుతుందన్నారు. రాజంపేట నియోజకవర్గాన్ని చమర్తి జగన్మోహన్ రాజు అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నారని ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ పేరుతో నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు తీరుస్తూ ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. అంతేకాకుండా ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లో రోడ్లు లేని చోట సిమెంట్ రోడ్లు నిర్మిస్తూ మంచినీటికి కరువు లేకుండా కోరిన ప్రతి గ్రామాల్లో మంచినీటి బోరు వేయిస్తున్నారన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి నియోజకవర్గంలో ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్షల రూపాయలు మంజూరు చేయించిన ఘనత చమర్తి జగన్మోహన్ రాజుకే దక్కుతుందన్నారు. ప్రతివారం నియోజకవర్గంలోని కార్యకర్తలను సమావేశపరిచి అందరినీ కలుపుకొని వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు వెళుతున్నారన్నారు. నేడు జరుగుతున్న ఉచిత కంటి శిబిరంలో అవ్వ తాతలు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కొల్లా వారి పల్లి తాజా మాజీ సర్పంచ్ ఎం మహేష్ కోరారు.


## సీనియర్ డిఈఎన్ కోఆర్డినేషన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ని కలిసిన రాచూరి మురళి


నందలూరు కాకతీయ ఏప్రిల్ 15 : నందలూరులో రైల్వేపరంగాఎదురవుతున్నటువంటి సమస్యల గురించి భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ సూచనల మేరకు బుధవారం రైల్వే సీనియర్ డిఈఎన్ కోఆర్డినేషన్ , సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ను.నందలూరు రైల్వే కన్సల్ స్టేటివ్ మెంబర్ రాచూరి మురళి కలిసి నందలూరు రైల్వే సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రధాన సమస్య అయినటువంటి రైల్వే అండర్ వేబ్రిడ్జి నందు లీకేజీలు ఉన్నాయని, సిసి రోడ్డు కింద భాగందెబ్బతిని నీరు ప్రవహించి పాచి పట్టి ఉందని మండలం లోనిఎగువ ప్రాంత వాసులకు ఈ మార్గమే ప్రధానమని ఆర్ యు బి లో పాదచారులకు ఫుట్పాత్ సౌకర్యం, రాత్రులందు లైటింగ్ సౌకర్యం, సీసీ కెమెరాల ఏర్పాటు, ఎండలకు వానలకు రక్షణగా షెల్టర్ నిర్మాణం, దృఢమైన సిసి రోడ్డు పెండింగ్ పనులు, నూతన ప్రతిపాదనల ఆమోదం కోసం అధికారులను కలిసి వినతిపత్రంఅందజేశారు. ఆర్ యు బి పనులు పూర్తికాకముందే గేటు మూసివేసారని దీంతో పాదచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజలు పూర్తిస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు .దయవుంచి ఆర్ యు బి పూర్తి నిర్మాణంఅయినంత వరకు గేట్ ను మూసి వేయకుండాపాదాచారులమార్గాన్నిప్రత్యామ్నాయంగాచూపవలసినదిగా నందలూరు మండల ప్రజలనుండి నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి సీనియర్ డిఈఎన్ కోఆర్డినేషన్ .జి బి ఎస్ శ్రీనివాస్ ని కోరారు. ఇందుకు ఆయన సంబంధిత అధికారులకు నందలూరు రైల్వే సమస్యలను తెలిపి పూర్తిస్థాయిలో విచారణచేపట్టి ప్రజలకు సులువు తరమైన మార్గాన్ని అత్యంత త్వరలో నే ఏర్పాటు చేస్తామనితెలియజేశారని, అంతేకాక నందలూరు రైల్వే స్టేషన్ నందు వెంకటాద్రి ఎక్స్ ప్రెస్.రైలు.స్టాపేజీనిఇవ్వవలసినదిగా సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ మనోజ్ ని రాచూరి మురళి కోరారు సీనియర్ డిసిఎం వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ రైలు నందలూరు రైల్వే స్టేషన్ నందుఇవ్వడానికై.ప్రతిపాదనలు జోనల్ స్థాయిలోజరుగుతున్నాయని తెలియజేశారు. విశాఖపట్నం నుండి కడపకు వచ్చే తిరుమల ఎక్స్ ప్రెస్ రిజర్వేషన్ నందలూరు నందు తీసివేయడం జరిగినదని తిరిగి రిజర్వేషన్ సౌకర్యం.కల్పించవలసిందిగా కోరారు. ఇందుకు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ మనోజ్ ని కోరగా సౌత్ కోస్ట్ రైల్వే అధికారులతో ఈ విషయాన్ని తెలిపి నందలూరులో రిజర్వేషన్ సౌకర్యం కచ్చితంగా తిరిగి కల్పిస్తామనితెలియజేసినట్లు ఈ సందర్భంగా సీనియర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ కి రాచూరు మురళి కృతజ్ఞతలు తెలియజేశారు.



## నాగిరెడ్డిపల్లె బాలికల కళాశాల లో920 మార్కులతో ప్రతిభ చాటిన మొహసినాబాను

నందలూరు(కాకతీయ) ఏప్రిల్ 15 : మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మొహసినాబాను ప్రతిభ చాటారు. బైపీసీ





విభాగంలో 1000 మార్కులకు గాను 920 మార్కులతో మొహసినాబాను కళాశాలలో ప్రథమ స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, లెక్చరర్లు విజయ కుమారి, మస్తాన్, సంపత్ పవన్ కుమార్ తదితరులు మొహసినాబానుకు మిఠాయిలు తినిపించి పట్టు శాలువా, జ్ఞాపిక, పేనాలతో ఘనంగా సత్కరించారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , బాలికల జూనియర్ కళాశాలలో చదివి మంచి మార్కులతో ప్రతిభ చూపిన మొహసినాబాను మరింతగా పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు కోరారు.

కాకతీయ
అనంతపురం - శ్రీ సత్యసాయి
7
16 గురువారం
ఏప్రిల్
2026

## ముగిసిన శిక్షణ తరగతులు

ధర్మవరం రూరల్ (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15 : మండల పరిధిలోని గొట్లూరు గ్రామ పంచాయతీలో గత మూడు రోజులుగా ఇమ్మర్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. మూడవ రోజు బుధవారంతో ఈ శిక్షణ కార్యక్రమం ముగిసిందని ఎంపీడీవో లలిత తెలిపారు. వారు మాట్లాడుతూ ఎల్.టి.సి నందు గత నెలలో ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ జిల్లాలో బాటమ్ 60 గ్రామపంచాయతీలలో ఇంటింటి చెత్త సేకరణలో తక్కువ ఫలితాలు ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి మంచి ఫలితాలు సాధించగలమని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## యురేకా సైన్స్ ఎక్స్పో - 2026 లో రాష్ట్ర స్థాయి విజేతలు గా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు

### - జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు



ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15 : జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన యురేకా సైన్స్ ఎక్స్పో - 2026 సైన్స్ ప్రయోగాల పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, జిల్లా ప్రధాన కార్యదర్శి లోకేష్, సత్యనిర్ధారన్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు అరుణా దేవి, కల్యాణి, పద్మశ్రీ, కవిత, ఉమాదేవి లతో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్స్, బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూఢనమ్మకాల విభాగంలో ప్రమదవాణి పంపిన వీడియో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలోనూ, ఎన్విరాన్మెంట్ మరియు సుస్థిర అభివృద్ధి విభాగంలో ప్రమదవాణి, రుక్సానాలు పంపిన వీడియో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాయన్నారు. విద్యార్థులు ప్రయోగాలు చేయడం ద్వారా కొత్త జ్ఞానాన్ని, కొత్త పద్ధతులను కనుగొంటారన్నారు. ఈ ప్రక్రియ వ్యక్తిగత మరియు శాస్త్రీయ అభివృద్ధికి పునాది వేస్తుందన్నారు. పిల్లలు చేసే ప్రయోగాలు భవిషత్ లో ఈ దేశ అభివృద్ధికి ముఖ్యమైన మెట్లు అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజలు మూఢనమ్మకాలు విడనాడి శాస్త్రీయ దృక్పథం వైపు నడవాలన్నారు. అది సాధ్యం కావాలంటే విద్యారి దశలోనే శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అందులో భాగంగానే జనవిజ్ఞాన వేదిక ప్రతీ సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలు, యురేకా సైన్స్ ఎక్స్పో లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. పిల్లలను ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను, అదేవిధంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను జెవివి ప్రతినిధులు అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం సత్యనిర్ధారన్ ప్రత్యేక బహుమతులు అందించారు.

## ఇంటర్ ఫలితాలలో విజయదుందుభి మోగించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు

### - ప్రిన్సిపాల్ వనిత వాణి

ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15 :



ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు విజయదుందుభి మోగించడం జరిగిందని ప్రిన్సిపాల్ వనిత వాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 141 మంది పరీక్షలు రాయగా 117 మంది ఉత్తీర్ణత సాధించి 83 శాతంనమోదు కావడం జరిగిందన్నారు. ఒకేషనరీ విభాగంలో 85 మంది విద్యార్థులకు గాను 71 మంది ఉత్తీర్ణులు కాగా 84 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. టాపర్లుగా ఎస్. భవాని ఎంపీసీ 986 మార్కులు, పి. గాయత్రి 985 మార్కులు, పి. లలిత ఎంపీసీ గ్రూపులో 979 మార్కులు, ఎన్. మాధవి బైపీసీ గ్రూపులో 985 మార్కులు, బి. హేమత పశ్వని బైపిసి లో 982 మార్కులు, ఎస్. అంజుం పరహాత్ సీ.ఈ.సీ లో 934 మార్కులు, పి. రుక్షార సీ.ఈ.సీ లో 906 మార్కులు, పి. వాణి హెచ్.ఈ.సి లో 788 మార్కులు కైవసం చేసుకున్నారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ లో ఎస్. సాఫియా రెండవ ఎంఎల్టి లో 959 మార్కులు, ఎం. సుప్రియ రెండవ ఎం.పి.హెచ్.డబ్ల్యు 954 మార్కులు, ఎన్. అంజుమాన్ కౌషల్ రెండవ ఎంపిహెచ్డబ్ల్యులో 947 మార్కులు సంపాదించారని తెలిపారు. తదుపరి ప్రథమ సంవత్సరం ఫలితాలలో 114 మంది పరీక్షలు రాయిగా 82 మంది ఉత్తీర్ణత సాధించారని మొత్తము 72 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. ఒకేషనల్ విభాగంలో 88 మంది హాజరుకాగా 58 మంది ఉత్తీర్ణులు అయ్యారని 66 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. టాపర్లుగా కే. ప్రీతీ ఎంపీసీ గ్రూపులో462 మార్కులు, వి. అమృతవల్లి ఎంపీసీ గ్రూపులో 459, డి. గీతిక ఎంపీసీ గ్రూపులో 450 రెండు మార్కులు, ఒకేషనల్ లో కె. అంజలి ఫస్ట్ ఓఏలో 476 మార్కులు, జి. సంజీవరాణి ఎంపీహెచ్డబ్ల్యూలో 475 మార్కులు, డి. జయశ్రీ ఎమ్మెల్టి లో 474 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రతిభ కనపరిచిన, టాపర్ గా నిలిచిన విద్యార్థినీలకు ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, కళాశాల కమిటీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెన్నేకొత్తపల్లిలో చికిత్స కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### - డాక్టర్ రవికుమార్

చెన్నేకొత్తపల్లి (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15

మండల కేంద్రంలోని రెండు ప్రథమ చికిత్సకేంద్రాలపై బుధవారం అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఎన్.ఎస్. గేట్ పీ.హెచ్.సీ వైద్యాధికారి రవికుమార్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సురేష్ కుమార్, ఎస్.ఐ సత్యనారాయణ మరియు ఎంపీడీవో బాలకృష్ణ తనిఖీల్లో పాల్గొన్నారు. తనిఖీ సమయంలో పలువురి ప్రథమ చికిత్స కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై అధికారులు



హెచ్చరికలు జారీ చేశారు.

అనధికారిక వైద్యం : కేంద్రాలు రోగులకు సెలైన్ బాటిల్స్ ఎక్కించడం, స్టెరాయిడ్ ఇంజక్షన్లు వేయడం వంటివి చేయకూడదని స్పష్టం చేశారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించి, మెరుగైన వైద్యం కోసం రోగులను వెంటనే గుర్తింపు పొందిన ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు.

నోటీసుల జారీ : నిబంధనలు ఉల్లంఘించిన సదరు కేంద్రాల నిర్వాహకులకు వైద్యాధికారి రవికుమార్ అక్కడికక్కడే నోటీసులు అందజేశారు.

ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటే సహించేది లేదని అర్హత లేకుండా ఇన్ పేషెంట్లను చేర్చుకోవడం, నిషేధిత మందులు వాడటం చట్టరీత్యా నేరం. అని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ మరియు వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత కార్మిక సంఘం 90 వ ఆవిర్భావ దినోత్సవం






ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15

చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో స్థానిక కదిరి గేట్ దగ్గర గల చేనేత విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ అధ్యక్షత వహించగా జెండా ఆవిష్కరణ కు ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధుగారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా నేతన్న విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మధు చేనేత జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధు, వెంకటనారాయణ మాట్లాడుతూ మన చేనేత కార్మిక సంఘం నేటికీ 90 వ వార్షికోత్సవం సందర్భంగా మన చేనేత పరిశ్రమ రక్షణకై చేనేత కార్మికులు శ్రేయస్సు కై సమరశీల పోరాటాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందని 10- 4- 1936 లో ఆవిర్భవించింది అని, చేనేత సోదరి సోదరీమణులారా, శ్రేయోభిలాషులారా భారత దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతిపెద్ద పరిశ్రమ చేనేత పరిశ్రమని మనందరికీ తెలిసిన విషయమే అయితే ఈ పరిశ్రమ ఈ చేనేత కళ 27 వేల సంవత్సరాల క్రితం ఆరప్ప మోహం జందార్ కాలంలో ఆనాటి చరిత్రక త్రవ్వకలాలో బయట పడినటువంటి ఆధారం గా చరిత్రకారులు చెప్పేటట్టువంటి విషయం అప్పటికే చేనేత వస్త్రం తయారు దేశంలో ఉన్నది తెలిపారు. తరువాత కాలంలో 6000 సంవత్సరాల నుండి భారతదేశంలో చేనేత పరిశ్రమ చేనేతకళ నీ అనేది దేశంవ్య వెలుగోతుంది అని తెలిపారు. ఇది గమనించిన బ్రిటీష్ వాళ్లు ఈ చేనేత వృత్తిని ఆక్రమించి తద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని దుర్బుద్ధితో 1818 లో కలకత్తాకు 15 కిలోమీటర్ల దూరంలో బట్టల మిల్లును ఏర్పాటు చేసి ఈ చేనేత పరిశ్రమలో ఉన్నటువంటి అనేక మందిని తమ పరిశ్రమలోకి కూలీలుగా మార్చుకొని, ఈ చేనేత పరిశ్రమను దెబ్బతీస్తున్న తరుణంలో కార్మిక శక్తిని ప్రదర్శించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ గ్రామం నివాసం పోచ్చల సత్యనారాయణ ఏలూరు నుండి కడుపు రాములు అలాగే కామ్ వీర్రాజు కృష్ణాజిల్లా లోని ఎర్ర త్రిశూల పాణి మెట్ల వీరయ్య. గుంటూరు జిల్లా నుండి గొంతు నాగయ్య. బండ్ల గారాటయ్య వీరందరి నాయకత్వంలో 1936 ఏప్రిల్ 10న తూర్పు గోదావరి జిల్లా ఉప్పాడలో చేనేత కార్మిక సంఘం ఏర్పాటుచేసి ప్రధాన కార్యదర్శిగా పుచ్చల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా కడుపు శ్రీరాములను ఎన్నోకొని కార్మిక పక్షాన అనేక పోరాటాలు నడుపుతున్న సమయంలో ఇది సహించలేని కొద్దిమంది మాస్టర్ యువర్స్ కొద్ది మంది వ్యాపారులుకు కార్మికులు ఎదురు తిరిగి సంఘం ప్రతిష్టను కొనసాగించారు. అలాగే కూటమి ప్రభుత్వం చేనేత దినోత్సవం రోజున హామీ ఇచ్చిన చేనేత కార్మికులకు నేతన్న భరోసా 25000 వేల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలకు కలిపి 50 వేల రూపాయలు కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని చేనేతకు జీఎస్టీని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని అలాగే నేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికులకు షరతులు లేకుండా అందించాలని వారు కోరారు. లేనిపక్షంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం అవుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ సాయం కార్యదర్శి రమణ శ్రీనివాసులు చేనేత సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్, చేనేత నాయకులు శ్రీధర్, రామకృష్ణ, మల్లికార్జున, కొండ పార్థసారథి కొండ, రాజులు ఫవన్, లింగమ్మ, శివనాగేంద్ర, రామాంజి, గణేష్, ఆదినారాయణ మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

### - డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి

ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులపై మెడికల్ ఆఫీసర్లకు సూపర్వైజర్లకు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి, డి.ఎం.ఓ డాక్టర్ చెన్నారెడ్డి అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వ్యాధులపై ప్రజలకు అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఎక్కడా ఎటువంటి వ్యాధులతో మృతి చెందకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ప్రజల ద్వారా ఫిర్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా మలేరియా ఆఫీస్ వెంకటేష్, గోపి నాయక్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం, ఎం పి హెచ్ ఈ ఓ లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ అధికారికి వినతి పత్రం అందజేత

### - టీచర్లంటే బోధించేవారా ? లేక అడ్మిషన్లు తెచ్చే ఏజెంట్లా ?

### - ఎ.ఐ.ఎస్.వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్ యాదవ్,

### - ఎ.ఐ.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్

ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15

ఈ సందర్భంగా నిరంజన్ యాదవ్, కనుమ దామోదర్, మాట్లాడుతూ విద్యా సంవత్సరం మొదలు కాకుండానే ఇప్పటి నుండే టీచర్స్ ను అడ్మిషన్స్ కోసం ప్రచారణాకి పంపుతున్నరన్నారు. ఈ వేసవిలో



45 డిగ్రీ వేడి వున్నా ఏమాత్రం పట్టించుకోకుండా టీచర్ల ఆరోగ్యాలను లెక్క చేయాకుండా ప్రచారనికి తిప్పుతున్నారన్నారు. అది కూడా సగం జీతం ఇస్తూ ప్రయివేట్ టీచర్లను వేదిస్తున్నారన్నారు. ప్రచారానికి రాకుంటే జీతం ఇవ్వమని, రాబోయే విద్యా సంవత్సరంలో తమ స్కూల్స్ లో పని చేయించుకోమని బెదిరిస్తునరన్నారు. ఒక్కో ప్రయివేట్ టీచర్స్ కు ఇన్ని అడ్మిషన్స్ అని టార్గెట్ పెడుతున్నారు. స్కూల్స్ వాళ్ళు చెప్పిన అడ్మిషన్స్ చేయకుంటే మానసికంగా వేదిస్తున్నారన్నారు. ఆయా ప్రయివేట్, స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నత చదువులు చదువుకున్న ప్రయివేట్ టీచర్స్ తో ఈ పాఠాశాలల్లో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. ప్రయివేట్ టీచర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని నిరంజన్ యాదవ్, కనుమ దామోదర్, డిమాండ్ చేశారు. వీళ్ళ ఓట్లతో ప్రజాప్రాతినితులు అయినా వారు వీళ్ళని పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం

### - ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు అంకె రామాంజనేయులు

ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15



పట్టణంలోని శాంతినగర్ కు చెందిన హరీష్ అనే చేనేత కార్మికుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం కావడంతో, సమాచారం తెలుసుకున్న ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు అంకె. రామాంజనేయులు దాతల సహకారంతో, ఎన్టీఆర్ ఫ్యాన్స్ సహకారంతో ఆ కుటుంబానికి 19 వేల రూపాయల నగదు, 7000 రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఫ్యాన్స్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకి, కార్యదర్శి నవ కుమార్, సహకార దర్శి రమేష్, ప్రధాన కార్యదర్శి తుకారాం తో పాటు వేణు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నంబర్ 650-2 లో అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలి

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15





పట్టణంలోని 650-2 సర్వే నంబర్ లో ప్లంబర్స్, అండ్ ఎలక్ట్రిషన్స్ కి ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల భూమిని కొంతమంది రాజకీయ నాయకుల అండతో అన్యక్రాంతం చేసి ఆ స్థలంలో భవనాలు నిర్మించడం జరిగింది అని, వెంటనే అధికారులు ఆ భవనాలను తొలగించాలని, కార్మికులకు న్యాయం చేయాలని పట్టణంలో తాసిల్దార్ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ అధికారులు ఇప్పటికైనా వెంటనే స్పందించి అక్కడ నిర్మించిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి కార్మికులకు న్యాయం చేయకపోతే ఈ ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా మధు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏ.ఐ.టి.యు.సి నాయకులు ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, వెంకటస్వామి, వెంకటనారాయణ, మీటర్ రీడర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు దస్తగిరి, ఆదినారాయణ, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం నాయకులు, గోవిందరాజు, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, సురేంద్ర, రామకృష్ణ, ఓబులేసు, చిన్న, జనార్ధన్, బాబావలి, మసూద్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ
అనంతపురం - శ్రీ సత్యసాయి
16 గురువారం ఏప్రిల్ 2026

# ఇంటర్ సెకండియర్ లో సత్తా చాటిన గాజులపల్లికి చెందిన గానవి



**అమడగూరు (కాకతీయ) ఏప్రిల్ 15:**

ఆమడగూరు మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన బాలక్రిష్ణ నిర్మల అనే దంపతులకు చెందిన రైతు బిడ్డ.గానవి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష ఫలితాలలో సత్తా చాటింది. అనంతపురంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ సంవత్సరం చదువుతున్న గానవి అనే విద్యార్థి 1000 మార్కులకు 971 మార్కులు సాధించింది. మార్కులు సాధించిన గానవి కీ ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.

## నియోజకవర్గం టాపర్స్‌గా నిలిచిన పెనుకొండ శ్రీ సత్యసాయి కళాశాల విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన అధ్యాపక బృందం

**పెనుకొండ (కాకతీయ) ఏప్రిల్ 15:**



అల్మాస్ బేగం-446/470



వై యన్.ఆశ్రీత.451/455



టి. మౌనిక. 489/500

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక పెనుకొండ శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో అనీస్ అంజుమ్ ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 973 మార్కులు సాధించింది అలాగే మొదటి సంవత్సరం బైపీసీ లో వై ఎన్. ఆశ్రీత 455 మార్కులకు గాను, 451 మార్కులు సాధించి పెనుకొండ నియోజకవర్గం టాపర్స్ గా నిలిచారని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షామీర్ భాష మరియు కళాశాల ఏ ఓ. కేశవయ్య లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.

## మట్టిలో మాణిక్యాలు

### - కార్పొరేట్ కాలేజీ ధీటుగా ప్రభుత్వ కాలేజీ కళాశాలలు

### - మండలంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలోనూ 80% పైనే

**అమరాపురం(కాక తీయ) ఏప్రిల్ 16**

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్నటువంటి ఇంటర్ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలో దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాసం చెసి మంచి మార్పులతో తెచ్చుకొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు 105 మంది ఎగ్జామ్ కు హాజరైతే అందులో 95 మంది పాసయ్యారు. దీనిని పర్సంటేజ్ లో తీసుకుంటే 90% పాస్ అయినట్లు తెలిసినది. అదేవిధంగా ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్నటువంటి విద్యార్థులు మొత్తం 198 గాను 148 మంది పాసైనట్లు కళాశాల సిబ్బంది తెలియజేశారు ఫస్ట్ ఇయర్ పర్సంటేజ్ 75 శాతం అని తెలుగు లెక్చరర్ జగదీశ్వర్ తెలియజేశారు. ఈ కళాశాలలో కే లక్ష్మి దేవి ఇంటర్ సెకండ్ ఇయర్ బైపిసి 1000 మార్కులకు గాను 982, కీర్తన సీనియర్ ఇంటర్ ఎంపీసీ 1000 మార్కులకు గాను 980, వైష్ణవి, సీనియర్ ఇంటర్ ఎంపీసీ సంధ్య సీనియర్ బైపిసి వీరిద్దరు 1000 మార్కులకు గాను 977, అదేవిధంగా పీజీ సాయి నిఖిల్ సీనియర్ ఇంటర్ సీఈసీ 1000 మార్కులకు గాను 939 మార్కులతో పాసయ్యారు. ఫస్ట్ ఇయర్ ఇంటర్ హెచ్ఇసి షణ్ముఖి 500 మార్కులకు గాను 480 మార్కులతో పాస్ అయింది.

గురుకుల కళాశాలలో 100కు 100% రిజల్ట్ రావడం గమనర్హనీయం. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్లో 37 మంది ఉంటే 37 మంది అదేవిధంగా సీనియర్ ఇంటర్ బైపీసీలో 39 మంది ఉంటే 39 మంది మొత్తం 76 మందికి 76 మంది పాస్ అవడంతో కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థుల పర్సంటేజ్ వందకు వంద వచ్చిందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ బైపీసీ లో 31 మందికి 30 మంది పాసయ్యారు ఒకరు ఫెయిలయ్యారు. జూనియర్ బైపీసీలో 42 మందికి గాను 40 పాస్ అయ్యారు ఒకరు పేలయ్యారు. మొత్తం 73 మందిలో 71 మంది పాస కాగా గురుకుల కళాశాల జూనియర్ ఇంటర్ పర్సంటేజ్ 77% శాతం వచ్చినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు.


అదేవిధంగా కస్తూరిబా కళాశాలలో జూనియర్ ఇంటర్లో మొత్తం 28 మంది ఉంటే 28 మంది కూడా పాస్ అయ్యారు. దీన్ని పర్సంటేజ్ వందకు వంద అని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇంటర్ సీనియర్లో 30 మంది ఉంటే 30 మంది కూడా పాస్ అయ్యారని దీని పర్సంటేజ్ కూడా 100% అని ఆమె పేర్కొన్నారు. ఏపీ మోడల్ కళాశాలలో జూనియర్ ఇంటర్ లో ఎంపీసీలు తొమ్మిది మంది గాను 9 మంది పాసయ్యారు పాసయ్యారు. బైపీసీలు 27 మంది ఉంటే 27 మంది కూడా పాస్ కాగా, సిఈ సి లో 9 మంది ఉంటే 5 మంది పాసయ్యారు ఒకరు పేలయ్యారు. దీన్ని పర్సెంటేజ్ వచ్చేసి 91.11 శాతం అని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇంటర్ సెకండియర్ లో ఎంపీసీలో 16 మంది గాను 16 మంది పాసయ్యారు. బైపిసి లో 33 మంది గాను 33 మంది పాసయ్యారు. సీఈసీ లో 25 మందికి గాను 24 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు దీన్ని పర్సంటేజ్ వచ్చేసి 98.85% అని ఆమె పేర్కొన్నారు. వీటిని అన్నిటిని గమనిస్తూ ఉంటే కార్పొరేట్ కళాశాల దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తాయని అర్థమవుతుందని స్థానిక ప్రజలే నోటిపైకి వేళ్ళు పెట్టుకుంటున్నారు. నిజంగా ఈ నిరుపేద విద్యార్థులు మట్టిలో మాణిక్యం లని స్థానిక ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అందువలన ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలలోనే చదువుపించాలని తల్లిదండ్రులను విన్నవించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేస్తున్నారు.

## అమరాపురంలో ఘనంగా మాజీ సర్పంచ్ వాగేష్ పుట్టినరోజు

**అమరాపురం (కాకతీయ) ఏప్రిల్ 15:**

అమరాపురం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ వాగేష్ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై ఎన్ రవి శేఖర్ రెడ్డి, బార్ అసోసియేషన్





అధ్యక్షులు అశ్వత నారాయణ, గుడిబండ జడ్పిటిసి బియన్ బూత రాజు, పాప్సన్ పల్లి జగన్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాగేష్ కి పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహంగా సాగగా, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు కలిసి విజయవంతం చేశారు.

## కేజీబీవీ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ సత్తా చాటిన విద్యార్థులు

### - కేజీబీవీ స్కూల్ కి వన్నె తెచ్చిన నిర్మల స్కూల్ ప్రిన్సిపల్

**యాడికి (కాకతీయ) ఏప్రిల్ 15:**







యాడికి కేజీబీవీ స్కూల్ విద్యార్థులు సత్తా నిరూపించుకున్నారు కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ నిర్మల చాలా బాగా చూసుకుంటారు మేడం పిల్లలకు చదువు చెప్పడంలో చాలా శ్రద్ధగా చెప్తారు పిల్లలతో మమేకమైపోయరు స్కూల్ ప్రిన్సిపల్ నిర్మల ఇలాంటివారు ఉన్నారంటే మేము చేసుకున్న అదృష్టం పెద్దవడుగూరు ఏం ధరణి 1000/944 సాధించింది. యాడికి మండలంపిన్నెల్లి గ్రామం ఎస్ శైలజ 100/940 మార్కులు సాధించింది.

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు

### - కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ

**ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15**

పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలు గూర్చి మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో 28 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరపు ఫలితాల్లో 46 శాతం ఉత్తీర్ణత కావడం జరిగిందని తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులలో 127 మంది పరీక్షలు రాయగా అందులో 35 మంది ఉత్తీర్ణత కావడం జరిగిందన్నారు. జనరల్ విభాగంలో 53 మంది పరీక్షలు రాయగా అందులో 16 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. ఒకేషనల్ విభాగంలో 74 మంది హాజరు కాగా 19 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులలో టాపర్స్ బి. విశ్వతేజ (ఎం.ఎల్.టి) 454 మార్కులు, ఎస్. పవన్ కుమార్ సీ.ఈ.సీ 435 మార్కులు, కే. ధనుష్ ఎం.పీ.సీ గ్రూప్ 425 మార్కులు రావడం జరిగిందన్నారు. ద్వితీయ సంవత్సరపు ఫలితాలలో 118 మంది పరీక్షలకు హాజరుకాగా అందులో 54 మంది ఉత్తీర్ణత సాధించారని, మొత్తము ఉత్తీర్ణత శాతం 46 శాతంగా నమోదయిందన్నారు. ఒకేషనల్ విభాగంలో 67 మంది హాజరుకాగా 26 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందని 39 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. వీరిలో టాపర్స్ ఎస్. అరిఫ్ మాలిక్ ఎం.పీ.సీ గ్రూప్ 949 మార్కులు, డి ఫారూఖ్ ఎం.ఎల్.టి 923 మార్కులు, ఎస్. యువరాజ్ బైపిసి 915 మార్కులు రావడం జరిగిందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు ఉత్తీర్ణులైన విద్యార్థులను, టాపర్ గా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.







# తెలుగు తమ్ముళ్లు సంబరాలు

**అమరాపురం (కాకతీయ) ఏప్రిల్ 15:**



మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ లో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కేఎన్ఎమ్ రత్నమ్మ నరసింహా మూర్తి, మండల కార్యదర్శి ఎం నాగరాజు నేతృత్వంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి రెండవసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైనందుకు తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టపాకులు కాలుస్తూ ఎన్టీ రామారావు హమారా అంటూ నినాదాలతో ఆనంద కేకలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థానిక మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి రాష్ట్రంలో ఉపాధ్యక్షుడు పదవి ఇవ్వడం ఎంత గర్వంగా ఉంది అన్నారు. అందువలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు, స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ సర్పంచ్లు చంద్రశేఖర్, శకునప్ప, క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మద్దనకుంట రఘు, సింగల్ విండో డైరెక్టర్ దాదు, ఆయకట్ట అధ్యక్షుడు గురు సిద్ధప్ప, మాజీ ఎంపీటీసీ లింగరాజు, మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రెండవ రోజు అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

### - ఫైర్ ఆఫీసర్ నరసింహులు

**ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15**

అగ్నిమాపక వారోత్సవాల్లో రెండవ రోజు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో బస్టాండ్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్ నందు గోడ పత్రికలు, కరపత్రాలు పంపిణీ చేసి అగ్ని ప్రమాదాలపై నివారణ చర్యలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## లక్కమ్మ దేవి ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం


### - వైస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతారాజు సేవా స్ఫూర్తి

**అమరాపురం (కాకతీయ) ఏప్రిల్ 15:**

అమరాపురం మండలంలోని,కె శివరం లోని ఎస్ సీ కాలుని లో నిర్మిస్తున్న లక్కమ్మ దేవి ఆలయ



నిర్మాణానికి వైస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతారాజు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంతారాజు ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం అందించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు కాంతారాజుని ఘనంగా సన్మానించారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని,



భక్తులకు సౌకర్యాలు మెరుగుపడాలని వారు ఆకాంక్షించారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, ఇలాంటి దాతృత్వం మరిన్ని మందికి ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. కాంతారాజు మాట్లాడుతూ, గ్రామ దేవాలయాలు మన సంప్రదాయం, సంస్కృతికి ప్రతీకలని, వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాలతో నినాదాలు చేశారు.

## బదిలీపై వెళ్లిన షబ్బీర్ అహ్మద్‌కు ఘన సన్మానం

**యాడికి (కాకతీయ) ఏప్రిల్ 15 :**



యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్గా విధులు నిర్వహిస్తున్న జె.షబ్బీర్ అహ్మద్ ఎంపీహెచ్ఈఓగా ప్రమోషన్‌పై మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయిన సందర్భంగా ఆసుపత్రి వైద్యులు దేవరాజన్,అప్పయ్య, ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ షబ్బీర్ అహ్మద్ రాయలచెరువు ఆసుపత్రిలో చేసిన సేవలను కొనియాడుతూ, మోరగుడిలో కూడా అదే విధంగా సేవలు కొనసాగించాల ని సూచించారు.ఈ కార్య క్రమంలో యాడికి వైద్యులు పరమేశ్వర్, సాయి సుమంత్ రెడ్డి,డీపీఎంఓ రామచంద్ర, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు చుక్కలూరు ఎంపీహెచ్వో లక్ష్మన్న, పీహెచ్ఎం శోభ కుమారి, సూపర్వైజర్ నారాయణ, మేల్ ఆరోగ్య కార్యకర్తలు, రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, పీహెచ్ఎన్ గంగాదేవి, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన ఆమడగూరు కళాశాల విద్యార్థులు

**అమడగూరు (కాకతీయ) ఏప్రిల్ 15:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల అమడగూరు నందు -2026 ఫిబ్రవరి/ మార్చి ఇంటర్ ఫలితాలలో అసాధారణ ఫలితాలు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో విద్యార్థులు 82% శాతం ఉత్తీర్ణత సాధించారు.96మందికీ గాను మంది 79 మంది పాస్ అయ్యారు.మొదటి సంవత్సరం ఫలితాలలో 56 మందికి గాను 24 మంది పాస్ అయ్యి 43% శాతం ఉత్తీర్ణత సాధించారు . ఆమడగూరు గ్రామానికి చెందిన జె. యమున బై .పి.సి. గ్రూప్ లో 935 /1000 మార్కులు సాధించి







కళాశాల ప్రథమ స్థానం సాధించింది. తుమ్మల గ్రామానికి చెందిన ఎస్ ఎం డి. సైఫుల్ల ఎం .పి.సి. గ్రూప్ 909/1000 ,ద్వితీయ స్థానం సాధించాడు. కె. గణేష్ నాయక్ హెచ్. ఇ. సి గ్రూప్ నందు 904/1000. మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించాడు.. ప్రథమ సంవత్సరం కు చెందిన ఎం. సుదర్శన్ యం.పి.సి 361/470, జి. అస్లాం సి. ఇ. సి 355/500 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు .ఈ ఫలితాల సాధనలో అధ్యాపకులు విద్యార్థులపై చూపిన చొరవ, సమిష్టి సహకారం తో ఉత్తమ ఫలితాలు సాధించాము అని ప్రిన్సిపాల్ శ్రీ డాక్టర్ లక్ష్మి నరసింహులు సార్ తెలిపారు.

పేదింటి గ్రామీణ కుసుమలు

ఆమడగూరు గ్రామశీ లో వేతన కూలిగా పనిచేసే జె.ఉత్తన్న, రాణి దంపతుల కుమార్తె జె. యమున 935/1000 మార్కులు సాధించి ఆమడగూరు టాపర్ గా నిలిచింది. అలాగే తుమ్మల గ్రామంలో కూరగాయలు వ్యాపారి మహబూబ్ బాషా, మహబూబ్ జాన్ కుమారుడు ఎంపీసీ. గ్రూప్ నందు 909/1000 మార్కులు సాధించాడు. మలకవారిపల్లి తండా నుండి బెంగుళూరు వలస వెళ్ళిన రాము నాయక్, కవితమ్మ కుమారుడు కె . గణేష్ నాయక్ హెచ్. ఇ. సి. గ్రూప్ నందు 904/1000 మార్కులు సాధించాడు. ఈ ఫలితాల సాధనలో అధ్యాపకుల చూపిన శ్రద్ధ, తల్లి తండ్రులు మా పై చూపించిన చొరవ, ప్రిన్సిపాల్ సార్ ఇచ్చిన ప్రేరణ తో అంకితం భావశీ తో చదివాము అని విద్యార్థులు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన శ్రీ సాయి కృపా జూనియర్ కళాశాల

**ధర్మవరం (కాకతీయ బ్యూరో) ఏప్రిల్ 15**



పట్టణంలోని శ్రీ సాయి కృపా జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలలో తమ విద్యార్థులు మంచి ప్రతిభను ఘనపరచడం జరిగిందని డైరెక్టర్లు డోలా పెద్దారెడ్డి, భగవంతు రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఎం. సీతారామయ్య, ఏ. చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులందరికీ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎం. మోక్షిత్, విజ్ఞామానసీ 463 మార్కులు, ఎం. సాయి ప్రజ్ఞన రెడ్డి 463 మార్కులు, హితేష్ కుమార్ 462, నరేంద్ర 461 సాధించగా, సి.ఈ.సి గ్రూపులో డి. యశ్వంత్ 453, ఏ. గణేష్ 429, ఎం.ఇ.సి గ్రూపులో ఎం. సూర్య శశాంక్ 477 మార్కులు సాధించారని తెలిపారు. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో బి. పార్థసారథి 988 మార్కులు, టీ సౌజన్ కుమార్ 983, బి. భరత కిషోర్ 981, ఎస్. వినయ్ కుమార్ 979 మార్కులు సాధించడం జరిగిందన్నారు.

Printed, Published & Owned by Mandalapu Benarji Naddh and Printed at Raghava Printers, D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P and Published at D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P , Editor.: Mandalapu Benarji Naddh